
https://www.telugudesam.org



చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు



సుపరిపాలనకు
తొలి అడుగులో భాగంగా..

## నేటి నుంచి ఇంటింటి ప్రచారం

- ఏడాదిలో చేసిన మంచిని ప్రజలకు వివరించాలి
- రాబోయే రోజుల్లో ఏం చేయబోతున్నామో కూడా చెప్పాలి
- ప్రజాప్రతినిధులు, నేతలు, శ్రేణులు ఉత్సాహంగా కదలాలి
- మాజీ ఎమ్మెల్సీ అశోక్‌బాబు పిలుపు

9

# పల్లెలకు పింఛను పండుగ

- ఠంఛనుగా పింఛన్లతో కళకళలాడుతున్న పల్లెలు
- గత ప్రభుత్వంలో దివ్యాంగుల సొమ్మూ దోచేశారు
- దేశంలోని ఎక్కడాలేని సంక్షేమాన్ని అమలు చేస్తున్నా
- మెగా డీఎస్సీకి అడ్డంకులు తెచ్చినా.. నెలలోనే కొలువులు
- మహిళలు, మత్తుజోలికి వెళ్తే.. తాట తీస్తా
- ప్రజల కోసం రాజకీయ నేరగాళ్లతో పోరాడుతున్నా..
- కనీవినీ ఎరుగని రీతిలో పుష్కరాలు నిర్వహిస్తాం
- మాడోసారి నిర్వహించే భాగ్యం నాకే దక్కింది..
- పేదల సేవలో' కార్యక్రమంలో సీఎం చంద్రబాబు
- గడపలకు వెళ్లి.. స్వయంగా పింఛన్లు అందించిన సీఎం

2






మాదిగ జాతి ఆజన్మాంతం

## మీకు రుణపడి ఉంటుంది

- చంద్రబాబుకు మాజీ ఎమ్మెల్యే టీవీ రామారావు కృతజ్ఞతలు

7

సీఎం కాన్వాయ్‌లో

## కామన్‌మ్యాన్ జర్నీ



- కొవ్వూరు పర్యటనలో చర్మకారుడి సాధకబాధకాలు తెలుసుకున్న సీఎం
- తన కారులో ఎక్కించుకుని మార్కెట్‌నుంచి ఇంటికి తీసుకెళ్లిన చంద్రబాబు

4

## సమస్యలు తీర్చి సాయం చేస్తాం

- ఆపన్నులకు మంత్రి నారా లోకేష్ భరోసా
- ఉండవల్లి నివాసంలో 66వ రోజు ప్రజాదర్బార్‌లో వినతుల వెల్లువ
- మెడికల్ సీటు ఇప్పిస్తామంటూ సజ్జల సన్నిహితుడు మోసం చేశాడు
- ప్రాణాంతక జన్యువ్యాధితో బాధపడుతున్న 9 నెలల చిన్నారిని కాపాడండి
- అర్జీలు స్వీకరించి అందరికీ అండగా ఉంటామని హామీ ఇచ్చిన మంత్రి

5




## ప్రాణమిచ్చే కార్యకర్తలే మా ధైర్యం

- వారి అండతోనే వైసీపీ రాక్షస పాలనపై పోరాడాం
- వైసీపీ హయాంలో వేధింపులకు గురైన టీడీపీ కార్యకర్త షేక్ అల్లాబక్షు
- ఉండవల్లి నివాసానికి పిలిపించుకుని మాట్లాడిన మంత్రి లోకేష్
- ఇద్దరు పిల్లల బాధ్యత తీసుకుని అన్నివిధాల అండగా ఉంటానని భరోసా

6



## పసివాడి ప్రాణం నిలిపిన మంత్రి లోకేష్

- సీఎంఆర్‌ఎఫ్ ద్వారా లివర్ ట్రాన్స్‌ప్లాంటేషన్‌కు రూ.15 లక్షల ఆర్థికసాయం
- కృతజ్ఞతలు తెలిపిన చిన్నారి తల్లిదండ్రులు

6

చైతన్యరథం

# పల్లెలకు పింఛను పండుగ

- రంఛనుగా పింఛన్లతో కళకళలాడుతున్న పల్లెలు
- గత ప్రభుత్వంలో దివ్యాంగుల సొమ్మూ దోచేశారు
- దేశంలోని ఎక్కడాలేని సంక్షేమాన్ని అమలు చేస్తున్నా
- మెగా డిఎస్సీకి అడ్డంకులు తెచ్చినా.. నెలలోనే కొలువులు
- మహిళలు, మత్తుజోలికి వెళ్తే.. తాట తీస్తా
- ప్రజల కోసం రాజకీయ నేరగాళ్లతో పోరాడుతున్నా..
- కనీవినీ ఎరుగని రీతిలో పుష్కరాలు నిర్వహిస్తాం
- మూడోసారి నిర్వహించే భాగ్యం నాకే దక్కింది..
- 'పేదల సేవలో' కార్యక్రమంలో సీఎం చంద్రబాబు
- గడపలకు వెళ్లి.. స్వయంగా పింఛన్లు అందించిన సీఎం



కొవ్వూరు (చైతన్య రథం): ప్రతినెలా 1నే రంచనుగా అందిస్తోన్న పింఛన్లతో పల్లెలు కళకళలాడుతున్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆనందం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో దివ్యాంగుల పేరిట పింఛన్లు దోచేశారన్నారు. అమ్మఒడి పేరుతో మోసం చేస్తే... ప్రజా ప్రభుత్వం వచ్చాక ఇంట్లో ఎందరు పిల్లలున్నా తల్లికి వందనం అందిస్తోందన్నారు. కొవ్వూరు నియోజకవర్గం మలకపల్లిలో పేదల సేవలో కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. సానమాంధ్ర పోశిబాబు ఇంటికెళ్లి చర్మకార పింఛను అందించారు. అనంతరం పోశిబాబు కుటుంబీకులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. మరో లబ్ధిదారు గెడ్డం కృష్ణదుర్గ నివాసానికి వెళ్లి వితంతు పింఛను అందించారు. అనంతరం ప్రజావేదిక సభలో ప్రజలను ఉద్దేశించి సీఎం చంద్రబాబు ప్రసంగించారు.

### మన ప్రభుత్వమే అధిక పింఛన్లు ఇస్తోంది

'గత ప్రభుత్వంలో ఉద్యోగులకు జీతాలు కూడా సరిగా వచ్చేవికావు. రిటైర్డ్ ఉద్యోగులకు పింఛన్లు వచ్చేవి కావు. కానీ మన ప్రభుత్వం వచ్చాక 1నే అన్నీ ఇస్తున్నాం. రూ.200 పింఛన్‌ను రూ.2 వేలకు పెంచాను. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రూ.4,000 వేలు చేశాను. డయాలసిస్ రోగులకు రూ.10 వేలు, మంచానికే పరిమితమైన వారికి రూ.15 వేలు ఇస్తూ మానవత్వాన్ని నిరూపించుకున్నాం. ప్రతి నెలా 1న ఉద్యోగులకు జీతాలు ఇచ్చినట్టే పింఛన్లూ అందిస్తున్నాము. గత ప్రభుత్వం పింఛను పెంచుతామని ఏంచేసిందో చూశారుగా. పెద్దపెద్ద రాష్ట్రాలు పెన్షన్ పంపిణీలో మన దరిదాపుల్లో లేవు. ఏ రాష్ట్రంలోనూ ఇంతపెద్ద మొత్తంలో పింఛన్లు ఇవ్వడం లేదు. పింఛన్ల కోసం నెలకు రూ.2,750 కోట్లు వెచ్చిస్తున్నాము. తెలంగాణలో కేవలం రూ.8 వేల కోట్లు, కేరళలో రూ.7,200 కోట్లు పింఛను కోసం ఖర్చు చేస్తున్నారు' అని సీఎం వివరించారు.

### రాజకీయ ముసుగులో ప్రభుత్వ సొమ్ము దుర్వినియోగం కుదరదు

'గత ప్రభుత్వంలో వైకల్యం లేకున్నా పింఛన్లు ఇచ్చారు. ఐదేళ్లలో అరాచకాలకు పాల్పడ్డారు. రాజకీయ ముసుగులో ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసే వారి విషయంలో కఠినంగా ఉంటాను. ప్రజా ప్రభుత్వంలో మోసాలకు తావులేదు. ఏడాదిగా పోటీ పడి పింఛన్లు అందిస్తున్న ప్రభుత్వ యంత్రాంగాన్ని అభినందిస్తున్నాను. పింఛను ఇచ్చేప్పుడు నవ్వుతూ, సేవాభావంతో ఇవ్వాలని సూచించాను. మనం పవిత్రమైన బాధ్యతను నిర్వర్తిస్తున్నాం. మీరు పెన్షన్ తీసుకున్న వెంటనే ఎంత డబ్బు తీసుకున్నారో యాప్‌లో ఒక మెసేజ్ వస్తుంది. ఒకప్పుడు భర్త చనిపోతే వితంతువుకు పింఛను ఇచ్చేవారు కాదు. కానీ నేడు భర్త చనిపోతే వెంటనే ఆటోమేటిక్‌గా భార్యకు పింఛను ఇచ్చేలా చర్యలు తీసుకున్నాం. మూడు నెలల పింఛను ఒకేసారి తీసుకునేలా ఏర్పాట్లు చేశాం. రాష్ట్రంలో రెండు నెలలు పింఛను తీసుకోనివారు లక్షా 20 వేల 461మంది ఉన్నారు. వీరికి పింఛను ఇవ్వకపోతే రూ.98 కోట్ల 19 లక్షలు ప్రభుత్వానికి మిగులుతుంది. కానీ ఆ ఉద్దేశం ప్రభుత్వానికి ఎప్పుడూ లేదు' అని అన్నారు.

### కనీవిని ఎరుగని రీతిలో పుష్కరాలు

'వైసీపీ నేతలు మెగా డీఎస్సీకి అడ్డంకులు సృష్టించారు. అయినప్పటికీ నెలలోగా ఉపాధ్యాయుల ఉద్యోగాలు భర్తీ చేస్తాం. ఎవరైనా డగ్స్, గంజాయి అమ్మితే తాట తీస్తా. గంజాయి బ్యాచ్‌ను పరామర్శించే వారిని ఏమనాలి? ప్రజలను కాపాడుకోడానికి నేరస్థులతో రాజకీయం చేయాల్సి వస్తోంది. సమైక్యాంధ్రలో, నవ్యాంధ్రలో ముఖ్యమంత్రిగా నా ఆధ్వర్యంలో గోదావరి పుష్కరాలు నిర్వహించాను. ఈసారి కనీవినీ ఎరుగని రీతిలో గోదావరి పుష్కరాలు నిర్వహిస్తాం. నేను, నా మిత్రుడు పవన్‌కల్యాణ్ చెప్పినట్టే మాట నిలబెట్టుకుంటున్నాం. రాష్ట్రాన్ని పునర్నిర్మాణం చేస్తున్నాం. విధ్వంసంనుంచి వికాసంవైపు తీసుకెళ్తున్నాం. ఏడాది పాలన పూర్తి చేసి సుపరిపాలనలో తొలి అడుగు వేశాం. సీఎం పదవి నాకు కొత్త కాదు. సమైక్యాంధ్రలో 9 ఏళ్లు ముఖ్యమంత్రిగా ఉన్నాను. 10 ఏళ్లు ప్రతిపక్ష నేతగా పనిచేశాను. కానీ గత ఐదేళ్లు జరిగిన విధ్వంసం నా జీవితంలో చూడలేదు. వ్యవస్థలు పడకేశాయి. ఆర్థిక వ్యవస్థ విధ్వంసమైంది. ప్రభుత్వ విభాగాలు పనిచేయలేదు. వాటన్నింటినీ అధ్యయనం చేయడానికి నాకే ఏడాది పట్టింది. 204 అన్న క్యాంటీన్ల ద్వారా పేదలకు నాణ్యమైన భోజనం అందిస్తున్నాం. దీపం పథకం ద్వారా మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నాం. ఒక్క తల్లికి వందనం పథకం ద్వారా రూ.10 వేల కోట్లు తల్లుల అకౌంట్‌లో వేశాం. 1, 11వ తరగతి విద్యార్థులకు అడ్మిషన్లు అవగానే వారికీ వేస్తాం' అని ముఖ్యమంత్రి అన్నారు.

### రైతులకు అండగా నిలబడ్డాం

'రైతులకు ఇబ్బందులు లేకుండా సకాలంలో సాగునీరు ఇస్తున్నాం. విత్తనాలు, ఎరువులు సరఫరా చేస్తున్నాం. గత ప్రభుత్వంలా కాకుండా రైతులకు దగ్గరలో ఉన్న రైసు మిల్లులో ధాన్యం అమ్ముకునే వెసులుబాటు కల్పించాం. ఇన్‌పుట్ సబ్సిడీ కూడా రైతుల అకౌంట్‌లో వేశాం. ఈ నెలలో కేంద్రం అన్నదాత సుఖీభవ కింద డబ్బు వేసిన వెంటనే రాష్ట్ర ప్రభుత్వం కూడా జమ చేసేస్తుంది. ఆగస్టు 15నుంచి ఆడబిడ్డలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తాం. యోగాంధ్ర ద్వారా రెండు గిన్నీస్ రికార్డులు, 21 వరల్డ్ బుక్ రికార్డులు సాధించాం. యోగాంధ్ర నిర్వహణను ప్రధాని ప్రశంసించారు. ఆడబిడ్డపై చేయివేస్తే వారికి అదే చివరి రోజు. రాష్ట్రమంతటా సీసీ టీవీ కెమెరాలు పెడతాం. ఎవర్నీ వదిలిపెట్టను. రౌడీయిజాన్ని సహించం. నేను అభివృద్ధి చేస్తుంటే రాక్షసుల మాదిరి భగ్నం చేయాలని చూస్తున్నారని చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు.

### త్వరలోనే నిరుద్యోగ భృతికి శ్రీకారం

'రాష్ట్రాభివృద్ధికి కేంద్రం ఎంతో సహకరిస్తోంది. అమరావతికి కేంద్రం రూ.15 వేల కోట్లు సాయం చేసింది. విశాఖ స్టీల్ ప్లాంట్‌కు రూ.11,400 కోట్లు కేటాయించింది. 9.5 లక్షల కోట్లమేర పెట్టుబడులకు ఒప్పందం చేసుకున్నాం. వీటిద్వారా 8 లక్షల 50 వేల మందికి ఉద్యోగాలు వస్తాయి. ఇప్పటికే రూ.5 లక్షల కోట్ల పనులు ప్రారంభమయ్యాయి. వాటిద్వారా 4 లక్షల 50 వేలమందికి ఉద్యోగాలు వస్తాయి. పదేళ్లలో ఎంత పెట్టుబడులు వచ్చాయో ఒక్క ఏడాదిలో అంత కంటే ఎక్కువ పెట్టుబడులు తెచ్చాం. వీలైనంత త్వరలో నిరుద్యోగ భృతికి శ్రీకారం చుడతాం. పోలవరాన్ని గత ప్రభుత్వం ఏవిధంగా భ్రష్టుపట్టించిందో మీరే చూశారు. డయాఫ్రం వాల్ మేము పూర్తిచేస్తే కాఫర్ డ్యామ్ పూర్తి చేయలేదు. ఆ భగవంతుడు పోలవరం పూర్తిచేసే బాధ్యత నాకే ఇచ్చారు. 2027కి పోలవరం పూర్తిచేసి జాతికి అంకితం చేసే బాధ్యత తీసుకుంటాం. దేశంలో ఎక్కడారాని విధంగా 50లక్షల క్యూసెక్కుల వరద వచ్చే ప్రాజెక్టు పోలవరం. అది ప్రమాదంలో పడకూడదు. డిసెంబర్‌కు డయాఫ్రం వాల్ పూర్తిచేస్తాం. గత ఐదేళ్లలో 4శాతం పనులు పూర్తిచేస్తే

- (మిగతా వివరాలు 3లో)






# పల్లెలకు పింఛను పండుగ

*(2వ పేజీ తరువాయి)*

నేను ఒక్క ఏడాదిలో 6 శాతం పూర్తిచేశాం' అని చంద్రబాబు వివరించారు.

## రాజకీయాల్లోకి రౌడీలు

'ఒకప్పుడు రాజకీయాల్లో రౌడీలు ఉండేవారు కాదు. కానీ ఇప్పుడు నేరుగా వస్తున్నారు. వారే నేతలుగా తయారవుతున్నారు. తప్పు చేస్తే ఎవర్నీ వదలిపెట్టం. పాయకరావుపేట సోషల్ వెల్ఫేర్ హాస్టల్‌లో విద్యార్థులకు సరైన ఆహారం పెట్టని అధికారులను సస్పెండ్ చేశాను. నేను ప్రతి అడుగూ ఆచితూచి వేస్తాను. వివేకా హత్య విషయంలో నన్నే ఏమార్చారు. వివేకా గుండెపోటుతో చనిపోయాడని సాక్షి టీవీలో స్క్రోలింగ్ వేస్తే అందరిలాగే నేనూ నమ్మాను. రూమంతా నెత్తురు ఉంటే కడిగేశారు. కొత్త బెడ్ షీట్ వేశారు. దేహానికి కుట్లు వేశారు. అంత్యక్రియలకు రెడీ అయ్యారు. వివేకా కుమార్తెకు అనుమానం వచ్చి పోస్టుమార్టమ్ చేయించమంది. గుండెపోటు కాదు గొడ్డలిపోటని పోస్టుమార్టమ్‌లో తేలింది. సాక్షి పేపర్‌లో నా చేతిలో కత్తి పెట్టి నారాసుర రక్త చరిత్ర అని రాశారు. ఒక ముఖ్యమంత్రి అయినా ఆనాడు నేను నిస్సహాయుడినయ్యాను. ఆ రోజే అరెస్ట్ చేసి ఉంటే రాష్ట్రానికి మంచి జరిగేది. గత ఐదేళ్లు నన్ను బయటకు రానివ్వలేదు. నా ఇంటికి తాళ్లు కట్టారు. విశాఖ వెళితే తిరిగి పంపారు. తెనాలిలో రౌడీషీటర్లను పలకరించారు. ఇరుకు సందుల్లో మీటింగ్ వద్దంటే వినడంలేదు. కారు కింద వ్యక్తి పడితే తొక్కించి ఈడ్చి పక్కనపడేశారు. జగన్ కారు కిందే సింగయ్య పడ్డాడని పూర్తి ఆధారాలు లభించాయి. నేను ఎలాంటి వారితో రాజకీయాలు చేస్తున్నాను? నా జీవితంలో ఒక వ్యక్తిని కొట్టింది కూడా లేదు. ప్రజల కోసమే నేరస్థులతో రాజకీయం చేయాల్సి వస్తోంది. ఒక పెళ్లి చేయాలంటే ఏడు తరాలు చూస్తారు. కానీ ఒక నేతను ఎన్నుకునేటప్పుడు గుడ్డిగా ఓటేస్తారా? ప్రజలు ఆలోచించాలి' అని ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు.



## కొవ్వూరు అభివృద్ధి బాధ్యత నాది

ఓవైపు గోదావరి, ఇంకోవైపు కడియం, మరోవైపు పాపికొండలు వంటి అందమైన ప్రదేశాలు ఇక్కడ ఉన్నాయి. పర్యాటకం అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టాం. జిల్లాలో లిఫ్ట్ ఇరిగేషన్ పనులన్నీ పూర్తి చేస్తాం. కొవ్వూరులో డిగ్రీ కాలేజీ నిర్మిస్తాం. స్థానిక ప్రభుత్వాసుపత్రిని 150 పడకల సామర్థ్యంతో అభివృద్ధి చేస్తాం. అలాగే రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో 100నుంచి 150 పడకల ఆస్పత్రులు నిర్మిస్తామని హామీ ఇచ్చారు.

## పీ-4తో పేదరిక నిర్మూలన

పేదరికంలేని సమాజ సాధన లక్ష్యంగా పీ-4కు శ్రీకారం చుట్టాం. నేను కూడా చిన్న కుటుంబంలోనే పుట్టాను. దేవుని దయతో అంచెలంచలుగా ఎదిగాను. అంబేద్కర్, నరేంద్రమోదీ, ఎన్టీఆర్, పవన్‌కల్యాణ్ వంటివారు ఎందరో సాధారణ కుటుంబంలో పుట్టారు. బరోడా రాజు అంబేద్కర్‌కు చదువుకోవడానికి సాయం చేశారు. లండన్ వెళ్లేందుకు నెలకు రూ.12 డాలర్లు ఇచ్చారు. ఆ సాయంతో బాగా చదువుకుని దేశానికి రాజ్యాంగం రాశారు. అందరూ సమాజం వల్లే పైకి వచ్చారు. ఆర్థికంగా ఉన్నతిలో ఉన్న 10శాతం మంది కిందిస్థాయిలో ఉన్న 20 శాతంమందిని ఆదుకోవాలి. బిల్ గేట్స్ సంపాదించిన సొమ్ములో 99 శాతం తిరిగి సమాజానికి ఇచ్చేస్తున్నాడు. వేదాంత కంపెనీ కూడా 75శాతం సమాజానికి ఇచ్చేస్తోందని చంద్రబాబు ప్రజల్లో చైతన్యం నింపారు.

## మా కుటుంబాన్ని ఆదుకోండి..

మూలపర్తి నవ్యశ్రీ మాట్లాడుతూ... మా అమ్మానాన్న కూలికి వెళ్తారు. మేం ముగ్గురం ఆడపిల్లలం. ఒకరు వికలాంగురాలు. నేను డిగ్రీ చేశాను. పై చదువులు చదవాలని ఉన్నప్పటికీ కుటుంబ ఆర్థిక పరిస్థితుల కారణంగా మధ్యలోనే మానేశాను. టీచర్‌గా ఉద్యోగం చేస్తున్నాను. మా చెల్లిని కూడా లోన్ తీసుకుని చదివిస్తున్నాం. సీఎం చంద్రబాబు మాకు పెన్షన్ మంజూరు చేశారు. 2019లో చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడు మాకు ఇల్లు మంజూరు చేశారు. అది గత ఐదేళ్లలో నిర్మాణంలోనే ఆగిపోయింది. ఆ నిర్మాణం పూర్తిచేయమని కోరుతున్నాం. మా కుటుంబాన్ని ఆదుకుంటే నేను కూడా బాగా స్థిరపడి మరిన్ని కుటుంబాలను ఆదుకుంటానని విన్నవించుకుంది.

దీనిపై మార్గదర్శి మాట్లాడుతూ.... నేనూ చిన్న కుటుంబం నుంచే వచ్చాను. ప్రభుత్వ పాఠశాలలో చదివాను. బిట్స్ బిలానీలో ఆర్గానిక్ కెమెస్ట్రీలో పీహెచ్‌డీ చేశాను. తాళ్లపూడి మండలంలో ఠాకూర్ లేబరెటరీస్ స్థాపించాము. ఆ సంస్థనుంచి 1500 మందికి ఉపాధి కల్పిస్తున్నాము. ఆ కుటుంబ బాధ్యత మేము తీసుకుంటాము.

ఆ అమ్మాయిని చదివిస్తాను. మా సంస్థలో జాబ్ ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. దీనిపై ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ.... ఆర్థిక సంస్కరణలు వచ్చాక పీ-3 వచ్చింది. ప్రైవేటు వ్యక్తులు ప్రభుత్వంతో అవగాహన చేసుకున్నారు. అప్పులు తెచ్చి పనులు చేశారు. తిరిగి తీర్చారు. నేను చిన్నప్పుడు ఎన్నో ఇబ్బందులతో చదువుకున్నాను. అవకాశాలను ఉపయోగించుకుని ముందుకువెళ్ళాను. ఒకప్పుడు జన్మభూమి పిలుస్తోంది రా అంటే ప్రపంచంలోని తెలుగువారు ముందుకొచ్చి చాలా పనులు చేశారు. ఆగస్టు 15నాటికి 15 లక్షల బంగారు కుటుంబాలను, కనీసం లక్షమంది మార్గదర్శులు దత్తత తీసుకునే కార్యక్రమం నిర్వహిస్తాం. దానికి టాటా, బిర్లా, అదానీ, జిందాల్ వంటివారిని పిలుస్తానని వివరించారు.















తూర్పు గోదావరి జిల్లా కొవ్వూరు నియోజకవర్గం మలకపల్లిలో మంగళవారం నిర్వహించిన పేదల సేవలో కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛన్లు అందజేశారు. సానమాండ్ర పోసిబాబు ఇంటికి వెళ్లి చర్మకార పింఛన్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు అందించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులతో కాసేపు ముచ్చటించారు. అంతకముందు జనరల్ స్టోర్‌కు వెళ్లి నిర్వాహకుడు కొండా వెంకటేశ్వరరావు కుటుంబ సభ్యులతో మాట్లాడారు. అనంతరం ప్రజావేదిక సభలో పాల్గొని ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు.









# సీఎం కాన్వాయ్‌లో కామన్‌మ్యాన్ జర్నీ

- కొవ్వూరు పర్యటనలో చర్మకారుడి సాధకబాధకాలు తెలుసుకున్న సీఎం
- తన కారులో ఎక్కించుకుని మార్కెట్‌నుంచి ఇంటికి తీసుకెళ్లిన చంద్రబాబు



అమరావతి (చైతన్య రథం): తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు నియోజకవర్గం మలకపల్లిలో ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటనలో ఆసక్తికర సన్నివేశం చోటు చేసుకుంది. పేదల సేవలో కార్యక్రమంలో పాల్గొనేందుకు వెళ్లిన ముఖ్యమంత్రి చంద్రబాబు ఓ కిరాణా దుకాణం వద్ద ఆగారు. దుకాణదారు వ్యాపారం ఎలా ఉందంటూ వాకబు చేశారు. కిరాణా దుకాణాన్ని మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దుకోవచ్చని దుకాణ యజమానికి సూచనలిచ్చారు. అదే సమయంలో ఆ దుకాణం వద్ద వస్తువులు కొనుగోలు చేస్తున్న చర్మకారుడు పోశిబాబును ఆప్యాయంగా పలకరించారు. చర్మకార వృత్తిలో అవసరమైన ఉపకరణాలు ఎక్కడినుంచి తెచ్చుకుంటావని ఆరా తీశారు. పోశిబాబు చెప్పిన అంశాలను సీఎం ఆసక్తిగా విన్నారు. గతంలో వ్యాపారాలు చేసుకునే వారిని బెదిరించే వారని, ఇప్పుడు ఆ బెదిరింపులు తగ్గాయని సీఎంకు కిరాణా దుకాణదారు వివరించారు. అనంతరం చెప్పులు కుట్టడంతోపాటు మేదరపని కూడా చేస్తానని పోశిబాబు సీఎంకు తెలిపారు. డప్పు కొట్టేవాళ్లకు ఇచ్చే పెన్షన్ అందుతోందా? అంటూ పోశిబాబును సీఎం ఆరా తీశారు. గతంలో చంద్రబాబు ప్రభుత్వంలోనే వెయ్యి రూపాయల పెన్షన్ తీసుకున్నానని.. ఇప్పుడు రూ.4 వేలు తీసుకుంటున్నానని సీఎంకు చెప్పారు. మీ కులవృత్తిని కూడా చూస్తానంటూ పోశిబాబును తన కారులో కూర్చొబెట్టుకున్న సీఎం ఆయన ఇంటికి తీసుకెళ్లారు. కారులోనే మార్గమధ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు – చర్మకారుడు పోశిబాబు మధ్య సుదీర్ఘ సంభాషణ చోటు చేసుకుంది. సుమారు రెండు కిలోమీటర్లమేర పోశిబాబును తన కారులో వెంటపెట్టుకుని చర్మకారుని ఇంటికి చంద్రబాబు వెళ్లారు. కొవ్వూరు నియోజకవర్గంలోని ధర్మవరంనుంచి మలకపల్లి వరకూ తన కారులోనే పోశిబాబును ఎక్కించుకుని సీఎం ప్రయాణించారు. కారులో వెళ్తూ పోశిబాబుతో ముఖ్యమంత్రి వివిధ అంశాలపై మాట్లాడారు. పోశిబాబునుంచి సాధక బాధకాలను అడిగి తెలుసుకున్నారు. చర్మకారుడు పోశిబాబు కుటుంబ సభ్యుల వివరాలు, వాళ్లు ఏం చేస్తున్నారనే అంశంపై ఆరా తీశారు. ముఖ్యమంత్రి పక్కన కూర్చొనే అవకాశం తనకు దేవుడిచ్చిన వరమని పోశిబాబు సంతోషాన్ని వ్యక్తం చేశారు. అయితే తాను పేదల గురించి తెలుసుకోవడానికే వచ్చానని సీఎం స్పష్టం చేశారు. వైసీపీ ప్రభుత్వంలో తనలాంటివాళ్లు చాలా ఇబ్బంది పడ్డారని.. రాష్ట్రం అడుగంటి పోయిందని పోశిబాబు ముఖ్యమంత్రితో అన్నారు. ప్రజలందరి జీవన ప్రమాణాలు మెరుగవ్వా లనేదే తన ప్రయత్నమని సీఎం చంద్రబాబు వివరించారు. అనంతరం డప్పు కళాకారుడిగా ఆయనకు రూ.4 వేల రూపాయల పెన్షన్‌ను అందించారు. 2018లో ఇల్లు ఇచ్చారు కానీ.. గత ప్రభుత్వం బిల్లులు ఇవ్వకపోవడంవల్ల తాను ఇంటిని కట్టుకోలేక పోయానని పోశిబాబు సీఎంకు ఫిర్యాదు చేశారు. కారు దిగి పోశిబాబు ఇంటికి వెళ్లి.. ఆయన తయారు చేసిన డోలు, డప్పులు, చెప్పులు, మేదర వస్తువులను ముఖ్యమంత్రి పరిశీలించారు. పోశిబాబు ఇంటిగట్టుపై కూర్చొని ఆయనతో సుదీర్ఘంగా మాట్లా డిన చంద్రబాబు ఇంట్లోకి వెళ్లి కుటుంబ సభ్యులను ఆప్యాయంగా పలకరించారు. పేదరికంనుంచి బయటపడాలంటే తానేం చేయాలని చంద్రబాబు ప్రశ్నించారు. తన ఇంటి నిర్మాణానికి సంబంధించిన బిల్లులు ఇప్పించాలని, చెప్పులు కుట్టే దుకాణం ఏర్పాటుకు ఆర్థికసాయం కావాలని చర్మకారుడు పోశిబాబు సీఎంను కోరారు. దీనిపై స్పందించిన సీఎం వెంటనే మంజూరు చేస్తున్నట్టు ప్రకటించారు. 100 రోజుల్లోగా ఇంటి నిర్మాణం పూర్తి చేయాలని కలెక్టర్‌ను ఆదేశించారు. ప్రభుత్వమిచ్చే డబ్బుతోపాటు అవసరమైతే తాను ఆర్థిక సాయం చేస్తానని సీఎం చంద్రబాబు హామీ ఇచ్చారు. పోశిబాబు తయారు చేసిన వస్తువులను కొనుగోలు చేసిన ముఖ్యమంత్రి ఆయనకు డబ్బులు చెల్లించారు. ముఖ్యమంత్రి స్వయంగా తమ ఇంటికి రావటం.. అనుకోని వరాలివ్వటంతో చర్మకారుడు, డప్పుకళాకారుడైన పోశిబాబు కుటుంబం అమితానందాన్ని వ్యక్తం చేసింది.

# సమస్యలు తీర్చి సాయం చేస్తాం

- ఆపన్నులకు మంత్రి నారా లోకేష్ భరోసా
- ఉండవల్లి నివాసంలో 66వ రోజు ప్రజాదర్బార్‌లో వినతుల వెల్లువ
- మెడికల్ సీటు ఇప్పిస్తామంటూ సజ్జల సన్నిహితుడు మోసం చేశాడు
- ప్రాణాంతక జన్యువ్యాధితో బాధపడుతున్న 9 నెలల చిన్నారిని కాపాడండి
- అర్జీలు స్వీకరించి అందరికీ అండగా ఉంటామని హామీ ఇచ్చిన మంత్రి







ఉండవల్లి (చైతన్యరథం): ప్రజలకు ఎలాంటి కష్టం వచ్చినా నిరంతరం అందుబాటులో ఉంటూ వారి సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తున్న విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ మంగళవారం ఉదయం ఉండవల్లి నివాసంలో 66వ రోజు ప్రజాదర్బార్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చారు. వివిధ సమస్యలతో బాధపడుతున్న వారు స్వయంగా మంత్రి లోకేష్‌ను కలిసి విన్నవించారు. ప్రతిఒక్కరి అర్జీ పరిశీలించిన మంత్రి.. ఆయా సమస్యల పరిష్కారం కోసం అప్పటికప్పుడే అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. కూటమి ప్రభుత్వం ప్రతిఒక్కరికి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

## మెడికల్ సీటు ఇప్పిస్తామంటూ సజ్జల సన్నిహితుడి మోసం

తమ కుమారుడికి పీజీ మెడికల్ సీటు ఇప్పిస్తామంటూ అప్పటి వైసీపీ ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి అండతో తూర్పుగోదావరి జిల్లా కొత్తపేట, వాడపాలెంకు చెందిన సజ్జల సన్నిహితుడు అడపా ప్రేమ్ చంద్, గుత్తుల అవినాష్, కట్టెవాటి బాలిరెడ్డి రూ.1.20 కోట్లు తీసుకుని మోసం చేశారని, విచారించి తగిన న్యాయం చేయాలని గుంటూరు జిల్లా తాడేపల్లి మండలం కుంచనపల్లికి చెందిన మన్నె సుబ్బారావు... మంత్రి లోకేష్‌కు ఫిర్యాదు చేశారు. తాను మెడికల్ సీటు గురించి ప్రశ్నించగా.. అప్పటి సీఎంవో అధికారి ధనుంజయరెడ్డి ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీలో సీటు ఇప్పిస్తానంటూ రెండు కోట్లు డిమాండ్ చేశారన్నారు. అంత సొమ్ము చెల్లించలేమని చెప్పడంతో తాము కట్టిన నగదుకు బెంగుళూరులోని రామయ్య మెడికల్ కాలేజీలో సీటు ఇప్పిస్తామంటూ తీసుకెళ్లి సీట్ అలాట్ మెంట్‌కు సంబంధించి నకిలీ లేఖను చేతిలో పెట్టి మోసం చేశారని తెలిపారు. నగదును తిరిగి ఇవ్వాలని కోరగా సజ్జల పేరుచెప్పి బెదిరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశాడు. తప్పుడు పత్రాలతో తమను మోసం చేశారని, తమకు రావాల్సిన నగదును తిరిగి ఇప్పించాలని మంత్రి నారా లోకేష్‌కు సుబ్బారావు విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.

మంగళగిరి నియోజకవర్గం కంతేరులో తమ కుటుంబానికి చెందిన 0.70 ఎకరాల వ్యవసాయ భూమిని ఐదేళ్ళ క్రితం విక్రయించామని, అయితే పొలం విక్రయం తాలూకా బాకీ ఉన్న రూ.12 లక్షల నగదు ఇవ్వకుండా గ్రామానికి చెందిన విష్ణు, రాము తమపై దౌర్జన్యానికి దిగుతున్నారని ఉండవల్లికి చెందిన కల్లం విజయలక్ష్మి ఆవేదన వ్యక్తం చేశారు. ఎలాంటి ఆధారం లేని తమకు తగిన న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.

ఎస్ఎంఏ(స్పైనల్ మస్క్యులర్ ఆట్రోఫీ) అనే ప్రాణాంతక జన్యు వ్యాధితో బాధపడుతున్న తమ 9 నెలల బాలుడికి వైద్యసాయం అందించి చిన్నారి ప్రాణాలు కాపాడాలంటూ ఎన్టీఆర్ జిల్లా విసన్నపేట మండలం పుట్రేల గ్రామానికి చెందిన జొన్నాడ సాయిరామ్ విజ్ఞప్తి చేశారు. ప్రతి 10వేల మందిలో ఎకరు ఎస్ఎంఏతో జన్మిస్తారని, ప్రపంచంలో ఖరీదైన జోల్ జెన్ స్మా (ఓశీశ్రీస్త్రవఅంఝ) మందు ఒక్కటే దీనికి నివారణ అని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. కోట్ల ఖరీదు చేసే ఇంజక్షన్ అయినందున సామాన్య మధ్యతరగతి కుటుంబానికి చెందిన తమకు ఆ ఇంజక్షన్ కొనుగోలు చేసే ఆర్థికస్థోమత లేదని కన్నీటిపర్యంతమయ్యారు. ప్రభుత్వం తరపున వైద్యసాయం అందించి తమ చిన్నారిని కాపాడాలని విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి భరోసా ఇచ్చారు.

తెలుగుదేశం పార్టీ సానుభూతిపరుడినైన తనను వైసీపీ ప్రభుత్వ హయాంలో లేటి సుధీర్, గంధం ప్రసన్నాంజనేయులు, వైసీపీ కౌన్సిలర్ తీవ్ర ఇబ్బందులకు గురిచేశారని, తన ఇంటిని కూల్చడంతో పాటు తన 2.50 ఎకరాల వ్యవసాయ భూమి విషయంలో ఇబ్బందులకు గురిచేస్తున్నారని శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా జలదంకి మండలం, తిమ్మసముద్రానికి చెందిన తోటకూర వెంకట సురేష్ ఆవేదన వ్యక్తం చేశారు. తనకు నష్టపరిహారం చెల్లించడంతో పాటు వ్యవసాయ భూమికి పట్టా ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.

పల్నాడు జిల్లాలోని బిషప్స్, పాస్టర్స్, క్రైస్తవ సంఘాలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని పల్నాడు డిస్ట్రిక్ట్ పాస్టర్స్ ఫెలోషిప్ అసోసియేషన్ ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు. పాస్టర్స్ అందరికీ ప్రభుత్వం నుంచి మ్యారేజీ లైసెన్స్‌లు మంజూరుచేయడంతో పాటు పల్నాడు జిల్లాలోని అర్హులైన దైవసేవకులకు ప్రతి నెల రూ.5వేలు గౌరవ వేతనం మంజూరు చేయాలని కోరారు. చర్చి స్థలాలకు ధృవీకరణ పత్రం, చర్చిల నిర్మాణం, మరమ్మతులకు నిధులు కేటాయించాలన్నారు. క్రిష్టియన్ కమ్యూనిటీ హాల్స్‌ను నిర్మించాలని విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి భరోసా ఇచ్చారు.

ఇంజనీరింగ్ చదివిన తనకు అర్హతకు తగిన ఉద్యోగ అవకాశం కల్పించాలని విజయవాడ విద్యాధరపురానికి చెందిన బి.చంద్రలేఖ విజ్ఞప్తిచేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.

సాక్షర భారత్(వయోజన విద్య) కార్యక్రమంలో సుమారు 9 ఏళ్ల నుంచి పనిచేసి నిరక్షరాస్యత నిర్మూలనతో పాటు అనేక ప్రభుత్వ కార్యక్రమాల్లో పాల్గొని గ్రామాల అభివృద్ధికి కారణమైన సుమారు 1840 మంది గ్రామ సమన్వయకర్తలకు న్యాయం చేయాలని ఉమ్మడి విజయనగరం జిల్లా సాక్షర భారత్ గ్రామ సమన్వయకర్తల యూనియన్ ప్రతినిధులు మంత్రి నారా లోకేష్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి భరోసా ఇచ్చారు.














# ప్రాణమిచ్చే కార్యకర్తలే మా ధైర్యం

- వారి అండతోనే వైసీపీ రాక్షస పాలనపై పోరాడాం
- కష్టకాలంలో కలిసిమెలిసి పనిచేసినప్పుడు అనుబంధం ఏర్పడుతుంది
- వైసీపీ హయాంలో వేధింపులకు గురైన టీడీపీ కార్యకర్త షేక్ అల్లాబక్షు
- ఉండవల్లి నివాసానికి పిలిపించుకుని మాట్లాడిన మంత్రి లోకేష్
- ఇద్దరు పిల్లల బాధ్యత తీసుకుని అన్నివిధాల అండగా ఉంటానని భరోసా



ఉండవల్లి (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీకి కమిట్‌మెంట్ ఉన్న కార్యకర్తలు ఉన్నారు కనుకనే గత వైసీపీ రాక్షస పాలనలో ధైర్యంగా పోరాడగలిగామని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. కార్యకర్తే అధినేత అనే మాటను శిరసావహిస్తూ..పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలను నేరుగా కలుసుకుని వారికి అండగా నిలుస్తున్నారు మంత్రి లోకేష్. ఎంత బిజీగా ఉన్నా కార్యకర్తల సంక్షేమం గురించి ఎప్పుడూ మర్చిపోరు. ఎవరికి ఏ చిన్న కష్టం వచ్చిందని అనుకున్నా వెంటనే స్పందిస్తారు. తాజాగా అల్లాభక్షు అనే కార్యకర్త కుటుంబానికి కష్టం వచ్చిందని తెలియగానే.. పిలిపించుకుని మాట్లాడారు. స్వయంగా వారి కష్టం ఏమిటో తెలుసుకుని అన్నీ తాను చూసుకుంటానని ధైర్యం చెప్పారు.

వైసీపీ పాలనలో ఆ పార్టీ నాయకుల వేధింపులకు గురై తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న తిరుపతి జిల్లా సూళ్లూరుపేట నియోజకవర్గం ఆర్మేనిపాడు గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్త షేక్ అల్లాబక్షును కుటుంబంతో సహా మంగళవారం ఉండవల్లి నివాసానికి పిలిపించుకుని మంత్రి లోకేష్ మాట్లాడారు. నాలుగు దశాబ్దాలుగా అల్లాబక్షు కుటుంబం పార్టీకి సేవలందిస్తోంది. ప్రస్తుతం మండల మైనార్టీ సెల్ అధ్యక్షునిగా అల్లాబక్షు పనిచేస్తున్నారు. పార్టీ పిలుపునిచ్చిన అన్ని కార్యక్రమాల్లో పాల్గొంటూ ఉత్తమ కార్యకర్తగా నిలిచారు. వైసీపీ దాష్టీకాలకు ఎదురొడ్డి 2021 స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంపీటీసీ, సర్పంచ్ అభ్యర్థులను నిలబెట్టారు. దీంతో ఆయన 3.50 ఎకరాల్లోని జామాయిల్ తోటను వైసీపీ గూండాలు నరికివేయడంతో పాటు సదరు భూమిని కక్షతో నిషిద్ధ భూముల జాబితా 22-ఏలో చేర్చారు. ఆయన కొత్తగా నిర్మించుకుంటున్న ఇంటి గోడను కూల్చి భయభ్రాంతులకు గురిచేశారు.

## అన్నివిధాల అండగా ఉంటాం

అల్లాబక్షు కుటుంబ సభ్యులతో మాట్లాడిన మంత్రి నారా లోకేష్.. వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఇద్దరు కుమార్తెల చదువు గురించి ఆరా తీశారు. పార్టీ కోసం తాను చేపట్టిన కార్యక్రమాలను అల్లాబక్షు వివరించారు. కుమార్తెల చదువుకు సాయం అందించాలని, తన భూమిని నిషిద్ధజాబితా నుంచి తొలగించాలని కోరారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ.. మీ వంటి కమిట్‌మెంట్ ఉన్న కార్యకర్తలు ఉన్నారు కనుకనే ధైర్యంగా పోరాడగలుగుతున్నామన్నారు. కష్టకాలంలో కలిసిమెలిసి పనిచేసినప్పుడు అనుబంధం ఏర్పడుతుంది. మీ నుంచి మేము, మా నుంచి మీరు నేర్చుకుని పార్టీని పటిష్టం చేయవచ్చు. నాలుగు దశాబ్దాలుగా పార్టీ కోసం త్యాగం చేశారు. మీకు అండగా నిలబడాల్సిన బాధ్యత తమపై ఉందన్నారు. ఇద్దరు బిడ్డలను చదివించే బాధ్యత తీసుకుంటానని, సొంత పిల్లల్లా చూసుకుంటానని హామీ ఇచ్చారు. భూమి విషయంలో అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. మైనార్టీ సోదరులకు నామినేటెడ్ పోస్టుల్లో ప్రాధాన్యత కల్పిస్తామన్నారు. పిల్లలు బాగా చదువుకోవాలని, విద్య ద్వారానే ఉన్నత స్థాయికి చేరుకుంటామని, తల్లిదండ్రులను బాగా చూసుకోవాలని చెప్పారు. మంత్రి నారా లోకేష్ స్వయంగా మాట్లాడి తమకు అండగా నిలవడం పట్ల నోటమాట రావడం లేదని, ఆనందంగా ఉందని అల్లాబక్షు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.



# పసివాడి ప్రాణం నిలిపిన మంత్రి లోకేష్



- సీఎంఆర్ఎఫ్ ద్వారా లివర్ ట్రాన్స్‌ప్లాంటేషన్‌కు రూ.15 లక్షల ఆర్థికసాయం
- కృతజ్ఞతలు తెలిపిన చిన్నారి తల్లిదండ్రులు

అమరావతి (చైతన్యరథం): కష్టాల్లో ఉన్నవారికి నేనున్నానంటూ అండగా నిలుస్తున్నారు విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్. పుట్టకతోనే లివర్ సమస్యతో బాధపడుతున్న ఆరు నెలల చిన్నారికి వైద్యసాయం అందించి ప్రాణాలు నిలిపారు. చిత్తూరు జిల్లా పలమనేరుకు చెందిన గజ్జల దీపూ నాయుడు అనే చిన్నారి పుట్టకతోనే లివర్ సమస్యతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నాడు. దీంతో మెరుగైన వైద్యం కోసం తల్లిదండ్రులు ప్రైవేటు ఆసుపత్రిని సంప్రదించారు. లివర్ ట్రాన్స్‌ప్లాంటేషన్ చేయాలని, ఇందుకు రూ.20 లక్షల వరకు ఖర్చవుతుందని వైద్యులు తెలిపారు. పౌల్ట్రీ ఫామ్‌లో పనిచేసే చిన్నారి తండ్రి జగదీష్ ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రం కావడంతో ఆర్థికసాయం కోసం మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్ బాషాను కలిశారు. దీంతో వైద్యఖర్చులకు గాను రూ.10లక్షల వరకు ఎల్‌వోసీ మంజూరుచేయించారు. అయితే లివర్ ట్రాన్స్‌ప్లాంటేషన్‌కు అధికమొత్తం అవసరం కావడంతో చిన్నారి తల్లిదండ్రులు మంత్రి లోకేష్‌ను కలిసి విన్నవించారు. దీంతో ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా వైద్యసాయాన్ని రూ.15 లక్షల వరకు పెంచి ఎల్‌వోసీ మంజూరు చేయించారు. ఆపదలో ఉన్నవారిని వెంటనే కలుసుకుని సాయం అందజేయడం గొప్ప విషయమని, ఒక్కరోజులోనే స్పందించి చిన్నారికి అండగా నిలవడం పట్ల మంత్రి నారా లోకేష్‌కు తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.

# వైద్యులకు వందనం

**- మంత్రి లోకేష్ జాతీయ వైద్యుల దినోత్సవ శుభాకాంక్షలు**




అమరావతి (చైతన్యరథం): జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా వైద్యులందరికీ విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ శుభాకాంక్షలు తెలిపారు. రోగుల ప్రాణాలను రక్షించేందుకు వారి ఆరోగ్యాన్ని సైతం పణంగా పెట్టి అసమానమైన అంకితభావం, కరుణతో సేవలందిస్తున్న లక్షలాది మంది వైద్యులకు కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. నిబద్ధత, కరుణ, అంకితభావంతో ప్రజలకు వైద్యసేవలందించిన ప్రముఖ వైద్యుడు, స్వాతంత్ర్య సమరయోధుడు, పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ బిధాన్ చంద్రరాయ్‌ని స్మరించుకుంటూ ఆయన జయంతి, వర్ధంతి కూడా కలిసి వచ్చిన జూలై 1వ తేదీని జాతీయ వైద్యుల దినోత్సవంగా జరుపుకుంటున్నామన్నారు. ఆరోగ్యపరమైన సమస్యలతో వచ్చేవారికి మెరుగైన వైద్యం అందించి, స్వస్థత కలిగించేందుకు ప్రతి వైద్యుడు ఎంతో తపిస్తారన్నారు.

ఈ క్రమంలో వైద్యులు ప్రతిరోజూ తమలో తాము నిశ్శబ్దంగా భరించే శారీరక, మానసిక ఒత్తిడి, భావోద్వేగాలను గుర్తించాలన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో దార్శనిక ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో ఇటు రోగులకు మెరుగైన వైద్య సేవలు.. అటువైద్యులు, సిబ్బంది ఇద్దరి శ్రేయస్సుకూ ప్రాధాన్యతనిచ్చే ఆరోగ్య సంరక్షణ వ్యవస్థను నిర్మించడానికి తాము కట్టుబడి ఉన్నామని మంత్రి లోకేష్ స్పష్టం చేశారు.

### మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడి

## రాజకీయ ప్రస్థానం అందరికీ ఆదర్శం

**- మంత్రి లోకేష్ జన్మదిన శుభాకాంక్షలు**



అమరావతి (చైతన్యరథం): భారత మాజీ ఉపరాష్ట్రపతి, పద్మ విభూషణ్ ముప్పవరపు వెంకయ్యనాయుడి జన్మదినం సందర్భంగా విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ శుభాకాంక్షలు తెలియజేశారు. సాధారణ మధ్యతరగతి కుటుంబంలో పుట్టిన వెంకయ్యనాయుడు రాజకీయాల్లో అంచలంచెలుగా ఎదిగి రోల్‌మోడల్‌గా నిలిచారని కొనియాడారు. వాజ్ పేయి ప్రభుత్వంలో కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిగా పనిచేసిన వెంకయ్యనాయుడు.. తెలుగు రాష్ట్రాల్లో గ్రామసీమలకు కొత్తరూపు తెచ్చారన్నారు. తాను చేపట్టిన పదవులకే వన్నె తెచ్చిన వెంకయ్యనాయుడు నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో జీవించాలని మంత్రి లోకేష్ ఆకాంక్షించారు.

## టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడికి మంత్రి లోకేష్ పుట్టినరోజు శుభాకాంక్షలు



అమరావతి (చైతన్యరథం): టీటీడీ బోర్డు ఛైర్మన్ బీఆర్ నాయుడు జన్మదినం సందర్భంగా విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. టీటీడీ పాలక మండలి ద్వారా సామాన్య భక్తులకు మెరుగైన వసతులు, శ్రీవారి దర్శన భాగ్యం కల్పించేందుకు చర్యలు తీసుకున్న ఆయనకు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని శ్రీవెంకటేశ్వర స్వామిని ప్రార్థిస్తున్నానన్నారు.

# విశిష్ట వ్యక్తిత్వమే మీ విజయం

## వెంకయ్యనాయుడికి చంద్రబాబు జన్మదిన శుభాకాంక్షలు



అమరావతి (చైతన్య రథం): విశిష్ట వ్యక్తిత్వమే మీకు రాజకీయాలలో ప్రత్యేకతను సంతరించిపెట్టిందంటూ భారత మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడిని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రశంసించారు. భారత మాజీ ఉప రాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు 76వ జన్మదినం సందర్భంగా ఎక్స్ వేదికపై సీఎం చంద్రబాబు శుభాకాంక్షలు తెలిపారు. 'విద్యార్థి నాయకుడిగా రాజకీయాలలో ప్రవేశించి దేశ అత్యున్నత స్థానానికి చేరిన అరుదైన వ్యక్తి మీరు. శాసనసభ్యుడుగా, రాజ్యసభసభ్యుడుగా, భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షుడుగా... ఇలా ఏ స్థాయిలో పనిచేసినా ప్రజాసేవే పరమావధిగా భావించారు. అది మీ ప్రత్యేకత. ఆ విశిష్ట వ్యక్తిత్వమే మీకు రాజకీయాలలో ప్రత్యేకతను సంతరించి పెట్టింది. ఇలాంటి మరిన్ని పుట్టిన రోజులు జరుపుకోవాలని, మరింతగా ప్రజాసేవ చేయాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నాను' అని ఆ పోస్టులో సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

### శ్రీవారి ఆశీస్సులే మీకు శ్రీరామరక్ష



శ్రీవారి సేవలో తరిస్తున్న మీకు ఆయన ఆశీస్సులే శ్రీరామరక్ష అని టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడికి సీఎం చంద్రబాబు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు ఛైర్మన్ బీఆర్ నాయుడికి శుభాకాంక్షలు చెబుతూ ' ఆ శ్రీవారి ఆశీస్సులతో నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షిస్తున్నాను' అని సీఎం చంద్రబాబు కోరుకున్నారు.


### కొత్త బాధ్యతల్లో రాణించండి

ఆంధ్రప్రదేశ్ బీజేపీ రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నికైన పీవీఎన్ మాధవ్‌కు సీఎం చంద్రబాబు హృదయపూర్వక శుభాకాంక్షలు ప్రకటించారు.



ఈమేరకు ఎక్స్‌లో పోస్టు పెడుతూ.. 'నూతన బాధ్యతల్లో మీరు రాణించాలి. కూటమిలోని మూడు పార్టీల సమన్వయం, పరస్పర సహకారంతో రాష్ట్రాభివృద్ధికి పాటుపడదాం' అంటూ శుభాకాంక్షలు తెలిపారు.

### పట్టాభిరామ్ మరణం తీరని లోటే



ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణుడు, హిప్నాటిస్టు బీవీ పట్టాభిరామ్ ఆకస్మిక మృతి తీవ్రంగా బాధించిందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. పట్టాభిరామ్ కన్నుమూశారన్న సమాచారం తెలిసిన వెంటనే ఎక్స్‌లో పోస్టు పెడుతూ.. 'వ్యక్తిత్వ వికాస బోధనలతో, రచనలతో ఎంతోమందిని ప్రభావితం చేసిన బీవీ పట్టాభిరామ్ మృతి తీరని లోటు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నాను. వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సంతాపం' అని సీఎం చంద్రబాబు పోస్టులో పేర్కొన్నారు.

---

తెలుగు రాష్ట్రాల బీజేపీ నూతన సారథులకు

## మంత్రి లోకేష్ అభినందనలు

అమరావతి (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ బీజేపీ అధ్యక్షుడిగా ఎన్నికైన పీవీఎన్ మాధవ్‌కి, తెలంగాణా బీజేపీ అధ్యక్షుడిగా ఎన్నికైన ఎన్ రామచంద్రరావుకి విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ హృదయ పూర్వక అభినందనలు తెలియజేశారు. శాసనమండలి సభ్యులుగా పనిచేసిన ఇద్దరూ చట్టసభలో తమ గళాన్ని బలంగా వినిపించారని ప్రశంసించారు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ప్రజాసమస్యలపై పోరాడిన అనుభవం గల ఇద్దరు నేతలు తెలుగుజాతి అభ్యున్నతి కోసం కృషి చేయాలని మంత్రి లోకేష్ ఆకాంక్షించారు.

## బీవీ పట్టాభిరామ్ సేవలు ఎనలేనివి

- మంత్రి లోకేష్ సంతాపం

అమరావతి(చైతన్యరథం): ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణుడు,మెజీషియన్ బీవీ పట్టాభిరామ్ మృతిపట్ల విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మెజీషియన్‌గా, హిప్నాటిస్టుగా, సాఫ్ట్ స్కిల్స్ ట్రైనర్‌గా బీవీ పట్టాభిరామ్ ఎనలేని సేవలు అందించారని కొనియాడా రు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

హైదరాబాద్‌లో నివాసముంటున్న ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణుడు బీవీ పట్టాభిరామ్(75)కు సోమవారం రాత్రి ఆయనకు గుండెపోటు రావడంతో తుది శ్వాస విడిచారు. ఆయనకు భార్య జయ, కుమారుడు ప్రశాంత్ ఉన్నారు. పట్టాభి.రామ్ భార్య కూడా వ్యక్తిత్వ వికాస నిపుణు రాలిగా పేరు పొందారు. తూర్పుగోదావరి జిల్లాకు చెందిన రావ్ సాహెబ్ భావరాజు సత్యనారాయణ సంతానంలోని పదిహేను మందిలో ఒకరు. కౌమారదశలో కాలి వైక ల్యంతో కలిగిన ఆత్మన్యూనతా భావాన్ని జయించి తనని తాను ఇంద్రజాలికుడిగా, రచయితగా తీర్చిద్దుకున్నారు. కాకినాడలో ఉన్నత విద్య చదువుతున్న రోజుల్లో ఎంబెర్ రావు అనే ఇంద్రజాలికుడి నుంచి ఆ విద్య ను నేర్చుకున్నారు. ఆ తర్వాత హైదరాబాద్ లోని ఆహార సంస్థలో ఉద్యోగం చేసే రోజు ల్లోనూ సాధన చేసేవారు. చేతబడి వంటి మూఢనమ్మకా లపై ప్రజలను జాగ్రత్తంచేసే కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించా రు. అప్పటి ఉమ్మడి రాష్ట్ర సీఎం ఎన్టీఆర్ ప్రోత్సాహంతో ఇంద్రజాలాన్ని జోడించి ప్రభుత్వ పథకాలకు,



మద్యపాన నిషేధం వంటి కార్యక్రమాలకు ప్రచారం కల్పించారు. గోదావరి వరద బాధితుల కోసం ప్రద ర్శనలు ఇచ్చి తన మానవత్వాన్ని చాటుకు న్నారు. పలు పత్రికల్లో బీవీ పట్టాభిరామ్ వ్యక్తిత్వ వికాస వ్యాసాలు రాశారు.

మాదిగ జాతి ఆజన్మాంతం

## మీకు రుణపడి ఉంటుంది

**చంద్రబాబుకు మాజీ ఎమ్మెల్యే టీవీ రామారావు కృతజ్ఞతలు**

కొవ్వూరు (చైతన్య రథం): మాదిగలకు మీరు చేసిన మేలు మర్చిపోలేం. మాదిగ జాతి మీకు ఆజన్మాంతం రుణపడి ఉంటుందని కొవ్వూరు జనసేన ఇంఛార్జి, మాజీ ఎమ్మెల్యే టీవీ రామారావు అన్నారు. పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొనేందుకు కొవ్వూరు నియోజకవర్గం తాళ్లపూడి మండలం మలకపల్లి విచ్చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబును... టీవీ రామారావు మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా చంద్రబాబుకు డప్పును బహుకరించి కృతజ్ఞతలు తెలిపారు. మాదిగలకు శాశ్వత న్యాయం చేసిన మిమ్మల్ని మా జాతి ఎల్లప్పుడూ గుర్తుంచు కుంటుందన్నారు. ఈ సందర్భంగా ఉమ్మడి రాష్ట్రంలో చంద్రబాబుతో కలిసి బాబ్లీ ఆందోళనలో పాల్గొన్నప్పుడు మహారాష్ట్ర పోలీసుల నిర్బంధించిన విషయాన్ని గుర్తు చేసుకున్నారు.




సిద్ధం సభలకు భారీగా జనాన్ని తరలించినా..

# వైకాపా ఎందుకు ఓడింది?

- **2029లో వైకాపాకు అధికారం.. వైనాట్ 175/175లాంటి మాయమాటలే**
- **తిరిగి వైకాపా కొరివితో తలగోక్కునే అమాయకులు కాదు ఆంధ్రులు**

పాలిచ్చే గోవులాంటి చంద్రబాబును కాదని తన్నే దున్నలాంటి జగన్‌ను తెచ్చుకోవాలని ఎవరూ అనుకోరు. 2019లో చంద్రబాబు ప్రభుత్వం కొన సాగివుంటే పోలవరం పూర్తై.. కరవురహిత ఏపీ అయ్యుండేది.

జగన్ యాత్రలకు భారీగా జనం వస్తున్నారని.. కనుక 2029లో అధికారంలోకివచ్చి కూటమి నేత ల్ని రఫా.. రఫా.. నరికేస్తామని జగన్ బాబా 40 దొంగల ముఠా ఉన్మాద ప్రేలాపనలు చేస్తున్నది. నరికేవాడు నరుకుడుపాలౌతాడని చరిత్ర చెప్పే సత్యం. సిద్ధం సభలకు భారీగా వచ్చిన జనాన్ని చూసి.. 175/175 సీట్లు గెలుస్తామని జగన్ ఉబ్బించే మాటలు చెప్పారు. అది నమ్మిన వైకాపా కార్యకర్తలు, నేతలు బెట్టింగుల్లో పాపపు సొమ్ము పోగొట్టుకుని కొందరు ఆత్మహత్యలపాలయ్యారు. అధికార దుర్వినియోగం చేసిన అధికారులు,మాజీ ఎమ్మెల్యేలు, మంత్రులు జైళ్లపాలయ్యారు. మరలా ఇప్పుడు 2029లో అధికారంలోకి వస్తామని జగన్ చెప్తున్న మాయమాటలు నమ్మి బరితెగిస్తే.. వారి భవిష్యత్తు దెబ్బతినడం ఖాయం.

టీడీపీ ఎమ్మెల్యేలపై వ్యతిరేకత ఉన్నదని, సూపర్ సిక్స్ అమలు కావట్లేదని, సర్వేల్లో కూటమి కి వ్యతిరేకత ఉన్నదని.. కనుక 2029లో అధికా రంలోకి వస్తామని వైసీపీ కార్యకర్తల్ని, ప్రజల్ని తిరిగి జగన్ మోసం చేస్తున్నారు. దోపిడీ దుడ్డు వెదజల్లి పర్యటనలకు గంజాయి బ్యాచ్‌ల్ని, మాఫి యాలను తరలించి సీఎం.. సీఎం అంటూ గావు కేకలు పెట్టించుకొంటూ లేనిది వున్నట్టుగా మోసపుచ్చే టక్కరి ప్రయత్నం చేస్తున్నారు. బంగా రమని నమ్మి రోల్డ్‌గోల్డ్ కొన్నవారు.. రెండోసారి అదే చేస్తే వాతలు పెడతారు. 2024లో 39.4 శాతం ఓట్లు పొందిన వైకాపా తాజా కేకే సర్వేలో 38శాతానికి పడిపోయింది. జగన్ పాలనతో పోలి స్తే చంద్రబాబు పరిపాలన ఎలావుందన్న కేకే సర్వే ప్రశ్నకు చంద్రబాబు పాలన బాగుందని 74శాతం ప్రజలు చెప్పారు. కొందరు ఎమ్మెల్యేలపై వ్యక్తమైన కొద్దిపాటి వ్యతిరేకత రానున్న రోజుల్లో వారు అధి గమిస్తారు. ఎవరన్నా కొద్దిమంది అధిగమించలేక పోతే మార్చేస్తామని సీఎం స్పష్టం చేశారు. అధిగ మించేందుకు అందరూ ప్రజల్లోకి వెళ్తున్నారు.. కార్యకర్తలతో కలసి నడుస్తారు.

సూపర్ సిక్స్ అమలుపై ప్రజలు సంతోషంగా వున్నారు. ఇక మిగిలిన రెండూ.. ఒకదాని తరు వాత ఒకటి తప్పక అమలు చేస్తారని ప్రజలు నమ్మ కంగా వున్నారు.జగన్ తొలి ఏడాదినాటి పాలనలో మేనిఫెస్టోలోని హామీల్లో 10శాతమే అమలు చేయగా.. చంద్రబాబు 70 శాతం అమలు చేశారు. జగన్ విద్వేష, విధ్వంస పాలనలో ప్రజల ధన, మాన, ప్రాణాలకు, ఆస్తులకు రక్షణ ఉండేది కాదు. ప్రజలు భయంతో బతకాల్సి వచ్చేది. చంద్రబాబు పాలనలో ప్రజలు స్వేచ్ఛ అనుభవిస్తున్నారు. రాజకీయ ముసుగులో ఉన్న నేరస్తులనే జైళ్లకు పంపుతున్నారు.

జగన్ ముఠా అబద్ధాలకు, కుల, మత, ప్రాంతీయ విద్వేషాలకు, వివేక హత్య, కోడి కత్తిలాంటి సానుభూతి డ్రామాలకు మోసపోయి.. 2019లో చంద్రబాబు ప్రభుత్వాన్ని పోగొట్టుకొని ఎంత నష్టపోయారో ప్రజల అనుభవంలో వున్నది. 2019లో కూడా చంద్రన్న ప్రభుత్వం కొనసాగివుంటే ఇప్పటికే పోలవరం, నదుల అనుసంధానం పూర్తై.. కరవురహిత ఏపీ ఏర్పడి ఉండేదని ప్రజలకు తెలుసు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో, 2029 ఎన్నికల్లో కూటమికి ఘన విజయం అందిస్తారు. స్వర్ణాంధ్ర-2047కు ప్రజలు అండగా నిలుస్తారు.

- గురజాల మాల్యాద్రి,
ఛైర్మన్, టీడీపీ నాలెడ్జ్ సెంటర్



# వైద్యులకు వందనం

### డాక్టర్ డే సందర్భంగా సీఎం చంద్రబాబు శుభాకాంక్షలు




అమరావతి (చైతన్య రథం): జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా వైద్యులందరికీ సీఎం చంద్రబాబు శు భాకాంక్షలు తెలిపారు. అసమానమైన అంకితభావం, కరుణతో జీవితాలను రక్షించడానికి చేస్తున్న అవిశ్రాంత ప్రయత్నాలకు తాము వందనం చేస్తున్నామన్నారు. ఈమేరకు ఎక్స్‌లో పోస్టు పెడుతూ.. 'ఆరోగ్యపరమైన సమస్యలతో వచ్చేవారికి మెరుగైన వైద్యం అందించి, స్వస్థత కలిగించేందుకు ప్రతి వైద్యుడు ఎంతో తపిస్తారు. క్లిష్టమైన అనారోగ్య సమస్యలతో ఉన్న రోగులకు సైతం పునర్జన్మ ఇచ్చేందుకు ఆసుపత్రి బల్లపై చిన్నపాటి యుద్ధమే చేస్తారు. వైద్యులు అందిస్తున్న సేవలు అమూల్యమైనవి. ప్రజలకు వైద్యులంటే ఎనలేని గౌరవమర్యాదలుంటాయి' అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

## అనుకూలించని వాతావరణం

### గన్నవరంలో ల్యాండ్ అయిన సీఎం హెలీకాప్టర్

విజయవాడ (చైతన్య రథం): వాతావరణం అనుకూలించక పోవడంతో సీఎం చంద్రబాబు ప్రయాణిస్తున్న హెలికాప్టర్ గన్నవరం ఎయిర్ పోర్టులో ల్యాండ్ అయ్యింది. గన్నవరంనుంచి ప్రత్యేక విమానంలో చంద్రబాబు రాజమహేంద్రవరం వెళ్లి, అక్కడి నుంచి కొవ్వూరు చేరుకున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పింఛన్ల పంపిణీ, ప్రజావేదిక కార్యక్రమం నిర్వహించేందుకు తాళ్లపూడి మండలం మలకపల్లి గ్రామంలో పర్యటించడం తెలిసిందే.

# మత్స్యకారుల ప్రయోజనాలకు ప్రభుత్వం ప్రాధాన్యత

- టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా స్పష్టీకరణ
- యారాడలో జెట్టి, బ్రేక్‌వాటర్ ప్రాజెక్టుపై సమీక్ష



విశాఖపట్నం (చైతన్యరథం): మత్స్యకారుల ప్రయోజనాల పరిరక్షణకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక శాసనసభ సభ్యులు పల్లా శ్రీనివాసరావు స్పష్టం చేశారు. గాజువాక నియోజకవర్గానికి చెందిన యారాడలో జెట్టి, బ్రేక్‌వాటర్ ప్రాజెక్టుపై కేంద్ర, రాష్ట్ర ఫిషరీస్ శాఖల సమీక్ష సమావేశం మంగళవారం జరిగింది. ఈ సమావేశంలో పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ జెట్టి, బ్రేక్‌వాటర్ ప్రాజెక్టు ఏర్పాటు అవసరాలపై సీసీఐఈఎఫ్ బృందం పర్యటించి అధ్యయనం చేసివదన్నారు. మత్స్యకారుల జీవనోపాధి నిలబడేందుకు, సముద్రంలో సురక్షిత వాతావరణం ఏర్పడేందుకు ఈ ప్రాజెక్ట్ అత్యవసరమని పల్లా స్పష్టం చేశారు. 2004 నుంచి ఎన్ని ప్రభుత్వాలు వచ్చినా ఈ ప్రాజెక్ట్ కేవలం మాటలకే పరిమితమైందని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాతే ప్రాజెక్ట్‌పై లోతైన అధ్యయనం ప్రారంభమైందని ఆయన గుర్తుచేశారు. గంగవరం పోర్టు నిర్మాణం వల్ల కోస్టల్ మెరైన్ ఎకో సిస్టం తీవ్రంగా దెబ్బతిందని, దీని కారణంగా మత్స్యకారులకు పెద్ద ఎత్తున నష్టం వాటిల్లిందని పల్లా శ్రీనివాసరావు పేర్కొన్నారు. స్థానికులకు జరిగిన నష్టానికి పూర్తిగా బాధ్యత వహించాల్సిన బాధ్యత పోర్టు యాజమాన్యం అదానీ గ్రూప్‌పై ఉందన్నారు. ఈ విషయంలో అదానీ యాజమాన్యంపై ప్రభుత్వం తరఫున అవసరమైన దౌత్యం, ఒత్తిడి తీసుకువచ్చి మత్స్యకారులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం మత్స్యకారుల హక్కులను రక్షించేందుకు పూర్తి స్థాయిలో కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో కేంద్ర, రాష్ట్ర మత్స్యశాఖల అధికారుల బృందం డిప్యూటీ డైరెక్టర్ సీసీఐఈఎఫ్ ఎమ్.డి. బెల్లియప్ప, అసిస్టెంట్ డైరెక్టర్ గోపాల కృష్ణ, సీసీఐఈఎఫ్ అధికారులు ఎస్.దినేశ్ కుమార్, విశాఖపట్నం ఎఫ్‌డీఓ ఆషాజ్యోతి పాల్గొన్నారు. డిప్యూటీ మేయర్, స్థాక కార్పొరేటర్ దల్లి గోవింద్, వార్డు ఇన్‌చార్జి కొవిరి హరికృష్ణ, పార్టీ నాయకులు పొలిరాజు, టీడీపీ నాయకులు, యారాడకు చెందిన స్థానిక మత్స్యకారులు పాల్గొన్నారు.

# రేపటి ప్రపంచ పర్యాటక విడిది ఏపీ

భవిష్యత్ పర్యాటక చిత్ర పటంలో ఏపీ కొత్త రంగులతో సీఎం చంద్రబాబు సారథ్యంలో కొత్త శోభ సంతరించుకోనున్నది. బుద్ధుడు కాలచక్రాన్ని ప్రబోధించిన సీమ అమరావతి చేరువలో అదే పేరుతో రూపుదిద్దుకుంటున్న ప్రజా రాజధాని విశ్వనగరంగా అభివృద్ధి చెందబోతోంది. అందుకే బౌద్ధ పర్యాటకం ఆంధ్రప్రదేశ్ ప్రగతిపై అనేక ఆశలు కల్పిస్తోంది. ఈ నేపథ్యంలో సీఎం చంద్రబాబు అనేక బృహత్తర కార్యాచరణ ప్రణాళికలు అమలుచేస్తూ.. పర్యాటక రంగాన్ని శరవేగంతో అభివృద్ధి చేయడానికి కంకణబద్ధులయ్యారు. దేశ, విదేశీ పర్యాటకులను పెద్దఎత్తున ఆకర్షించేందుకు, భారీఎత్తున పెట్టుబడులు సమీకరించేందుకు అవిశ్రాంత కృషి చేస్తున్నారు. వృద్ధి రేటులో పర్యాటకాన్ని ముఖ్యమైన వనరుగా మార్చి, రెండంకెల వృద్ధి రేటును సాధించేందుకు, అందివచ్చే అవకాశాలన్నీ సద్వినియోగం చేసుకోవడానికి పాటుపడుతున్నారు. పర్యాటకానికి ప్రభుత్వం ఇస్తోన్న ప్రాధాన్యంవల్ల రాష్ట్రవ్యాప్తంగా మరిన్ని స్టార్ హెూటళ్లు రానున్నాయి. పర్యాటక అవసరాలకు తగినట్టుగా హెూటల్ గదులు పెద్దసంఖ్యలో పెరగబోతున్నాయి. హాస్పిటాలిటీని ముఖ్య ఆదాయ వనరుగా మార్చుకోవాలని, శ్రీలంక తరహా ఆతిథ్య సేవలు రాష్ట్రానికి పరిచయం చేయాలని చంద్రబాబు నిర్ణయించారు. పర్యాటకరంగానికి పారిశ్రామిక హెూదానిస్తూ టూరిజం పాలసీ తెచ్చింది ప్రభుత్వం. దీని ద్వారా పెట్టుబడులు, ఉద్యోగాలు, స్థిరమైన ప్రమోషన్ మొదలైన అవకాశాలు పెరగనున్నాయి. టూరిజం పాలసీ 2024-29 ప్రకారం రూ.25,000 కోట్ల పెట్టుబడులు, 50,000 హెూటల్ గదుల నిర్మాణం లక్ష్యంగా పెట్టుకొన్నది కూటమి ప్రభుత్వం. విశాఖపట్నం, అరకు, రాజమండ్రి, అమరావతి, శ్రీశైలం, గండికోట, తిరుపతి -ముఖ్యమైన టూరిజం హబ్‌లుగా గుర్తించబడి, సదుపాయాల అభివృద్ధి - ఆకర్షణ కేంద్రాలుగా అభివృద్ధి చేయబోతున్నారు. కోనసీమ, పాపికొండలు, పట్టిసీమ, రుషికొండ, కైలాసగిరి, దిండి, మారేడుమిల్లి, లేపాక్షి, అరకు, పులికాట్ సరస్సు, కొల్లేరు సరస్సువంటి అనేక ప్రాంతాలు వున్నాయి. అనేక పుణ్యక్షేత్రాలతో ఆంధ్రప్రదేశ్ ఆధ్యాత్మిక పర్యాటక ధామంగా మారనున్నది.

అఖండ గోదావరి టూరిజం ప్రాజెక్టు రూ.94.44 కోట్లు, రైల్వే బ్రిడ్జ్ రివాంప్‌తో పుష్కర్ ఘాట్ ఏర్పాటు చెయ్యడం ద్వారా 2027నాటికి పూర్తిచేసి 10 నుంచి 35 లక్షలమంది పర్యాటకులను ఆకర్షించడం, స్వదేశ్ దర్శన్ (ఎస్ఏసీఐ, సీబీడీడీ) నిధుల ద్వారా గండికోట, గోదావరి కారిడార్, పురాతన గుహల అభివృద్ధి, ఆలయ మరియు నదుల కారిడార్లు రూపొందించబడనున్నాయి. అమరావతిలో రూ.145 కోట్లు పెట్టి ఫోర్ స్టార్ హెూటల్, పోలవరం సమీపంలో రూ.255 కోట్లు పెట్టి ఫైవ్ స్టార్ రిసార్ట్ ఆమోదం, రాష్ట్రవ్యాప్తంగా 500 హెూమ్‌స్టేలను గుర్తించి ఆగస్టు 2025నాటికి అప్ గ్రేడ్ చేయాలని ప్రణాళిక. తిరుపతి సమీపంలోని 600 హెూమ్‌స్టేలకు హాస్పిటాలిటీ శిక్షణ అందజేయనున్నారు. విశాఖలో బోగాపురం గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయం డిసెంబర్ 2025లో పూర్తి కానున్నది. రూ.469 కోట్లు మొత్తం టూరిజం, యువత, సంస్కృతి విభాగాలకు కేటాయింపులు. ఇందులో ట్రావెల్, ఇన్ఫ్రా, హాస్పిటాలిటీ, సంస్కృతి పరిరక్షణ 2025-26లో 37 టూరిజం ఈవెంట్లు, 2 అంతర్జాతీయ, 12 మెగా ఈవెంట్లు ఏర్పాటు ఆంధ్రప్రదేశ్ బ్రాండ్ ఇమేజ్ కోసం రోడ్ మ్యాప్ రూపకల్పన జరిగింది. పర్యాటక రంగంలో రూ.2 లక్షల కోట్ల పెట్టుబడులు లక్ష్యంగా టూరిజం కాన్‌క్లేవ్ నిర్వహించారు. ఇప్పటికే రాష్ట్రంలోని పలు పర్యాటక ప్రాజెక్టులకు పారిశ్రామిక హెూదాను కల్పించడం జరిగింది. ఈ కాన్‌క్లేవ్ వేదికగా జీఎఫ్ఎస్టీ టూరిజం కాన్‌క్లేవ్‌లో భాగంగా వివిధ పర్యాటక 82 ప్రాజెక్టులకు సంబంధించి రూ.10,329 కోట్ల విలువైన ప్రాజెక్టులను పర్యాటక అభివృద్ధి సంస్థతో ఆయా సంస్థలు సీఎం చంద్రబాబు సమక్షంలో ఒప్పందాలు చేసుకున్నాయి.

శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం నుంచి నెల్లూరు జిల్లా తడ వరకు 974 కిలోమీటర్ల పొడవునా నవ్యాంధ్ర వెండి పరికిణీ అంచులా మెరిసే ఆంధ్రా సముద్ర తీరం- దేశంలో గుజరాత్ తర్వాత అతి పెద్దది. ఆ సుందర సముద్ర తీరమే పర్యాటక రంగంలో ఆంధ్రప్రదేశ్ సుస్థిర ప్రగతికి రేపటి విడిది కానున్నది. రాష్ట్ర స్థూల జాతీయోత్పత్తి జీఎస్డీపీటి 7 శాతం మాత్రమే వున్న పర్యాటక రంగం అభివృద్ధిని 20శాతానికి పెంచాలని రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయంగా పెట్టుకుంది. పెట్టుబడుల సహకారంతో మౌలిక సదుపాయాలను కల్పించి టూరిజం హబ్‌గా రాష్ట్రాన్ని నిలపాలని ప్రభుత్వం నిర్ణయించింది. ల్యాండ్ కన్వర్షన్ ఛార్జీల మినహాయింపు, సర్వీస్ టాక్స్ మినహాయింపువంటి ఆకర్షణలెన్నో టూరిజం కొత్త పాలసీలో వున్నాయి. పర్యాటకం పేరెత్తితే మలబారు తీరాల కేరళ అనో, పడమటి కనుమల స్వర్గధామం గోవా అనో అనేస్తారు. కానీ, మన ఆంధ్రప్రదేశ్ ఆ రెండిటి మేలు కలయిక. కేరళలోవున్న బ్యాక్ వాటర్, గ్రీనరీ మనకీ వున్నాయి. గోవాలోవున్న బీచ్ అందాలు మనకూ వున్నాయి. గత ఐదేళ్లలో ఈ రంగం తీవ్రంగా నిర్లక్ష్యానికి గురయ్యింది. మరో 20 ఏళ్లలో ప్రపంచ పర్యాటక విడిదిగా ఆంధ్రప్రదేశ్ నిలవనున్నది. ప్రభుత్వం రూ.10,329 కోట్ల విలువైన ఎంవోయూలు చేసుకోవడం చారిత్రాత్మకం. ఇది టూరిస్టు ప్రమోషనో, ఇండస్ట్రీస్ ప్రమోషనో అర్థం కానంత అద్భుతంగా ఇవాళ ఎంవోయూలు జరిగాయి.

గతంలో కమ్యూనిజం, సోషలిజం, క్యాపిటలిజం కంటే టూరిజానికే భవిష్యత్తు ఉందని చంద్రబాబు చెప్పిన మాట నేడు నిజం కానున్నది. ఇక భవిష్యత్తు అంతా పర్యాటక రంగానిదే. ఈ రంగం ద్వారా పెద్దఎత్తున ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నారు. ఐటీ ఉత్పత్తి పరిశ్రమలు, వ్యవసాయంకంటే పర్యాటక రంగం ఎక్కువ మందికి ఉద్యోగాలు కల్పిస్తుంది. పర్యాటక ప్రాజెక్టులకు విద్యుత్ సబ్సిడీలు, ఇతర ప్రోత్సాహకాలు అందించనున్నది ప్రభుత్వం. హెూటల్ టూరిజంలో పెట్టుబడులు పెట్టేందుకు ఇప్పటికే కొన్ని కంపెనీలు ముందుకొస్తున్నాయి. టూరిజంలో ఏపీ దేశానికి మోడల్‌గా నిలవనుంది. ఐటీ తర్వాత దీన్ని పర్యాటక రంగాన్ని ప్రాధాన్యరంగంగా తీసుకున్నారు సీఎం చంద్రబాబు. 2047నాటికి బెస్ట్ డెస్టినేషన్ స్టేట్‌గా తయారు కావాలన్నదే ఆయన లక్ష్యం. సర్వీస్ సెక్టారులోనే మ్యాగ్జిమమ్ ఎకానమీ, మ్యాగ్జిమమ్ ఎంప్లాయిమెంట్, మ్యాగ్జిమమ్ వెల్త్ వస్తాయి. అంతర్జాతీయ ప్రమాణాలతో టూరిజంలో ఏపీని అగ్రగామిగా నిలపాలని, గ్రీన్ అండ్ ల్యాండ్ స్కేపింగ్ కార్పొరేషన్ ఏర్పాటు చేస్తున్నారు. బెస్టు ఆర్కిటెక్ట్స్ ఎక్కడున్నా తీసుకొచ్చి మన నగరాల్ని, ఊళ్లని స్మార్ట్ ఊళ్లుగా మార్చనున్నారు. సుందరమైన లంకభూములు వున్నాయి. సముద్ర తీరంలాంటి సుందరమైన ప్రదేశం ఎక్కడా లేదు. సుదీర్ఘమైన కోస్తాతీరం మనకే సొంతం. ప్రజలు ప్రశాంతమైన జీవనాన్ని ఇష్టపడతారు. ఈస్ట్ ఆసియాకు ఇది ముఖద్వారం. డీప్ వాటర్ -మనకు అదనపు ఆకర్షణ. పర్యాటక రంగం ఆర్థికాభివృద్ధికి ఇరుసు. పర్యాటక రంగం రాష్ట్రానికి ఒక విజన్‌గా మారుతుంది. పర్యాటకరంగం వల్ల ఎన్నో సానుకూల అంశాలున్నాయి. టూరిజం రంగంలో లక్షలమందికి ఉద్యోగాలు కల్పించేందుకు రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ద్వారా యువతకు నైపుణ్యం కల్పించాలని నిర్ణయించారు. విశాఖ, తిరుపతి, అమరావతి, రాజమండ్రి, అనంతపురంలో టూరిజం హబ్‌లు ఏర్పాటు చేయనున్నారు. యోగాతో ప్రజల్ని ప్రభావితం చేసినట్టే ఏపీ పర్యాటకాన్ని, ఏపీ బ్రాండ్‌ను ప్రమోట్ చేసేందుకు ప్రముఖ యోగా గురువు రాందేవ్ బాబాను సలహాదారుగా నియమించారు. ప్రభుత్వం పర్యాటక రంగానికి అత్యంత ప్రాధ్యాన్యత ఇస్తూ కార్యాచరణ ప్రణాళికతో ముందుకు సాగుతుంది. ఐదేళ్లలో ఏపీ.. దేశంలోనే ప్రధాన పర్యాటక హబ్‌గా రూపాంతరం చెందబోతుంది.

- నీరుకొండ ప్రసాద్

## సుపరిపాలనకు తొలి అడుగులో భాగంగా..

# నేటి నుంచి ఇంటింటి ప్రచారం

- ఏడాదిలో చేసిన మంచిని ప్రజలకు వివరించాలి
- రాబోయే రోజుల్లో ఏం చేయబోతున్నామో కూడా చెప్పాలి
- ప్రజాప్రతినిధులు, నేతలు, శ్రేణులు ఉత్సాహంగా కదలాలి
- మాజీ ఎమ్మెల్సీ పర్చూరి అశోక్‌బాబు పిలుపు

అమరావతి (చైతన్యరథం): గత పాలకులు బటన్ నొక్కుడు మోసాలతో అందరినీ మోసం చేసి, విధ్వంసం.. అప్పులతో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని మాజీ ఎమ్మెల్సీ పర్చూరి అశోక్‌బాబు విమర్శించారు. ఆ విధ్వంసం నుండి కోలుకోవడానికి సంవత్సర కాలం పట్టిందని, వైసీపీ పాలనలో అధోగతి పాలయిన రాష్ట్రాన్ని గాడిలో పెడుతూనే ప్రజలకు ఇచ్చిన హామీలను సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ఒక్కొక్కటిగా నెరవేరుస్తోందన్నారు. సుపరిపాలనకు తొలి అడుగులో భాగంగా బుధవారం నుండి పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వం చేసిన మంచిని వివరించాలన్నారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో అశోక్ బాబు మాట్లాడుతూ..జగన్ రెడ్డి ఇస్తానన్న పింఛన్ ఇవ్వకుండా అవ్వతాతలను మోసం చేస్తే..గత ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీ మేరకు మేము చెప్పినట్లే పింఛన్ పెంచి ఇస్తున్నామన్నారు. మహిళలకు ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నాం. ఇప్పటికే పిల్లలందరికీ తల్లికి వందనం పథకం అమలు వేశాం. ఆగస్టు 15 నుండి మహిళలకు ఉచిత బస్ ప్రయాణం అమలు చేయబోతున్నాం. అన్నదాతకు అండగా కేంద్రం ఇచ్చే నగదుకు మరో 14 వేలు కలిపి రూ.20 వేలు రైతుల ఖాతాలో జమ చేయబోతున్నాం. నిరుద్యోగభృతి ఇవ్వబోతున్నాం. అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేసేందుకు ప్రతి జిల్లాలో కంపెనీలు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటున్నాం. ప్రజల సంతృప్తి అనేది ప్రధానమైన అంశం. నాయకులు, క్యాడర్ అంతా ప్రతి గడప వద్దకు వెళ్లాలి. దాని వల్లనే ప్రజలకు నాయకులు దగ్గరైయ్యే అవకాశం ఉంది. ప్రజా నాయకులుగా మారి ప్రజల గుండెల్లో ముద్ర వేసుకునే పరిస్థితి ఉంటుందని అశోక్‌బాబు అన్నారు.

**ఇంటింటికీ వెళ్లి చేసిన మంచి వివరించాలి**

గత పాలకులు ఆర్థిక విధ్వంసం సృష్టించినా.. ఇచ్చిన హామీలు అమలు చేయడంలో ఎక్కడా కూడా రాజీ లేకుండా ప్రభుత్వం ముందుకు వెళుతోంది. గత పాలకులు పది లక్షల కోట్ల రూపాయలకు పైగా అప్పులు చేశారు. నేడు ఆ అప్పులకు వడ్డీలు కట్టలేని పరిస్థితి నెలకొంది. నాడు అమ్మఒడి పేరుతో జగన్ రెడ్డి తల్లులను, బిడ్డలను మోసం చేస్తే.. నేడు ఎంత మంది బిడ్డలు ఉంటే అంతమందికి దాదాపు 63 లక్షల విద్యార్థులకు రూ. 13 వేల కోట్లు వారి ఖాతాల్లో జమ చేశాం. బూత్ కమిటీల నుండి



కుటుంబ సాధికార మెంబర్లు, పంచాయతీ, మండల ప్రెసిడెంట్ల వరకూ అందరూ వారి వారి ప్రాంతాల్లో ప్రతి ఇంటికి కరపత్రం తీసుకెళ్లి టీడీపీ ఏం చేసింది.. రానున్న రోజుల్లో ఏం చేయబోతున్నామో స్పష్టంగా తెలియజేయాలని అశోక్‌బాబు సూచించారు.

**విద్య, వైద్యానికి ప్రాధాన్యత**

చంద్రబాబు పాలనను చూసి పెద్దపెద్ద కంపెనీలు రాష్ట్రానికి రావడానికి సమ్మతిస్తున్నాయి. 20 లక్షల ఉద్యోగాల కల్పనే ధ్యేయంగా ప్రభుత్వం ముందుకు వెళుతోంది. ఎన్నికలకు ముందు చెప్పినట్లుగానే మెగా డీఎస్సీ నిర్వహించాం. జులైలోనే స్కూల్స్‌లో కొత్త టీచర్లను తీసుకు వస్తాం. ప్రభుత్వం విద్యకు, వైద్యానికి ప్రాధాన్యత ఇస్తోంది. గత ప్రభుత్వ విధానాలతో గ్రామాల్లో పిల్లలు విద్యకు దూరం అయిన పరిస్థితి. నేడు తొమ్మిది రకాల స్కూల్స్‌తో అందరికీ విద్య అందుబాటులో ఉండేలా చూటడంతో పాటు.. మధ్యాహ్న భోజనంలో సన్నబియ్యం, స్కూల్ బ్యాగ్స్, పుస్తకాలు ఇచ్చి విద్యకు పెద్ద పీట వేస్తున్నాం. గత ప్రభుత్వం ప్రతి దాంట్లో బకాయిలు పెట్టింది. ఉద్యోగులకు, ధాన్యం కొనుగోళ్లలో, చివరికి స్కూల్ పిల్లల చిక్కీలకు కూడా బకాయిలు చెల్లించలేదు. ఆ బాకీలు చెల్లించుకుంటూ సంక్షేమ పథకాలకు ఆర్థిక వనరులు సమకూర్చుకుంటూ కూటమి ప్రభుత్వం ముందుకు వెళుతోందని అశోక్‌బాబు తెలిపారు.

**ప్రజల సంతృప్తే ముఖ్యం**

కేంద్ర ప్రభుత్వం కూడా అన్ని విషయాల్లో ఏపీకి అండగా ఉంటోంది. అటు రాజధాని అమరావతి, రైల్వే జోన్, నేషనల్ హైవేలతో పాటు ఎంతవరకు వీలయితే అంతవరకు కేంద్రం మనకు సాయం చేస్తోంది. గత ప్రభుత్వం 85 కేంద్ర ప్రభుత్వ స్కీమ్‌ల డబ్బులు వాడుకొని పనులు చేయలేదు. ఆ పనులు చేయాలంటే కేంద్రానికి కట్టాల్సిన డబ్బులు కట్టి ఎన్‌ఓసీ తెచ్చుకుంటే తప్ప కొత్త పథకం రాదు. గత ప్రభుత్వంలో పెట్టిన దొంగ కేసులతో ఎన్నో కుటుంబాలు నాశనం అయ్యాయి. వారికి భరోసాగా నేడు టీడీపీ నిలుస్తోంది. జగన్ పాలనలో విత్తనాలకు వెళ్లి తొక్కిసలాటలో అనంతపురంలో రైతు చనిపోయాడు. కూటమి పాలనలో ఆ పరిస్థితి లేదు. ప్రజల సంతృప్తే ప్రధానమైన అంశంగా ప్రభుత్వం ముందుకు వెళుతోంది. దీన్ని నాయకులు, కార్యకర్తలు ప్రజల గడప వద్దకు వెళ్లి తెలియజేయాలని అశోక్‌బాబు పిలుపు ఇచ్చారు.

# జగన్ ఐదేళ్ల పాలనలో యువతకు తీరని ద్రోహం



- నేడు అబద్ధాలతో రెచ్చగొట్టే కుట్ర
- వైసీపీ డ్రామాలను యువత గమనించాలి
- కూటమి పాలనలో జరుగుతున్న మేలును చూసి ఓర్వలేక దుష్ప్రచారం
- వైసీపీ వలలో పడితే భవిష్యత్ నాశనం
- కూటమి ప్రభుత్వంలో ఉచితంగా నైపుణ్య శిక్షణ, లక్షల్లో ఉద్యోగావకాశాలు
- SEEDAP చైర్మన్ దీపక్ రెడ్డి స్పష్టీకరణ

అమరావతి (చైతన్యరథం): జగన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో కొత్త కంపెనీలను తీసుకురాకపోగా ఉన్న కంపెనీలను కూడా రాష్ట్రం నుండి తరిమి కొట్టడంతో రాష్ట్రంలో ఉద్యోగాలు దొరక్క దాదాపు 2,400 మంది నిరుద్యోగులు ఆత్మహత్య చేసుకున్నారని, ఉద్యోగాల కోసం పక్క రాష్ట్రాలకు వెళ్లిన పరిస్థితి ఏర్పడిందని రాజుజుణాహ్రా చైర్మన్ దీపక్ రెడ్డి విమర్శించారు. వైసీపీ నేతలు ఐదేళ్లపాటు నిరుద్యోగులను మోసం చేసి నేడు సిగ్గులేకుండా కూటమి ప్రభుత్వంలో యువతకు జరుగుతున్న మేలును చూసి ఓర్వలేక రెచ్చగొట్టే కార్యక్రమాలు చేస్తున్నారని మండిపడ్డారు. వైసీపీ మూకల అబద్దపు ప్రచారాలను నమ్మి యువత రెచ్చిపోతే వారి జీవితాలు నాశనం అవుతాయన్నారు. యువత తమ భవిష్యత్ పై దృష్టి పెట్టడానికి కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా నిలుస్తుందన్నారు. కూటమి ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఎదగాలని పిలుపునిచ్చారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం జరిగిన మీడియా సమావేశంలో దీపక్ రెడ్డి మాట్లాడుతూ కూటమి పాలనలో యువతకు జరుగుతున్న మేలును చూసి ఓర్వ లేక వైసీపీ నాయకులు దుష్ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు. వైసీపీకి ప్రతిపక్ష హోదా కూడా ఇవ్వకపోవడంతో జగన్ రాష్ట్ర ప్రజలపై కక్షగట్టారు. అబద్ధాలతో ప్రజలను మభ్యపెట్టి రెచ్చగొట్టాలని చూస్తున్నారు. ఏటా జాబ్ క్యాలెండర్ తీసుకు వస్తానని చెప్పిన వైసీపీ ప్రభుత్వం.. దానిని విస్మరించి నిరుద్యోగ యువతను నిలువునా ముంచింది. జగన్ పాలనలో లక్షా 80వేల కోట్ల పెట్టుబడులు రాష్ట్రాన్ని వీడిపోయాయి. జగన్ రెడ్డి ఆర్థిక ఉగ్రవాదని వెళ్లిపోయిన కంపెనీలే చెప్పాయి. సాఫ్ట్ వేర్ కంపెనీలు, హార్డ్ వేర్ కంపెనీలను తరిమేశాడు. చివరకు అండర్వేర్ కంపెనీని కూడా తరిమేశాడు. కేంద్ర ప్రభుత్వం చెప్పినా వినకుండా పవర్ కంపెనీల అగ్రిమెంట్ రద్దు చేసి.. విద్యుత్ వాడుకోకుండానే దాదాపు రూ.12,250 కోట్లు ఆ సంస్థలకు చెల్లించిన పరిస్థితి తెచ్చారు. పోలవరం పనులు నిలిచిపోవడంతో దాదాపు రూ. 2 లక్షల కోట్లు నష్టపోయాం. ఈ మొత్తం ఐదేళ్లలో జగన్ డీబీటీలో ఇచ్చిన దానికి సమానం అని దీపక్‌రెడ్డి వివరించారు.

కూటమి ప్రభుత్వం వచ్చాక దాదాపు రూ.9 లక్షల కోట్ల పెట్టుబడులపై కంపెనీలతో ఒప్పందాలు చేసుకుంది. కొన్ని కంపెనీలు పనులు మొదలెట్టాయి. ఉద్యోగాలు కల్పిస్తున్నాయి. డీఎస్సీ ద్వారా 16,346 పోస్టులు ప్రభుత్వం భర్తీ చేస్తోంది. 6,100 పోలీసు నియామకాలు చేస్తున్నాం. సీడ్ యాప్, స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ద్వారా ఇప్పటి వరకు 82,736 ఉద్యోగాలు కల్పించాం. ఈ రెండు సంస్థల ద్వారా 30 వేలకు పైగా విద్యార్థులు నైపుణ్య శిక్షణ పొందుతున్నారు. మరో రెండు నెలల్లో వారికి కూడా ఉద్యోగాలు కల్పిస్తాం. ఆప్కాస్, ఏపీఎస్‌డీపీఎస్, ఐ అండ్ పీఆర్ ద్వారా 2,200 మందికి ఉద్యోగాలు కల్పించాం. ఇవి కేవలం ప్రభుత్వం ద్వారా కల్పించిన ఉద్యోగాలు మాత్రమే.. ప్రైవేట్ వాటి గురించి చెప్పలేదు. 2లక్షల మంది యువతను విదేశాలకు పంపించేందుకు ఇన్ఫోసిస్‌తో కూడా ఒప్పందం చేసుకున్నాం. యువతలో నైపుణ్యం పెంచేందుకు 2024-2025 సంవత్సరానికి రూ. 1,210 కోట్లు ప్రభుత్వం కేటాయించింది. అనేక కంపెనీలతో మాట్లాడి.. వారికి అవసరమైన విధంగా యువతకు శిక్షణ ఇస్తున్నామని దీపక్‌రెడ్డి తెలిపారు.

***వైసీపీ హయాంలో అందరికీ మోసమే***

నాడు ప్రత్యేక హోదా తీసుకొస్తామని చెప్పి.. ప్రత్యేక హోదా గురించి మాట్లాడకుండా యువతను మోసం చేసిన వ్యక్తి జగన్ రెడ్డి. విదేశీ విద్యకు అంబేద్కర్ పేరును తొలగించి జగన్ పేరును పెట్టుకొని ఆ పథకాన్ని నిర్వీర్యం చేశారు. గ్రూప్ 2 నోటిఫికేషన్ ఇస్తామని చెప్పి ఇవ్వకుండా మోసం చేశారు. రూ.4,271 కోట్లు ఫీజు రియింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించకుండా విద్యార్థులను మోసం చేశారు. వాలంటీర్లను నమ్మించి మోసం చేశారు. 6,508 కానిస్టేబుల్ ఉద్యోగాలు ఇస్తానని ఇవ్వకుండా మోసం చేసింది కూడా జగన్ రెడ్డే. అలాగే. గతంలో 6 లక్షల మందికి టీడీపీ ఇచ్చిన యువనేస్తంను వైసీపీ ఎగ్గొట్టి మోసం చేసింది వాస్తవం కాదా? జగన్ రెడ్డి విధ్వంస పాలన వల్ల దాదాపు పది లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు వెనక్కి వెళ్లాయి. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో గ్రోత్ రేట్.. వైసీపీ హయాంలో గ్రోత్ రేట్ చూస్తే ఇది అర్థమవుతుంది. దాదాపు 20 శాతం గ్రోత్ రేట్ తగ్గిపోయిందని దీపక్‌రెడ్డి చెప్పారు.

***విద్యార్థుల జీవితాలతో ఆడుకున్న జగన్ రెడ్డి***

జగన్ రెడ్డి తుగ్లక్ పాలన కారణంగానే రాష్ట్రం నష్టపోయింది. భారత దేశంలోనే ఎక్కువ మంది నిరుద్యోగులు ఆత్మహత్యలు చేసుకున్న రాష్ట్రంగా నిలిచింది.. దీనికి సూటిగా జగన్ రెడ్డి సమాధానం చెప్పగలడా? ఏపీపీఎస్సీని కూడా నిర్వీర్యం చేసి అనర్హులకు ఉద్యోగాలు ఇచ్చి .. నిజంగా కష్టపడిన పిల్లలతో ఆడుకున్నారు. విదేశీ విద్య పథకాన్ని మధ్యలో ఆపేసి విదేశాల్లో చదువుకుంటున్న విద్యార్థుల జీవితాలతో జగన్ రెడ్డి ఆడుకున్నాడు. రాష్ట్రాన్ని గంజాయి, మద్యం, డ్రగ్స్‌కు అడ్డాగా మార్చాడు. నిరుద్యోగులను నమ్మించి నిలువునా మోసం చేశాడు. నాడు చేయాల్సింది అంతా చేసి నేడు యువతను రెచ్చగొట్టే కార్యక్రమాలు చేయడం సిగ్గుచేటని దీపక్‌రెడ్డి మండిపడ్డారు.

***యువత కోసం నైపుణ్యం పోర్టల్***

యువతకోసం లైఫ్ లాంగ్ లెర్నింగ్ మోడల్, నేషనల్ క్రెడిట్ ఫ్రేమ్ వర్క్‌ను తీసుకురాబోతున్నాం. దాదాపు 2,289 జాబ్ రోల్స్‌ను డిజైన్ చేస్తున్నాం. ఫ్లెక్సీబుల్ లెర్నింగ్ కోసం అకాడమిక్ బ్యాంక్ ఆఫ్ క్రెడిట్ విధానం తీసుకువస్తున్నాం. నైపుణ్యాన్ని విద్యతో మిళితం చేయడం ద్వారా యువతకు ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉంది. నైపుణ్యం అనే కొత్త పోర్టల్‌ను ప్రభుత్వం లాంచ్ చేయబోతుంది. దాంతో లెర్నింగ్, స్కిల్లింగ్, జాబ్స్ అన్ని ఒకే పోర్టల్‌లో ఉండేలా ముందుకు వెళ్తున్నాం. నేడు యువత కోసం 100 స్కిల్ సెంటర్లు నడుస్తున్నాయి. ఎంప్లాయిబులిటీ స్కిల్ సెంటర్లు 485 కాలేజీల్లో పనిచేస్తున్నాయి. ఇండస్ట్రీ రిలేటెడ్ సెంటర్లు 55 నడుస్తున్నాయి. స్కిల్ హబ్ సెంటర్లు అనేక కాలేజీల్లో రన్నింగ్‌లో ఉన్నాయి. దాదాపు 4వేలకు పైగా సంస్థలు యువతకు స్కిల్ డెవలప్‌మెంట్ పై పనిచేస్తున్నాయి. 6 లక్షల 90 వేల మంది విద్యార్థులు ఈ ప్రోగ్రామ్స్‌లో నమోదు చేసుకున్నారని దీపక్‌రెడ్డి వివరించారు.

***వైసీపీ మోసాలు తిప్పికొట్టాలి***

పిల్లలు ఇండస్ట్రీలకు వెళ్లి నేర్చుకునేలా.. ఇండస్ట్రీ కొలాబరేషన్ కింద 162 పరిశ్రమలతో ఒప్పందాలు చేసుకున్నాం. కియా, హుండాయ్ లాంటి పెద్ద పెద్ద కంపెనీలతో కొలాబరేషన్ చేసుకున్నాం. వైసీపీ ప్రభుత్వంలో కాలేజీలకు నగదు ఇవ్వకుండా యువతకు దెబ్బతీసింది. నేడు కూటమి ప్రభుత్వం వచ్చాక దీన్ని సరిచేసి ముందుకు వెళ్తున్నాం. నేడు సీఎం చంద్రబాబు మార్గదర్శకంలో సెల్ఫ్ ఎంప్లాయిమెంట్‌ను ప్రోత్సహిస్తున్నాం. వైసీపీ డ్రామాలను యువత గమనించాలి. వైసీపీ నేతల మాటలకు మోసపోతే కేసులు తప్ప ఏమి ఉండదు. కూటమి ప్రభుత్వం రూపాయి ఖర్చు లేకుండా.. నైపుణ్య శిక్షణ ఇస్తోంది. దీనిని సద్వినియోగం చేసుకుని యువత తమ భవిష్యత్‌పై దృష్టిపెట్టాలి. వైసీపీ దుష్ప్రచారాలు తిప్పికొట్టాలని దీపక్‌రెడ్డి హితవు పలికారు.

# ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తున్నాం

- ఆగస్ట్ 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు
- వితంతు పింఛన్ల పంపిణీకి రంగం సిద్ధం
- జగన్ అనే భూతాన్ని వెయ్యి అడుగుల గొయ్యిలో కప్పి బయటకు రాకుండా చేస్తాం
- సీఎం చంద్రబాబు నాయకత్వంలో అభివృద్ధిలో రాష్ట్రం పరుగులు
- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు





టెక్కలి (చైతన్యరథం): రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఏడాదిలోనే ఇచ్చిన హామీలను అమలు చేసిందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. శ్రీకాకుళం జిల్లా టెక్కలి నియోజకవర్గం సంతబోమ్మాళి మండల ఉమిలాడ పంచాయితీ పరిధిలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో మంగళవారం మంత్రి పాల్గొని లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛన్లను పంపిణీ చేశారు. తొలుత పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేపట్టారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ గత ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా రాష్ట్రంలో 2023 నుంచి వితంతు పింఛన్లు నిలిపి వేశారని ఆరోపించారు. దీనికి 'స్పౌజ్ కేటగిరీ'గా నామకరణం చేశామని, వీటి పంపిణీకి రంగం సిద్ధం చేశామని వెల్లడించారు. చదువుకునే ప్రతి విద్యార్థికి 'తల్లికి వందనం' పథకం కింద పిల్లలు ఎంతమంది ఉంటే అంతమందికి అమలు చేసి తల్లుల ఖాతాల్లో నగదు జమ చేశామన్నారు. 'తల్లికి వందనం' పథకం కింద రాష్ట్రంలో 67,27,164 మంది విద్యార్థులకు తల్లుల ఖాతాల్లో రూ. 8745 కోట్లు ప్రభుత్వం జమ చేసిందన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు సమర్ధవంతమైన నాయకత్వంతో 10 లక్షల రూపాయల పెట్టుబడులు రాష్ట్రానికి వచ్చాయని కొనియాడారు. సూపర్ సిక్స్ హామీల్లో ఇప్పటికే పింఛన్ల పెంపు, అన్న క్యాంటీన్, మెగా డీఎస్సీ, దీపం-2 పథకాలు అమలు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదన్నారు. మరో ముఖ్యమైన హామీ మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం అగస్టు 15 నుంచి అమలు చేస్తామన్నారు. ప్రభుత్వానికి రూ. 2,400 కోట్లు ఆర్థిక భారమైనా కూడా ఉచిత బస్సు పథకం అమలు చేసి మహిళలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటామని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు.

### గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పులపాలు చేసింది

వైసీపీ ప్రభుత్వం ఐదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని అప్పులపాలు చేసిందని మంత్రి అచ్చెన్నాయుడు విమర్శించారు. ఆంధ్రప్రదేశ చరిత్రలో ఎన్నడు లేని విధంగా రూ.10 లక్షల కోట్లు అప్పులు చేశారని, అదేవిధంగా చేసిన పనులకు రూ. 1.35 లక్షల రూపాయిలు బకాయిలు పెట్టివెళ్లారన్నారు. పాదయాత్రలో ప్రజలను జగన్ మోసం చేశారన్నారు. అమ్మ ఒడి పథకంలో ఎంత మంది పిల్లలు ఉంటే అంత మందికీ నగదును ఇస్తామని చెప్పి ఒక్కరికి మాత్రమే ఇచ్చి వంచించారని మండిపడ్డారు. ఐదేళ్లలో ఁత్స్యకారుల అభ్యున్నతిని విస్మరించారని, వారికి పరికరాలు ఇవ్వలేదని, చేపల వేట నిషేధం సమయంలో భృతి కింద రూ.10 వేలు తప్పించి మరేమీ ఇవ్వలేదని ఆరోపించారు. పులివెందుల ఎమ్మెల్యే జగన్ రెడ్డికి రాష్ట్రంలో గంజాయి బ్యాచ్‌ల వద్దకు పరామర్శలకు వెళ్లడం, బెట్టింగ్ బ్యాచ్ వ్యక్తుల విగ్రహాలను ఆవిష్కరించడం తప్పా ఇంకేం పని లేదన్నారు. వైసీపీ ప్రభుత్వం తీసుకున్న అనాలోచిత నిర్ణయాలతో రాష్ట్రాన్ని అస్తవ్యస్థం చేశారన్నారు.

గత ప్రభుత్వంలో రాష్ట్రానికి పెట్టుబడులు పెట్టేందుకు ఒక్క పరిశ్రమ కూడా రాలేదని దుయ్యబట్టారు. రాష్ట్రంలో ఉన్న భూతాన్ని వెయ్యి అడుగుల లోతు గొయ్యి తవ్వి అందులో కప్పి బయటకు రాకుండా చేస్తామని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. వైసీపీ పాలనతో రాష్ట్ర వ్యాప్తంగా రహదారుల అభివృద్ధిని విస్మరించారని, గ్రామాల్లో ఒక్క సీసీ రహదారి కూడా చేపట్టలేదని, నేడు సిగ్గు లేకుండా కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి గురించి అవాకులు చవాకులు పేలుతున్నారని మండిపడ్డారు. పరామర్శల పేరుతో నాటకాలు ఆడుతున్నారని, సొంత పార్టీ కార్యకర్త కారు కిందపడి చనిపోతే పరామర్శ చేయకుండా గంజాయి బ్యాచ్ వద్దకు, అవినీతి చేసి జైళ్ళకు వెళ్లిన పలువురుని పరామర్శించడం రాజకీయ నాయకుడి లక్షణమా అని మంత్రి అచ్చెన్నాయుడు ప్రశ్నించారు.

### శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు

ఉమిలాడ గ్రామం పరిధిలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు మంత్రి అచ్చెన్నాయుడు శంకుస్థాపన, ప్రారంభోత్సవం చేశారు. ఉమిలాడ పంచాయతీ పరిధిలో రూ.1.62 లక్షలతో రహదారిని ప్రారంభించారు. అదేవిధంగా అంతర్గత సీసీ రహదారులకు రూ. 56 లక్షల అంచనా వ్యయంతో శంకుస్థాపన చేశారు. రూ.18 లక్షలతో నిర్మించిన సీసీ రహదారిని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ స్వప్నల్ దినకర్ పుండ్కర్, ఆర్డీవో కృష్ణ మూర్తి, పీఎసీఎస్ మాజీ అధ్యక్షుడు కింజరాపు హరివర ప్రసాద్ , తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# జగన్ హయాంలో ముస్లింలకు అన్యాయంపై నోరెత్తలేదే?

- వైసీపీ ఐదేళ్ల పాలనలో ముస్లింలు తీవ్రంగా నష్టపోయారు
- వాటిపై అసదుద్దీన్ ఓవైసీ ఎందుకు ప్రశ్నించరు?
- చంద్రబాబుపై ఆయన వ్యాఖ్యలను ఖండిస్తున్నాం
- ముస్లింల సమస్యలపై కాకుండా రాజకీయాలు చేసేందుకు ఏపీకి వస్తున్నారు
- కర్నూలులో జరిగింది వక్ఫ్ బిల్లు సభ కాదు... వైసీపీ సభ
- టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, ప్రభుత్వ సలహాదారు ఎంఏ షరీఫ్ ధ్వజం



అమరావతి (చైతన్యరథం): జగన్ హయాంలో ముస్లింలకు అడుగడుగునా అన్యాయం జరుగుతుంటే నోరెత్తని ఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ నేడు ఆ వర్గాలకు అన్ని విధాలా అండగా ఉంటున్న సీఎం చంద్రబాబుపై తప్పుడు విమర్శలు చేస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు, టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు ఎంఏ షరీఫ్ తప్పు బట్టారు. మంగళవారం మీడియాతో షరీఫ్ మాట్లా డుతూ ముస్లింల సమస్యలపై కాకుండా రాజకీయాలు చేసేందుకే ఓవైసీ ఏపీకి వస్తున్నారని విమర్శించారు. కర్నూలులో సోమవారం నిర్వహించిన అల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు ఆధ్వర్యంలో జరిగిన వక్ఫ్ చట్ట సవరణ వ్యతిరేక సభలో అసదుద్దీన్ ఓవైసీ మాట్లాడారు. అంతకుముందు ఆదోనిలో కూడా మాట్లాడారు. ముస్లిం సమస్యల మీద మాట్లాడేందుకు వచ్చిన ఆయనను అహ్వానిస్తున్నాం. అందులో మాకు ఏం అభ్యంతరం లేదు. కానీ 2019-24 మధ్య కాలంలో జగన్ రెడ్డి హయాంలో రాష్ట్రంలో ముస్లింల మీద లెక్కలేనన్ని అత్యాచారాలు, హత్యలు, దాడులు జరిగాయి. ఊళ్ల నుంచి వెలివేశారు. అలాంటి అనేక హింసాత్మక సంఘటనలు జరిగినప్పుడు అసదుద్దీన్ ఓవైసీ ఏమైపోయాడు. వీటిపై ఏనాడూ స్పందించిన పాపానపోలేదు. ముస్లిం సమస్యలపై పార్టీలకు అతీ తంగా మాట్లాడేందుకు ఓవైసీ ఎందుకు ముందుకు రావటం లేదు. వక్ఫ్ చట్టానికి వ్యతిరేకంగా కర్నూలులో సభ జరిగితే వక్ఫ్‌కు సంబంధించిన అంశాల మీద మాట్లాడకుండా రాజకీయ అంశాల మీద ఓవైసీ మాట్లాడడటంలో ఆంతర్యమేమిటి. తెలుగుదేశం పార్టీకి ఓటు వేయొద్దని.. జగన్ రెడ్డిని గెలిపించాలని, స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి గుణపాఠం చెప్పాలంటూ దానిని రాజకీయ సభగా, ప్రత్యేకించి వైసీపీ సభగా ఓవైసీ మార్చినట్లు ప్రజలు భావిస్తున్నారు. కేవలం 7 శాసనసభ స్థానాలు, 1 ఎంపీ స్థానానికి అది కూడా పాతబస్తీలో మాత్రమే ఓవైసీ పార్టీ పోటీ చేస్తుంటుంది. ఏపీలో,తెలంగాణలో పాతబస్తీ కాకుండా వేరే ప్రాంతాల్లో పోటీ చేసే పరిస్థితి లేదు. మీకు అనుకూలంగా ఉన్న పార్టీలకు సంబంధించిన ముస్లిం ఓట్లు చీలిపోకుండా, ఆ పార్టీలకు లాభం చేకూర్చాలనే ఉద్దేశ్యంతోనే ఏపీ,తెలంగాణలలో పోటీచేయటం లేదనే విషయం అందరికీ తెలుసునని షరీఫ్ దుయ్యబట్టారు.

### ఎవరి కోసం ఉత్తరాదిలో పోటీ చేస్తున్నారు

అదే ఉత్తర భారతదేశంలో ముస్లింల ఓట్లు చీల్చేందుకు మీకు బలం లేకపోయినా, గెలిచే అవకాశం లేకపోయినా అక్కడ జరిగే ఎన్నికల్లో పోటీ చేయటంలో ఓవైసీ ఉద్దేశమేమిటి? ముస్లింల ఓట్లను చీల్చి తనకు అనుకూలంగా ఉండే పార్టీలకు లాభం చేకూరుస్తున్నారనే విషయం ప్రజలందరికీ తెలుసు. పైకి మీరు మాట్లాడే మాటలకు.. లోపాయికారీగా మీరు చేసే వ్యవహారాలకు పొంతన ఉండదు. మరి ముఖ్యంగా ఉత్తర భారతదేశంలో జరిగే ఎన్నికల్లో మీరు పోషిస్తున్న పాత్ర ముస్లిం సమాజానికి మేలు చేసేదా.. కీడు చేసేదా.. అనే విషయాన్ని ముస్లిం ప్రజలు అర్థం చేసుకుంటున్నారు. సమస్యలపై పోరాడేటప్పుడు పార్లమెంట్‌లో బ్రహ్మాండంగా మాట్లాడుతున్నారు. కానీ బయట ఎన్నికల రాజకీయాల్లో మాత్రం ఓవైసీ ఎవరి ప్రయోజనాల కోసం పనిచేస్తున్నారో అందరికీ స్పష్టంగానే తెలుస్తోందని షరీఫ్ ధ్వజమెత్తారు.

### సీఎం చంద్రబాబు వల్లే వక్ఫ్ చట్టంలో సవరణలు

ముస్లింలను తెలుగుదేశం పార్టీ నుంచి బయటకు రమ్మంటారు.. ఎందుకు రావాలి. 30 - 40 ఏళ్లుగా తెలుగుదేశం పార్టీలో ఉన్నాం. ఈనాడు ముస్లింల హక్కుల కోసం.. ముస్లింల సమస్యలను పరిష్కరించడం కోసం ముస్లిం నాయకులు తెలుగుదేశం పార్టీలో ప్రయత్నం చేస్తున్నారు. మీరు ఎన్ని మాటలు మాట్లాడినప్పటికీ 35-40 శాతం ముస్లిం ఓటర్ల మద్దతు ఈ రోజు తెలుగుదేశం పార్టీకి ఉంది. అందుకనే వక్ఫ్ సవరణ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం తీసుకోస్తే దానిపై వ్యతిరేకత వ్యక్తం చేశాం. నిరసనలు చేశాం. ఈ చట్టం సరైనది కాదు, ఇది ముస్లింల మనోభవాలను దెబ్బ తీసే చట్టం అని అధినాయకత్వానికి తెలియజేశాం. ముస్లిం మత పెద్దలు, మేధావులతో రెండు, మూడు సార్లు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు సమాలోచనలు జరిపి వారి అభిప్రాయాలను తెలుసుకుని వక్ఫ్ సవరణ చట్టంలో సవరణలు ప్రతిపాదించి అవి ఆమోదం పొందేలా కేంద్రంతో మాట్లాడి ఒప్పించారు. వక్ఫ్ చట్టాల్లో మూడు ముఖ్యమైన సవరణలను ముఖ్యమంత్రి చంద్రబాబు సాధించగలిగారు. ఏపీలో వక్ఫ్ అస్తులను పరిరక్షించేందుకు తెలుగుదేశం ప్రభుత్వం కట్టుబడి ఉంది. ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న వక్ఫ్ ఆస్తులు, మసీదుల ఆస్తులు, ఈద్గా స్థలాల పరిరక్షణకి కూటమి ప్రభుత్వం బాధ్యత తీసుకుంటుంది. గతంలో ఉన్న వక్ఫ్ అస్తులను పరిరక్షించడమే కాకుండా..కొత్త చట్టంలో ఉన్న ఇబ్బందులను కూడా ప్రభుత్వ పరంగా దూరం చేసి ఆ ఆస్తులు యథాతథంగా ముస్లిం సంస్థలకే దక్కేలా ప్రభుత్వం గట్టిగా కృషి చేస్తోంది. రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా పరుగులు పెట్టించాలనే ధ్యేయంతో ప్రభుత్వం పనిచేస్తోంది. తెలుగుదేశం పార్టీని రాజకీయంగా దెబ్బతీసేలా ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ మాట్లాడిన తీరును షరీఫ్ తీవ్రంగా ఖండించారు.

# వీఆర్ పాఠశాలకు మహర్దశ

**సమకూరిన సర్వహంగుల సమాహారం - 7న మంత్రి లోకేష్ చేతుల మీదుగా ప్రారంభం**

- అద్భుతంగా తీర్చిదిద్దారు
- మంత్రి నారాయణతో కలిసి పాఠశాలను సందర్శించిన ఎంపీ వేమిరెడ్డి
- ఆర్ఎస్ఆర్ పాఠశాల ఆధునీకరణపై ఎంపీ దృష్టి
- ఆర్థిక స్థితిమంతులు ప్రభుత్వ పాఠశాలలను దత్తత తీసుకోవాలి





నెల్లూరు, (చైతన్యరథం): వీఆర్ పాఠశాలను మంత్రి నారా లోకేష్ ఈనెల 7న ప్రారంభిస్తారని తెస్తున్నారన్నారని నెల్లూరు పార్లమెంట్ సభ్యుడు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి వెల్లడించారు. విద్యావ్యవస్థలో లోకేష్ విప్లవాత్మక మార్పులు తెస్తున్నారన్నారని అన్నారు. మంగళవారం మంత్రి నారాయణతో కలిసి నగరంలోని వీఆర్ పాఠశాలను సందర్శించారు. వీఆర్ పాఠశాలను రాష్ట్ర పురపాలక శాఖమంత్రి పొంగూరు నారాయణ అద్భుతంగా తీర్చిదిద్దారని ప్రశంసించారు. అంతర్జాతీయ ప్రమాణాలతో ప్రారంభానికి సిద్ధమైన పాఠశాలలో వసతులు చాలా బాగున్నాయని అన్నారు. ప్రతి క్లాస్ రూంకు వెళ్లి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. తాను రిషీ వ్యాలీ పాఠశాలలో చదివానని, అంతకంటే గొప్పగా వీఆర్ పాఠశాలను మంత్రి నారాయణ తీర్చిదిద్దారన్నారు. మూతపడ్డ ప్రభుత్వ స్కూల్‌ను ఇంత అద్భుతంగా సిద్ధం చేయటం చిన్న విషయం కాదన్నారు. వీఆర్సీలో 1,050 సీట్లు ఉంటే 5 వేల అప్లికేషన్‌లు వచ్చాయని, అవకాశం రాలేదని ఎవరూ బాధపడొద్దని, వచ్చే ఏడాది తప్పకుండా అవకాశంవస్తుందని అన్నారు. ఇతర ప్రాంతాల్లో ఆర్థికంగా స్థిరపడిన నెల్లూరువాసులు ప్రభుత్వ పాఠశాలల దత్తతకు ముందుకు రావాలని ఎంపీ వేమిరెడ్డి పిలుపునిచ్చారు. జిల్లాలో వీఆర్ పాఠశాల తరహాలో మరికొన్నింటిని తీర్చిదిద్దాలని అన్నారు.

***ఆర్ఎస్ఆర్ పాఠశాలపై దృష్టి***

తాను దత్తత తీసుకుంటున్న ఆర్ఎస్ఆర్ పాఠశాలను నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, మంత్రి నారాయణతో కలిసి సందర్శించారు. స్టోన్‌హౌస్‌పేటలోని ఆర్ఎస్ఆర్ పాఠశాలలో ఏర్పాటు చేయాల్సిన పనుల గురించి తెలుసుకున్నారు. త్వరలోనే అన్ని వసతులు కల్పించేందుకు ప్రణాళిక రూపొందించాలని నిర్ణయించారు. పాఠశాల పరిసర ప్రాంతాల్లో కలియతిరిగి పాఠశాల కొత్త రూపాన్ని తన మస్తిష్కంలో ముద్రించుకున్నారు.

కార్యక్రమంలో కార్పొరేషన్ కమిషనర్ నందన్, డిప్యూటీ మేయర్ పోలుబోయిన రూప్‌కుమార్ యాదవ్, మాజీ మున్సిపల్ ఛైర్‌పర్సన్ తాళ్ళపాక అనూరాధ, టీడీపీ నాయకులు కేతంరెడ్డి వినోద్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ విజేతారెడ్డి, టీడీపీ నగర అధ్యక్షుడు మామిడాల మధు, ఎంఈఓ తిరుపాల్, ప్రిన్సిపాల్ వెంకట్రావు, టీడీపీ ముఖ్యనేతలు పాల్గొన్నారు.

# అల్లర్లు రేపడానికే జగన్ రెడ్డి జైలుయాత్రలు

- ఫ్యాక్షన్ రాజకీయాలు చేస్తామంటే కుదరదు
- పిచ్చి వేషాలు వేస్తే పోలీసులు తాట తీస్తారు
- రప్పా రప్పా కేకలు నెల్లూరులో కుదరవ్
- టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, ఎమ్మెల్యే సోమిరెడ్డి ధ్వజం



నెల్లూరు (చైతన్యరథం): ఎమ్మెల్యేగా, మంత్రిగా దుర్మార్గాలు, పాపాలు చేసి జైల్లో ఉన్న కాకాని గోవర్ధన్ రెడ్డిని పరామర్శించేందుకు రప్పా రప్పా పార్టీ అధ్యక్షుడు జగన్ రెడ్డి నెల్లూరు వస్తున్నారని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ఎద్దేవా చేశారు. నెల్లూరులో మంగళవార ఆయన మీడియాతో మాట్లాడుతూ పల్నాడు జిల్లా రెంటపాళ్లలో బెట్టింగ్ రాయుడు నాగమల్లేశ్వర రావు విగ్రహావిష్కరణకు వెళ్లిన జగన్ ముగ్గురి ప్రాణాలను బలిగొన్నాడని దుయ్యబట్టారు. మూడు కార్లు, 100 మంది జనానికి అనుమతి తీసుకుని 9 గంటల పాటు 80 కిలోమీటర్లు ర్యాలీ చేశాడు. 680 మందికి పైగా పోలీసులతో భద్రత కల్పించినా మూడు ప్రాణాలను బలి తీసుకున్నాడు. జగన్ రెడ్డి కారు కింద దళితుడు సింగయ్య ప్రాణం నలిగిపోతే కనీసం ఆస్పత్రికి తీసుకెళ్లాలనే మానవత్వం కూడా చూపలేదు. తీవ్రంగా గాయపడ్డ సింగయ్యను రోడ్డు పక్కకు ఈడ్చేసి రోడ్ షో చేసుకుంటూ వెళ్లిపోయాడు. గురువారం నెల్లూరులో పాతిక మందితో పరామర్శకు అనుమతి తీసుకున్నారు. మరోవైపు తలసిల రఘురాం వారం రోజులుగా నెల్లూరులోనే మకాం వేసి ప్రతి నియోజకవర్గానికి టార్గెట్లు పెడుతున్నారు. అన్ని నియోజకవర్గాల నుంచి 70 వేల మందిని సమీకరించాలని లక్ష్యాలను విధిస్తున్నారు. ఎంత ఖర్చు అయినా పెట్టండి...రౌడీలను, గంజాయి బ్యాచ్‌ను తీసుకురావాలని నియోజకవర్గ ఇన్‌చార్జిలకు ఆదేశాలు ఇస్తున్నారు. నెల్లూరులో కూడా రౌడీషీటర్లు, గంజాయి బ్యాచ్ తో రప్పా రప్పా ఆడించాలనుకుంటున్నారా. అడ్డంగా దోచుకున్న సొత్తు ఉందని, డబ్బు వెదజల్లి జనాల్ని పోగేసి అమాయకులను చంపుతారా అని సోమిరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.

**పిచ్చివేషాలేస్తే తాట తీస్తాం**

జాతీయ స్థాయిలో ప్రకంపనలు సృష్టిస్తున్న ఏపీ లిక్కర్ స్కామ్ వ్యవహారాలు బయటపడుతుండటంతో జగన్ రెడ్డి వెన్నులో వణుకుపుడుతోంది. లిక్కర్ స్కామ్‌నుంచి జనాల దృష్టి మళ్లించేందుకే డైవర్షన్ పాలిటిక్స్‌తో పిచ్చి మాటలతో పిచ్చి ర్యాలీలు చేస్తున్నాడు. సీఎంగా ఉన్నప్పుడు ఏ రోజూ క్వాంటమ్ వ్యాలీ లాంటి ఆలోచనలు చేయలేదు. రాజధాని అమరావతి, పోలవరంను నిలిపేశాడు. ఇప్పుడు అవన్నీ విజయవంతంగా సాగుతుండటం, ప్రధాని నరేంద్ర మోదీ రెండు సార్లు రాష్ట్రానికి వచ్చి చంద్రబాబు నాయుడి కష్టాన్ని పొగడటాన్ని జగన్ రెడ్డి జీర్ణించుకోలేక పోతున్నాడు. పులివెందుల ఫ్యాక్షన్ రాజకీయాన్ని రాష్ట్రమంతా విస్తరించాలనుకుంటే కుదరదు. రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ఉన్నంత కాలం ఫ్యాక్షన్ రాజకీయాలను సహించబోరు. కడపలోనే ఏం చేయలేని స్థితిలో జగన్ రెడ్డి ఉన్నాడు. మద్యం కేసులో కాకాణి గోవర్ధన్ రెడ్డికి సహ ముద్దాయిగా ఉన్న వ్యక్తి ఐదు రోజుల క్రితం పంటపాళెంలో టీడీపీ నాయకుడు శ్యాంరెడ్డిని పొడిచి చంపబోయాడు. తీవ్రగాయాల పాలైన శ్యాంరెడ్డి చావు అంచుకు వెళ్లివచ్చాడు. డాక్టర్లు గంటల తరబడి శస్త్రచికిత్సలు చేసి కాపాడారు. ఇటువంటి వారిని ఇంకా ప్రోత్సహించేందుకే ప్రశాంతమైన ప్రాంతాల్లో గందరగోళం సృష్టించడానికి వస్తున్నారా. రెంటపాళ్లలో చేసినట్టు ఇక్కడ కూడా రప్పా రప్పా నరుకుతాం అంటే పోలీసులు చూస్తూ ఊరుకోరు..తాటతీస్తారని గుర్తుంచుకోండి. కోవూరు నాయకుడు ప్రసన్న కుమార్‌రెడ్డి సంగతేందో ప్రజలందరికీ తెలుసు. చంద్రబాబు నాయుడితో పాటు ఆయన తండ్రి పేరు ఎత్తే అర్హత కోవూరు నేతకు లేదని గుర్తుంచుకోవాలి. నోరు అదుపులో పెట్టుకుంటే బాగుంటుందని హితవు పలుకుతున్నా. జైలు వద్దకు వెళ్లి గోవర్ధన్ రెడ్డి అందాలను పొగుడుకుని వెళితే మాకెలాంటి అభ్యంతరం లేదు. చీమకు నష్టం జరిగినా ఊరుకోబోమని ఆయన గుర్తుంచుకోవాలి. వైసీపీ నేతలు అతిగా ప్రవర్తిస్తే ప్రభుత్వం చూస్తూ ఊరుకోబోదని సోమిరెడ్డి స్పష్టం చేశారు.

# టీబీ నివారణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి

- సమూలంగా నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి
- ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యం
- మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి



తూర్పునాయుడుపాలెం (చైతన్యరథం): టీబీని నివారించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. మంగళవారం నాడు ప్రకాశం జిల్లా టంగుటూరు మండలం తూర్పు నాయుడుపాలెంలో టి.బి ముక్త్ భారత్ అభియాన్ ర్యాలీలో మంత్రి స్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులతో కలిసి టీబీ నివారణకు ప్రతిజ్ఞ చేశారు. అనంతరం మంత్రి డోలా మాట్లాడుతూ.. టీబీని సమూలంగా నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో టీబీకి ఉచిత పరీక్షలు, మందులు అందుబాటులో ఉన్నాయి. ఎవరికైనా టీబీ లక్షణాలు ఉంటే వెంటనే సమీప ఆసుపత్రికి వెళ్లి పరీక్షలు చేయించుకోవాలి.ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడు లక్ష్యమని, అందుకనుగుణంగా కూటమి ప్రభుత్వ పని చేస్తోందని మంత్రి డోలా స్పష్టం చేశారు.

***ప్రకాశం జిల్లాలో క్యాప్టివ్ ఫిష్ సీడ్ నర్సరీలు***

ప్రకాశం జిల్లాలో క్యాప్టివ్ ఫిష్ సీడ్ నర్సరీలు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను మంత్రి డోలా ఆదేశించారు. మంగళవారం నాడు ప్రకాశం జిల్లా టంగుటూరు మండలం తూర్పు నాయుడుపాలెంలోని క్యాంపు కార్యాలయంలో జిల్లా డ్వామా, మత్స్యశాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి డోలా మాట్లాడుతూ..... ప్రకాశం జిల్లాలో కొత్తగా 59 క్యాప్టివ్ ఫిష్ సీడ్ నర్సరీలు ఏర్పాటుకు ఆదేశాలిచ్చారు. సముద్ర తీరంలోని మత్స్యకారులకు సబ్సిడీపై పడవలు, వలలు అందజేయాలన్నారు. స్వర్ణాంధ్ర విజన్ 2047లో భాగంగా ఆక్వా కల్చర్, మెరైన్ ఇన్ ల్యాండ్ సెక్టార్లల్లో వృద్ధి రేటు పెంచేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా డ్వామా పీడీ, మత్స్యశాఖ జేడీ తదితరులు పాల్గొన్నారు.

చైతన్యరథం

# హామీల అమలుకు కట్టుబడిన ప్రభుత్వం

- ఎన్టీఆర్ భరోసా పింఛన్లతో పేదలకు ఆర్థిక భద్రత
- సామాజిక పింఛన్లకు ఏడాదికి రూ.34 వేల కోట్ల ఖర్చు
- పొగాకు రైతుల కోసం త్వరలో కొరిశపాడులో కొనుగోలు కేంద్రం
- కూటమి ప్రభుత్వం హయాంలో ప్రతీ గ్రామంలో సీసీ రోడ్లు, డ్రైన్ల నిర్మాణం
- ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి



అద్దంకి (చైతన్యరథం): ఎన్టీఆర్ భరోసా పింఛన్లతోనే బడుగు, బలహీన వర్గాలకు ఆర్థిక భద్రత లభిస్తుందని ఇంధనశాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. బాపట్ల జిల్లా అద్దంకి నియోజకవర్గ పరిధిలోని కొరిశపాడు మండలం దైవాలరావూరు గ్రామంలో మంగళవారం నాడు ఇంటింటికీ వెళ్లి ఎన్టీఆర్ సామాజిక పెన్షన్లను మంత్రి గొట్టిపాటి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ పరిధిలో ఆయన పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపన చేశారు. కొరిశపాడు మండల పరిధిలో రూ.50 లక్షలతో నిర్మించిన అంతర్గత సీసీ రోడ్లు, సైడ్ డ్రైన్‌లను ప్రారంభించిన మంత్రి గొట్టిపాటి... అనంతరం జల జీవన్ మిషన్ కింద రూ.86.80 లక్షల నిధులతో చేపట్టబోయే తాగునీటి సరఫరా పథకానికి శంకుస్థాపన చేశారు. మండలంలోని పలు ప్రాంతాల్లో పర్యటించిన ఆయన స్థానికులతో మాట్లాడి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాల అమలు తీరును అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేనిఫెస్టోలో చెప్పిన విధంగా ఒక్కొక్క హామీని అమలు చేస్తూ ప్రభుత్వం ముందుకెళ్తుందని పేర్కొన్నారు. గత ప్రభుత్వ విధానాలతో రాష్ట్ర ఖజానా పై ఆర్థిక భారం పడినా... ఇచ్చిన మాటకు కట్టుబడి కూటమి ప్రభుత్వం సామాజిక పింఛన్లను భారీగా పెంచి అర్హులందరికీ అందిస్తోందని చెప్పారు. అన్న క్యాంటీన్లను తిరిగి ప్రారంభించింది. దీపం పథకం కింద మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు అందిస్తోందని తెలిపారు. తాజాగా ప్రభుత్వం తల్లికి వందనం పథకం కింద ఒంట్లో చదువుకునే పిల్లలు ఎంతమంది ఉంటే అందరికీ రూ.13 వేల చొప్పున తల్లుల ఖాతాల్లో డబ్బును జమచేసిందన్నారు. దాదాపు 63 లక్షల మంది లబ్ధిదారుల పింఛన్ల పంపిణీకి ఏడాదికి సుమారు రూ.34 వేల కోట్లు కూటమి ప్రభుత్వం ఖర్చు చేస్తుందని అన్నారు. అదే విధంగా గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో గుంతలతో శిథిలమైన రోడ్ల దుస్థితి అందరికీ తెలసిందేనన్న గొట్టిపాటి... కొత్త ప్రభుత్వం ఏర్పడిన ఆరు నెలల వ్యవధిలోనే రూ. 860 కోట్ల రూపాయిలతో గ్రామీణ ప్రాంతాల్లోనూ సీసీ రోడ్లు, తారు రోడ్లను కూడా నిర్మించినట్లు చెప్పారు. రైతుల విషయంలోనూ సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం ఆర్థిక భరోసా, మద్దతు ధర వంటి అనేక సానుకూల నిర్ణయాలు తీసుకుందన్నారు. ఇటీవల కాలంలో పొగాకు రైతులు చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నారని వారి సమస్యల నుంచి అధిగమించేందుకు అద్దంకి నియోజకవర్గ పరిధిలోని కొరిశపాడులో త్వరలోనే పొగాకు కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తామని మంత్రి గొట్టిపాటి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కూటమి నేతలతో పాటు అధికారులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ హాజీలకు ఘన స్వాగతం

**- రెండు విమానాల్లో హైదరాబాద్‌కు చేరుకున్న 529 మంది హాజీలు**



హైదరాబాద్ (చైతన్యరథం): పవిత్ర హజ్ యాత్రను విజయవంతంగా పూర్తి చేసుకొని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన 529 మంది హాజీలు రెండు ప్రత్యేక విమానాల్లో హైదరాబాద్‌లోని రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయానికి మంగళవారం తెల్లవారు జామున చేరుకున్నారు. సౌదీ అరేబియాలోని మక్కా నుండి నేరుగా హైదరాబాద్ విమానాశ్రయానికి చేరుకున్న హాజీలకు ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ హాసన్ భాష, మైనార్టీ సలహాదారులు ఎంఏ షరీఫ్, హజ్ కమిటీ ఈఓ, హజ్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఘన స్వాగతం లభించింది.

ఈ సందర్భంగా, హజ్ యాత్రను దిగ్విజయంగా పూర్తి చేసుకున్న హాజీలకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్, మైనారిటీ సంక్షేమ, న్యాయ శాఖ మంత్రి ఎన్‌ఎండీ ఫరూక్, మైనారిటీ కార్పొరేషన్ చైర్మన్ ముస్తాక్ అహ్మద్ శుభాభినందనలు తెలిపారు.

ప్రభుత్వం తరపున హాజీలకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసినట్లు, వారి యాత్ర సుఖవంతంగా సాగేందుకు అన్ని చర్యలు తీసుకున్నట్లు ఈ సందర్భంగా అధికారులు తెలియజేశారు. ఈ స్వాగత కార్యక్రమంలో హజ్ కమిటీ సభ్యులు మహబూబ్ భాష, బాబా ఫక్రుద్దీన్, మన్సూర్ అలీ ఖాన్, మిర్జా ఆబిద్ హుస్సేన్, ఆసిఫ్ వలి, తదితరులు ఉన్నారు. హాజీలకు టిఫిన్ బాక్సులు అందించి వారి అనుభవాలను అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా హజ్ కమిటీ చైర్మన్ హాసన్ భాష మాట్లాడుతూ హజ్ యాత్ర ముస్లింలకు అత్యంత పవిత్రమైనదన్నారు. ఆంధ్రప్రదేశ్ నుండి ఇంతమంది యాత్రను విజయవంతంగా పూర్తి చేసుకోవడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. రాబోయే కాలంలో మరింత మంది యాత్రకు వెళ్ళేందుకు ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందని హామీ ఇచ్చారు. హజ్ యాత్ర పూర్తి చేసుకుని వచ్చిన హాజీలు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ, ప్రభుత్వం, హజ్ కమిటీ అందించిన సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు. తమ యాత్ర ఎంతో సంతృప్తి కరంగా సాగిందని, అల్లాహ్ దయతో తాము ఆశించిన విధంగా పుణ్యకార్యాలు పూర్తి చేసుకున్నామని తెలిపారు. అలాగే, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని మక్కాలో దువా (ప్రార్థన) చేశామని హాజీలు పేర్కొన్నారు. విమానాశ్రయం వెలుపల వారి కుటుంబ సభ్యులు, బంధువులు వేచి ఉండి, హాజీలను ఆత్మీయంగా ఆహ్వానించారు.

# సంక్షోభంలోనూ మెరుగైన సంక్షేమం

- 62.39 లక్షల మంది పింఛన్ లబ్ధిదారులకు ప్రతి నెలా రూ. 2,695 కోట్లు
- ఎంతమంది పిల్లలున్నా అందరికీ తల్లికి వందనం ఇస్తున్నాం
- అభివృద్ధి, సంక్షేమానికి పర్యాయపదం కూటమి ప్రభుత్వం
- పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి



టంగుటూరు (చైతన్యరథం): రాష్ట్రం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నా ప్రజలకు కూటమి ప్రభుత్వం మెరుగైన సంక్షేమం అందిస్తోందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. మంగళవారం నాడు ప్రకాశం జిల్లా టంగుటూరు మండలం పొందూరు గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి డోలా.. లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛను అందజేశారు. అనంతరం నిర్వహించిన సభలో ఆయన మాట్లాడుతూ ఐదేళ్లపాటు జగన్ రెడ్డి ప్రభుత్వం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను పీల్చిపిప్పి చేసిందని, అదే సమయంలో వైసీపీ నాయకులు వ్యక్తిగత ఆస్తులను పెంచుకున్నారని విమర్శించారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ లోటులో ఉన్నా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తన పాలనా దక్షతతో ఒక్కొక్కటిగా ఎన్నికల్లో హామీ ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తున్నారు. 62.39 లక్షల మంది పింఛన్ లబ్ధిదారులకు ప్రతి నెలా రూ. 2,695 కోట్లు ఇస్తున్నాం. పేద పిల్లల చదువుల కోసం ఇంట్లో ఎంతమంది పిల్లలున్నా తల్లికి వందనం ఇస్తున్నాం. జగన్ రెడ్డి అమ్మఒడి పేరుతో ఇద్దరు బిడ్డలకు రూ 30 వేల రూపాయలు ఇస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చాక ఒక్క బిడ్డకు రూ. 13000 ఇచ్చి చేతులు దులుపుకున్నారు. నేడు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీకి కట్టుబడి ఎంత మంది బిడ్డలు ఉంటే అంతమందికి రూ.13 వేల రూపాయలు ఇచ్చింది. అందుకనే జగన్ రెడ్డిది తల్లికి మోసం పథకం, కూటమి ప్రభుత్వానిది తల్లికి వందనం పథకం. మహిళలకు ఉచితంగా ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నాం. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తాం. త్వరలో కేంద్ర ప్రభుత్వం తన వాటా జమ చేసిన వెంటనే అన్నదాత సుఖీభవ పథకం కింద రాష్ట్ర ప్రభుత్వం తన వాటా కలిపి రూ. 20 వేలు రైతుల ఖాతాల్లో జమ చేస్తుంది. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మెరుగుపరుస్తూ ప్రజలకు అన్ని సంక్షేమ పథకాలు అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం ముందుంటుందని మంత్రి డోలా స్పష్టం చేశారు.

# జగన్మోహన్ రెడ్డిని యువత నమ్మే పరిస్థితి లేదు

***- శాప్ చైర్మన్ అనిమిని రవినాయుడు***



తిరుపతి (చైతన్యరథం): మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని రాష్ట్రంలోని యువత నమ్మే పరిస్థితి లేదని శాప్ చైర్మన్ అనిమిని రవినాయుడు అన్నారు. తాడేపల్లిలోని వైసీపీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం జరిగిన యువజన విభాగం సమావేశంలో కూటమి ప్రభుత్వాన్ని ప్రజా వ్యతిరేక ప్రభుత్వమంటూ జగన్ చేసిన వ్యాఖ్యలను శాప్ చైర్మన్ తీవ్రంగా ఖండించారు. యువత భవిష్యత్తుతో ఆటలాడుకున్న సైకో జగన్ యువతను తీర్చిదిద్దుతామనడం దెయ్యాలు వేదాలు వల్లించినట్టుందన్నారు. తలకు రంగేసుకుని వచ్చి యూత్ మీటింగ్ పెట్టినంతమాత్రాన యువత ఎవరూ జగన్‌ను పట్టించుకోరన్నారు. రాష్ట్రంలోని యువత గొంతు కోసి వారి జీవితాలను నాశనం చేసింది జగన్ కాదా అని ప్రశ్నించారు. ఐదేళ్ల పాలనలో ఏం చేశావని ఇప్పుడు యువత కోసం మాట్లాడుతున్నావంటూ దుమ్మెత్తిపోశారు. యువజన మీటింగులు పెట్టే అర్హత జగన్‌కు ఎక్కడిదంటూ ప్రశ్నించారు. యువత సమావేశాలు అని రౌడీ షీటర్లతో మీటింగ్ పెట్టడం అత్యంత హేయమన్నారు. యువత జగన్ నమ్ముతారనుకోవడం ఆయన భ్రమ అంటూ కొట్టేశారు. సైకో జగన్ రెడ్డికి యువత ఎంత దూరంగా ఉంటే అంత మంచిదని, వారి జీవితాలు మెరుగుపడతాయని హితవు పలికారు. జగన్ హయాంలో ఒక్క జాబ్ నోటిఫికేషన్ కూడా ఇవ్వలేదు, చెప్పినట్లుగా మెగా డీఎస్సీని ప్రకటించావా అంటూ శాప్ చైర్మన్ ధ్వజమెత్తారు. జాబ్ క్యాలెండర్ అడిగితే గంజాయి, డ్రగ్స్, మద్యం ఇచ్చారని జగన్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ తన రాజకీయ స్వార్థ ప్రయోజనాల కోసం యువతను వాడుకునే ప్రయత్నం చేస్తున్నారని, యువత దీన్ని గ్రహించాలని రవినాయుడు హితవు పలికారు.

# చేసిన మంచిని ప్రజలకు చెప్పండి

- ఇంటింటికీ వెళ్లి భవిష్యత్‌పై భరోసా కల్పించండి
- సమష్టి కృషితో 'సుపరిపాలనలో తొలి అడుగు' విజయవంతం చేయండి
- అవగాహన సదస్సులో మంత్రి కొలుసు పార్థసారథి



నూజివీడు (చైతన్యరథం): కూటమి ప్రభుత్వ ఏడాది పాలనలో జరిగిన మంచిని ఇంటింటికీ వెళ్లి వివరించాలని టీడీపీ నాయకులకు రాష్ట్ర గృహనిర్మాణశాఖ మంత్రి కొలుసు పార్థసారథి పిలుపు ఇచ్చారు. బుధవారం నుంచి 'సుపరిపాలనలో – తొలి అడుగు' కార్యక్రమం ప్రారంభమవుతున్న దృష్ట్యా ఏలూరు జిల్లా నూజివీడులోని రోటరీ కల్యాణ మండపంలో మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో మంత్రి పార్థసారథి మాట్లాడుతూ.. వైసీపీ హయాంలో రాష్ట్రం పూర్తిగా విధ్వంసానికి గురయిందన్నారు. ఐదేళ్లపాటు కేంద్ర ప్రభుత్వ పథకాలను పక్కదారి పట్టించారని విమర్శించారు. కూటమి ప్రభుత్వంలో టీడీపీ, జనసేన, బీజేపీ ఎప్పటికప్పుడు సమన్వయంతో ముందుకెళు తున్నాయన్నారు. కూటమి ప్రభుత్వం విధ్వంసం నుంచి వికాసం వైపు రాష్ట్రాన్ని ముందుకు తీసుకువెళుతోందన్నారు. ఏడాది పాలనలో జరిగిన మంచిని, అభివృద్ధిని ఇంటింటికీ వెళ్లి ప్రజలకు వివరించేందుకు చేపట్టిన 'సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని టీడీపీ నాయకులందరూ సమష్టిగా కృషి చేసి విజయవంతం చేయాలన్నారు. ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధిని, ప్రజలకు అందిన సంక్షేమం ప్రజలకు తెలియజేయాలని సూచించారు, ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం 75 శాతం హామీలు నెరవేర్చిందన్నారు. పింఛన్లు రూ. 3వేలు నుండి రూ.4 వేలకు పెంపు, అన్న క్యాంటీన్ల పునరుద్ధరణ, మహిళలకు మూడు ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ, ఇంట్లో ఎందరు పిల్లలున్నా అందరికీ తల్లికి వందనం పథకం అమలు చేస్తున్నామన్నారు. త్వరలోనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, అన్నదాతా సుఖీభవ పథకాలు అమలు చేస్తామన్నారు. గౌడ సోదరులకు వైన్ షాపులలో 15 శాతం రిజర్వేషన్ కల్పించామన్నారు. ఆలయాల్లో నాయీ బ్రాహ్మణులకు గౌరవ వేతనం రూ.20 వేలకు పెంచామన్నారు. చేనేతలకు 200 యూనిట్ల వరకు, మరమగ్గాలకు 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇస్తున్నామన్నారు. మత్స్యకారులకు వేల నిషేధ భృతి రూ,20 వేలకు పెంచామన్నారు. మామిడి, కోకో, మిర్చి, పొగాకు, పామాయిల్ రైతులకు అండగా నిలిచామన్నారు. రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటల్లోనే వారి ఖాతాల్లో క్లస్టర్, యూనిట్ ఇన్‌చార్జిలు, పోలింగ్ బూత్ కన్వీనర్లు, కార్యకర్తలు, స్థానిక కూటమి నేతలతో కలిసి సమన్వయంతో పనిచేసి సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మంత్రి పార్థసారథి పిలుపు ఇచ్చారు. ఈ అవగాహన సదస్సులో మండల, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో డాక్టర్ల పాత్ర అద్వితీయం

- ప్రజారోగ్య పరిరక్షణకు కృషి చేసే వైద్యులు ప్రజల మన్ననలు పొందుతారు
- చిత్తశుద్ధితో, సేవాభావంతో పనిచేసే డాక్టర్లకు అభినంధనలు
- బాధ్యతారాహిత్యంగా నడుచుకునేవారిని ఉపేక్షించం
- వైద్య శాఖలో గతానికి భిన్నంగా పారదర్శకంగా బదిలీలు
- డాక్టర్స్ డే కార్యక్రమంలో వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్
- ఉత్తమ సేవలు అందించిన వైద్యులకు సత్కారం




అమరావతి (చైతన్యరథం): రాష్ట్ర ఆర్థిక ప్రగతికి, ప్రజల ఆరోగ్యానికి నడుమ అవినాభావ సంబంధం ఉందని, ప్రజల ఆరోగ్య పరిరక్షణకు శ్రమించే వైద్యులను సమాజంలోని అన్ని వర్గాల వారు గౌరవించాలని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ కోరారు. జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా విజయవాడలో డా. ఎన్టీఆర్ వైద్య విజ్ఞాన విశ్వ విద్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలనతో మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ ఆరోగ్యకర సమాజ నిర్మాణంలో వైద్యుల పాత్ర కీలకమని, ఈ దిశగా నిరంతరం ప్రజా సేవ పట్ల చిత్తశుద్ధి, అంకితభావంతో పనిచేసే వైద్యులకు మంత్రి అభినందనలు తెలిపారు. ఎంతో ప్రయాసపడి ఉన్నత వైద్య విద్యను అభ్యసించి వ్యక్తిగత, కుటుంబపరమైన పలు ఇబ్బందులను ఎదుర్కొంటూ ప్రజల ఆరోగ్య ప్రమాణాలను పెంచటానికి కృషి చేసే వైద్యుల పట్ల ప్రజలు, నాయకుల ధోరణిలో మార్పు రావాలన్నారు. ఆఖరి క్షణం వరకు రోగుల ప్రాణాలు కాపాడేందుకు శ్రమించే వైద్యులపై దాడులు, జులుం చేయటం ప్రజాస్వామ్యంలో సరికాదన్నారు. అకారణంగా అనుమానిస్తూ డాక్టర్ల పట్ల దురుసుగా వ్యవహరించవద్దన్నారు. చికిత్సలో వైద్యులు నిర్లక్ష్యం చేసినట్లు భావిస్తే వాటిని ప్రభుత్వం, అయా యాజమాన్యాల దృష్టికి తీసుకువెళ్ళటం మంచిదన్నారు.

పవిత్రమైన వైద్య వృత్తిని చేపట్టిన వైద్యుల్లో అధిక భాగం రోగుల పట్ల సానుభూతి, అంకిత భావంతో పనిచేస్తారంటూ...దీనికి భిన్నంగా క్రమశిక్షణా రాహిత్యం, బాధ్యతా రాహిత్యంతో పనిచేసే వైద్యులుకు తమ వైఖరి మార్చుకోవాలంటూ మంత్రి హెచ్చరించారు. ప్రజారోగ్యం పట్ల నిర్లక్ష్య వైఖరిని కూటమి ప్రభుత్వం సహించదని, అలాంటివారి పట్ల కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య సిబ్బంది పనితీరుపై నిఘా పెంచామని, తప్పు చేసేవారిపై చర్యలు ఉంటాయన్నారు.

### గాడిన పడ్డ ప్రజారోగ్యం

ఐదేళ్ళ గత ప్రభుత్వ నిర్వాకాలు, నిర్లక్ష్యంతో ప్రజారోగ్య రంగం గాడి తప్పిందని, అస్తవ్యస్తమైన వైద్య రంగాన్ని కూటమి ప్రభుత్వం మొదటి ఏడాది పాలనలో తిరిగి పట్టాలెక్కించిదన్నారు. కొత్త ప్రభుత్వ వైద్య కళాశాలల నిర్మాణం, మౌలిక వసతుల కల్పన విషయాల్లో గత ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని మంత్రి వివరాలతో సహా వెల్లడించారు. ఆ ఐదేళ్ళ కాలంలో ప్రజారోగ్య రంగంలో జవాబుదారీతనం లేకపోవడం, క్రమ శిక్షణారాహిత్యం, అవినీతి, రాజకీయ జోక్యం వల్ల వైద్య వ్యవస్థ దెబ్బతిందని, కూటమి ప్రభుత్వం ఈ పరిస్థితిని చక్కదిద్ది మార్పు తేగలిగిందన్నారు. దానివల్ల ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఓపీ సేవలు ఎంతో పెరిగాయన్నారు. స్వర్ణాంధ్రప్రదేశ్ సాధనకు అవసరమైన మేరకు ప్రజారోగ్యాన్ని ప్రక్షాళించటంలో చేయవల్సినది చాలా ఉందని, ఆ మేరకు చర్యలు చేపట్టడానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి సత్యకుమార్ తెలిపారు.

### వైద్యుల పాత్ర నిర్మాణాత్మకం

వేదకాలంలోనే మన మహిళలు ఎంతో ముందున్నారని, పురాణాల్లో మహిళలకు గుర్తింపు ఉందని, చదువు విషయంలో సరస్వతి, ఐశ్వర్యం విషయంలో లక్ష్మీ దేవి పూజలు అందుకోవడం దీనికి నిదర్శనం అన్నారు. కరోనా సమయంలో అందరూ ఇంటికే పరిమితం అయితే డాక్టర్లు తమ ప్రాణాలను సైతం లెక్కజేయకుండా ఆసుపత్రుల్లో సేవలు అందించారని, ఎంతో మంది తమ ప్రాణాలను సైతం పోగొట్టుకున్నారన్నారు. సమాజానికి డాక్టర్ల అవసరం ఎంతైనా ఉందని ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో వారి పాత్ర నిర్మాణాత్మాకమైనదన్నారు. గత ప్రభుత్వ పాలనలో ఆసుపత్రుల నిర్వహణ అధ్వాన్నంగా ఉండటంతో పాటు సరిగా తమ విధులను కూడా నిర్వర్తించని పరిస్థితులు నెలకొన్నాయన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు మార్గదర్శకత్వంలో సమీక్షలు చేసి వాటిని సరిదిద్దామన్నారు.

2047 నాటికి ఆరోగ్యాంధ్రప్రదేశ్ సాధన దిశగా కూటమి ప్రభుత్వం వ్యూహాలు రూపొందించిందన్నారు. ప్రసవ సమయంలో మాతృ మరణాలు, శిశు మరణాలు, ఆరోగ్య భద్రత విషయాల్లో రాష్ట్రంలో పరిస్థితి మెరుగ్గానే ఉందన్నారు. రాష్ట్ర ప్రజల సగటు ఆయుష్షను ప్రస్తుతం ఉన్న 71 సంవత్సరాల నుంచి 85కు పెంచాల్సి ఉంటుందన్నారు. ప్రసూతి మరణాలను 45 శాతం నుండి 5 శాతానికి, శిశు మరణాలను 24 శాతం నుండి 2 శాతానికి తగ్గించాలని, గర్భస్థ మహిళల్లో బలహీనులుగా ఉన్నవారిని 34 శాతం నుంచి 4 శాతానికి తగ్గించే లక్ష్యాలను రూపొందించామన్నారు.

సాధారణ బదిలీల్లో భాగంగా వైద్య రోగ్య శాఖ పరిధిలో పారదర్శకంగా, వివాదరహితంగా జరిగిన బదిలీలు కూటమి ప్రభుత్వం మొదటి ఏడాదిలో తెచ్చిన మార్పుకు సంకేతమన్నారు. గత ప్రభుత్వ కాలంలో జరిగిన బదిలీలపై పలు అవినీతి, అక్రమాలు, రాజకీయ జోక్యంపై పలు ఆరోపణలు వచ్చాయని, కూటమి ప్రభుత్వం స్పష్టమైన నియమ నిబంధనలతో వాటికి అడ్డుకట్ట వేసిందన్నారు.

### విశిష్ట సేవలందించిన 10 మంది వైద్యులకు సత్కారం

జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా జరిగిన కార్యక్రమంలో భాగంగా వివిధ విభాగాల్లో మూడు దశాబ్దాలకు పైగా విశిష్ట సేవలందించిన పది మంది వైద్యులను మంత్రి సత్యకుమార్ యాదవ్ ఘనంగా సత్కరించారు. వీరిలో పద్మశ్రీ పురస్కార గ్రహీత, ప్రఖ్యాత న్యూరాలజీస్ట్, కర్నూలులో జన్మించిన డా.పద్మ శ్రీవాత్సవ, ప్రస్తుత డీఎంఈ, ప్రఖ్యాత శస్త్ర చికిత్స నిపుణులు డా.నరసింహం ఉన్నారు.

ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ చైర్మన్ శ్రీహరి మాట్లాడుతూ సమాజానికి వైద్య సేవలు అందించడంలో డాక్టర్లు ఎప్పుడూ ముందుంటారన్నారు. కరోనా విపత్తు సమయంలో కూడా వారు తమ బాధ్యతలను నెరవేర్చారన్నారు.

డా. ఎన్టీఆర్ వైద్య విజ్ఞాన యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ డా. పి. చంద్ర శేఖర్ మాట్లాడుతూ మొదటిసారి జాతీయ వైద్యుల దినోత్సవాన్ని జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఇది డాక్టర్లను గౌరవించుకోవడమేనని దీనిని భవిష్యత్తులో కూడా కొనసాగించాలని కోరారు. డా. బీసీ రాయ్ జన్మదినోత్సవాన్ని వైద్యుల దినోత్సవంగా జులై 1న జరుపుకుంటున్నామన్నారు.

డా. ఎన్టీఆర్ వైద్య విజ్ఞాన యూనివర్శిటీ రిజిస్ట్రార్ డా. వి. రాధికా రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రం లోని అన్ని ప్రాంతాలకు చెందిన పది మంది ఉత్తమ డాక్టర్లను ఎంపిక చేసి సత్కరించడం సంతోషంగా ఉందన్నారు. ఈ సత్కారం రాబోయే యంగ్ జనరేషన్‌కు స్ఫూర్తి దాయకంగా ఉంటుందన్నారు.

పద్మశ్రీ డా. ఎమ్‌వీ పద్మశ్రీవాత్సవ మాట్లాడుతూ పట్టణ ప్రాంతాలతో పోల్చుకుంటే గ్రామీణ ప్రాంతాల్లో వచ్చే బ్రెయిన్ ఎటాక్స్‌కు వైద్య సేవలు పెంచాల్సి ఉందన్నారు. నగరాల్లో ఉన్న పెద్ద ఆసుపత్రుల్లో బ్రెయిన్ ఎటాక్స్‌కు వైద్య సేవలు లభిస్తున్నాయన్నారు. వెనుకబడిన ప్రాంతాల్లోని చిట్టచివరి వ్యక్తి వరకూ వైద్య సేవలు విస్తరించాల్సిన అవసరం ఉన్నదన్నారు.

కార్యక్రమంలో కొత్త ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఏ. వెంకటేశ్వరరావు, డీఎంఈ అకడమిక్ డాక్టర్ జి. రఘునంధనరావు, డాక్టర్ ఇండ్ల రామసుబ్బారెడ్డి, విశ్వవిద్యాలయ పాలకమండలి సభ్యులు, వైద్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పేదల ముఖంలో ఆనందం చూడటమే కూటమి ప్రభుత్వం ధ్యేయం : మంత్రి గుమ్మిడి



సాలూరు (చైతన్యరథం): "పెన్షన్ పంపిణీ కేవలం సంక్షేమమే మాత్రమే కాదని, ఇది ప్రభుత్వం ప్రజల పట్ల ఉన్న బాధ్యతను వ్యక్తం చేస్తుంది. చంద్రన్న ఆశయాలను నిలబెట్టుకుంటూ, ప్రతిఒక్కరి గుండెను గెలుచుకునేలా ప్రభుత్వం పనిచేస్తోంది" అని స్త్రీ, శిశు సంక్షేమశాఖ మరియు గిరిజన సంక్షేమశాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి పాల్గొన్నారు. నియోజకవర్గంలోని పాచిపెంట మండలం, తెట్టెడువలస గ్రామంలో లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ చేశారు. ప్రతినెల ఒకటవ తేదీన ఇంటింటికీ వెళ్లి పెన్షన్లు పంపిణీ చేయాలన్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాలను అనుసరించి, ప్రజల వద్దకే ప్రభుత్వం వైఖరిని మంత్రి ప్రదర్శించారు. తెట్టెడువలస గ్రామంలో మంత్రి స్వయంగా ఇంటింటికీ వెళ్లి బడుగు, బలహీన వర్గాలకు చెందిన వృద్ధులకు, వికలాంగులకు, వితంతువులకు పెన్షన్లు అందించారు. పేదల ముఖంలో ఆనందం చూడటమే కూటమి ప్రభుత్వం ధ్యేయమని మంత్రి తెలిపారు.

# నూతన జీవీఎంసీ కమిషనర్‌ను కలిసిన టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు



విశాఖపట్నం (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, గాజువాక శాసనసభ సభ్యులు పల్లా శ్రీనివాసరావు సోమవారం గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయాన్ని సందర్శించారు. ఇటీవల జీవీఎంసీ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన కేతన్ గార్గ్‌ని మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా పల్లా శ్రీనివాసరావు, విశాఖపట్నంలో ఎదురవుతున్న అనేక సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. నగరంలో అనుమతులు లేకుండా జరుగుతున్న హౌసింగ్ నిర్మాణాలు, పట్టణ ప్రణాళికలో అవ్యవస్థలు, రోడ్ల నాణ్యత లోపాలు, ప్రమాదకరంగా మారుతున్న డ్రైనేజీ పరిస్థితి, నగరంలో గ్రీనింగ్ తగ్గిపోవడం, మౌలిక సదుపాయాల లోపం తదితర అంశాలను ప్రస్తావించారు. విశాఖ రాష్ట్రానికి ముఖచిత్రం కావడంతో, ఇక్కడ అభివృద్ధి పనులు వేగంగా, నాణ్యతగా సాగాలని ఆయన తెలిపారు. గాజువాక ప్రాంతంలో పారిశుధ్యం, నీటి సరఫరా, రహదారి సౌకర్యాలు మరింత మెరుగుపడాలి అని పల్లా పేర్కొన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యకు శాశ్వత పరిష్కారం తీసుకురావడంలో సీఎంని ఆమోదింపజేస్తామని, దీనికోసం తాను అవసరమైన ప్రతీచర్య చేపడతానని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో గాజువాక కార్పొరేటర్లు, పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు. కమిషనర్ కూడా స్థానిక సమస్యలపై స్పందించారు. నగర అభివృద్ధిలో ప్రతిఒక్కరి సహకారం అవసరం ఉందన్నారు.

# ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కూటమి ప్రభుత్వం : టీడీపీ ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి



పార్వతీపురం(చైతన్యరథం): మన్యం జిల్లా, కురుపాం నియోజకవర్గం, గుమ్మలక్ష్మీపురం మండలం, కొత్తవలస గ్రామంలో ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, కురుపాం శాసనసభ్యురాలు తోయక జగదీశ్వరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ఇచ్చిన మాట ప్రకారం ప్రతినెల ఒకటవ తేదీనే లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్ ఇస్తున్నామని, రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు అడ్డాకుల నరేష్, ఏఎంసి చైర్పర్సన్ కడ్రక కళావతి, ఎంపీడీవో త్రివిక్రమరావు, ఎమ్మార్వో శేఖర్, మాజీ ఎంపీపీ తాడంగి లక్ష్మణరావు, కొత్తవలస మాజీ సర్పంచ్ కడ్రక కృష్ణారావు, మాజీ ఏఎంసి చైర్మన్ కోలా రంజిత్ కుమార్, నియోజకవర్గ మహిళా కార్యదర్శి వెంపటాపు భారతి తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వ ఘనతను తెలియజేస్తాం

విజయనగరం (చైతన్యరథం): రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో ఏడాది కాలంలో ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల వివరాలను 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ వెళ్లి వివరిస్తామని ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు తెలిపారు. మంగళవారం విజయనగరం పార్టీ కార్యాలయంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాల వివరాలను ఆయన వివరించారు. ఏడాది పాలనలో చంద్రబాబు నేతృత్వంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమం, పారిశ్రామిక వృద్ధిపై వివరించారు. ప్రజలకు మంచి పాలన అందించడమే లక్ష్యంగా చంద్రబాబు విజయవంతంగా పరిపాలన చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు, ఎమ్మెల్యేలు, కార్యకర్తలు, అందరూ భాగస్వాములు అవుతారని వివరించారు.



# ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పేదలకు వరం : బగ్గు రమణమూర్తి



పోలాకి మండలం (చైతన్యరథం): ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రతి నెల ఒకటో తేదీనే ఇంటి వద్దకే పింఛన్లు అందజేస్తున్నారని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి తెలిపారు. మంగళవారం వనిత మండలం పంచాయతీ, గజపతినగరం గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో స్థానిక కూటమి నేతలతో కలసి పాల్గొని లబ్దిదారులకు పింఛన్లు స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ఎన్టీఆర్ భరోసాతో నిరుపేదలకు, నిరాశ్రయులకు ఆర్థిక భరోసా చేకూరుతుందన్నారు. ఈ అవకాశాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని, లబ్ధిదారులు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాగానే పింఛను మూడు వేల నుండి నాలుగు వేలకు పెంపు చేయడం, పింఛన్లు ప్రతినెల మొదటి తారీకునే అందజేయడం పట్ల తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారన్నారు. ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ఒకటో తేదీనే పింఛన్లు పంపిణీకి అధిక ప్రాధాన్యతనిస్తోందన్నారు. మొదటి రోజునే నూరు శాతం పింఛన్ల పంపిణీకి కృషి చేయాలని సంబంధిత సచివాలయ సిబ్బందికి ఎమ్మెల్యే సూచించారు. ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ వస్తోంది. ఈ క్రమంలోనే చంద్రబాబు ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఎటువంటి ఆలస్యం లేకుండా పెన్షన్లను ఇంటింటికీ వెళ్లి పంపిణీ చేయిస్తున్నట్లు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాయ రవి, ధర్మాన అమ్మన్నాయుడు, కురిటి ఈశ్వరరావు, దుంగ యర్రం, మెండ రాము, మెండ రమణ తదితరులు పాల్గొన్నారు.

# జోరు వర్షంలో పెన్షన్లు పంపిణీ చేసిన కూన రవికుమార్

ఆముదాలవలస (చైతన్యరథం): జోరు వానలో కూడా ఇంటి వద్దకే వెళ్లి అవ్వా, తాతలకి, వికలాంగులకి, ఒంటరి మహిళలకు రాష్ట్ర పీయూసీ ఛైర్మన్ కూన రవికుమార్ మంగళవారం పెన్షన్లు అందజేశారు. నియోజకవర్గంలోని సరుబుజ్జిలి మండలంలోని మూల సవలాపురం గ్రామంలో పర్యటించిన ఆయన ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులకు పెన్షన్లు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కూన రవికుమార్ మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం ప్రతీ పేదవాడి కళ్ళల్లో ఆనందం చూడడం లక్ష్యంగా పనిచేస్తుందని, అభివృద్ధి, సంక్షేమం కూటమి ప్రభుత్వానికి రెండు కళ్ళు అని అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన మరుక్షణం నుండే అవ్వ, తాతలకు 3000 రూపాయలు పెన్షన్‌ను 4000 రూపాయలకు, వికలాంగులకు 6000 రూపాయలకి, శాశ్వత వికలాంగులకు 15000 రూపాయలు పెంచిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ ఛైర్మన్ శివ్వాలా సూర్యం, మండల పార్టీ అధ్యక్షులు అంబాల రాంబాబు, జిల్లా ఉపాధ్యక్షుడు నందివాడ గోవిందరావు, గ్రామ సర్పంచ్ తర్లాడ రాధాకృష్ణ, సురేంద్ర, పల్లి సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# చంద్రబాబు జనాల్లోకి వస్తారు... జగన్ శవాల వెంట వెళ్తారు

**●ఎమ్మెల్యే బోనెల విజయ్‌చంద్ర ఎద్దేవా**



పార్వతీపురం (చైతన్యరథం): తెలుగుదేశం అధినేత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రజల సంక్షేమ కోసం నిరంతరం పాటుపడతారని, మాజీ ముఖ్యమంత్రి జగన్ మాత్రం శవాలు వెంట వెళ్తారని ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర ఆక్షేపించారు. పార్వతిపురం నియోజకవర్గ టీడీపీ క్లస్టర్ ఇన్‌ఛార్జ్‌లు, మండల గ్రామ పార్టీ అధ్యక్షులతో సుపరిపాలన తొలిఅడుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... గత వైసీపీ ప్రభుత్వానికి 1000 రూపాయలు పెన్షన్ పెంచడానికి ఐదేళ్లు పట్టిందని, చంద్రబాబు ప్రభుత్వం క్షణాల్లో వెయ్యి రూపాయలు పెంచి రూ.67 లక్షల మందికి పెన్షన్లు అందజేస్తుందని వెల్లడించారు. అలాగే అమ్మఒడి అంటూ గత ప్రభుత్వం కుటుంబంలో ఒక్క బిడ్డకు మాత్రమే సాయమందించారని, ఇప్పుడు కూటమి ప్రభుత్వం కుటుంబంలో ఎంతమంది పిల్లలు ఉంటే అందరికీ రూ.15000 చొప్పున తల్లికి వందనం నిధులు ఇస్తోందని తెలిపారు. సంపన్న రాష్ట్రాలైన గుజరాత్, తమిళనాడు, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల్లో కూడా లేని క్వాంటంవాలి పేరుతో ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు చేసి రాష్ట్రంలో యువతకు లక్షలాది ఉద్యోగాలు కల్పిస్తున్నారని తెలిపారు. మానవ వనరుల విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చెప్పినట్లు తమిళనాడుకు చెన్నై, కర్ణాటకకు బెంగళూరు, తెలంగాణకు హైదరాబాదు వంటి నగరాలు ఉండగా ఆంధ్రప్రదేశ్‌కు చంద్రబాబునాయుడు ఉన్నారని ఎమ్మెల్యే ఉద్ఘాటించారు. పాలను చేతగాక ప్రజలను వేధించడమే తెలిసిన గత ప్రభుత్వం గొప్పలు చేసుకుంటుండగా, ప్రజల కోసం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను చేస్తున్న చంద్రబాబు గురించి ప్రజలకు వివరించడం టీడీపీ కార్యకర్తలుగా నాయకులుగా మనందరి బాధ్యత అని స్పష్టం చేశారు. ప్రతి ఒక్క టీడీపీ నాయకుడు, కార్యకర్త తప్పనిసరిగా ప్రజల్లోకి వెళ్లి ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని ఎమ్మెల్యే విజయ్‌చంద్ర శ్రేణులకు పిలుపునిచ్చారు.

# నిరుపేద జీవితాల్లో వెలుగులు నింపడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

● జోరువానలో లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ చేసిన యనమల దివ్య



తుని (చైతన్యరథం): సంక్షేమ ఫలాలతో నిరుపేద జీవితాల్లో వెలుగులు నింపాలని కూటమి ప్రభుత్వం సూపర్‌సిక్స్ పథకాలు అమలు చేస్తుందని నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ యనమల దివ్య వ్యాఖ్యానించారు. మంగళవారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా తేటగుంట పంచాయతీ గరవపేటలో పంచాయతీ మాజీ సర్పంచ్ గజ్జి అప్పలరాజు, టీడీపీ నేత యనమల రాజేష్‌తో కలిసి వర్షాన్ని సైతం లెక్కచేయకుండా లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పెన్షన్లు అందజేశారు. ఈ సందర్భంగా ప్రజాసమస్యలు అడిగి తెలుసుకున్నారు. పేదరికం లేని సమాజాన్ని చూడాలనే లక్ష్యంతోనే కూటమి ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందులు ఉన్నా పేదలకు పెద్దఎత్తున సంక్షేమ పథకాలు అందిస్తుందన్నారు. రాబోయే రోజుల్లో మరింత సంక్షేమాన్ని అందించేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తీవ్రంగా కృషి చేస్తున్నారని అన్నారు. కూటమి పాలనలో అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నేత చింతంనీడి అబ్బాయి, గజ్జి రాంబాబు, కొల్లి సత్యనారాయణ, చామంతి సత్తిబాబు, పప్పు నవీన్, తమరాన వరలక్ష్మి రామకృష్ణ, కాపారపు అబ్బులు, అత్తి అచ్యుతరావు, ములికి సూరిబాబు, గవరపేట నాయకులు ములికి శ్రీను, కటారి శివ, కటారి దుర్గాబాబు, నల్లబ్బాయి, రమణ, ములికి రమణ, ములికి బాబ్జీ తదితరులు పాల్గొన్నారు.

# సుపరిపాలనలో తొలిఅడుగు - విజయవంతం చేయాలి : జ్యోతుల నవీన్




కాకినాడ (చైతన్యరథం): రాష్ట్రవ్యాప్తంగా జూలై 2వ తేదీ నుంచి ప్రారంభమయ్యే "సుపరిపాలనలో తొలి అడుగు" ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కుమార్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గత ఒక సంవత్సరం కాలంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేసిందని తెలిపారు. ఈ కార్యాచరణ ఫలితాలను ప్రజల్లోకి చైతన్యవంతంగా తీసుకెళ్లాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందన్నారు. 2014-2019లో అభివృద్ధి, సంక్షేమం రెండూ చేసినా, ప్రజలకు చెప్పలేకపోయిన కారణంగా 2019లో పార్టీకి నష్టం కలిగిందని గుర్తుచేశారు. ఈసారి అలాంటి పొరపాటు జరగకూడదని, ప్రతిమంచి పనిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. వైసీపీ హయాంలో రాష్ట్ర బ్రాండ్ ఇమేజ్ దెబ్బతిందని, కానీ ఇప్పుడు పారిశ్రామిక వేత్తలు తిరిగి విశ్వాసంతో రూ.9,340 కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు చేసుకున్నారని తెలిపారు. వీటి ద్వారా 8.5 లక్షల ఉద్యోగాలు సృష్టించే అవకాశం ఉందన్నారు. గూగుల్, టీసీఎస్, కాగ్నిజెంట్ వంటి అంతర్జాతీయ సంస్థలు రాష్ట్రంలో పెట్టుబడులకు ముందుకు రావడం ఉద్దేశపూర్వక పాలన ఫలితమని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దేశంలోనే అతిపెద్ద స్థాయిలో 64 లక్షల మందికి పింఛన్లు అందిస్తుందగా, ఇందుకు ఏడాదికి రూ.34,000 కోట్లు ఖర్చవుతున్నట్లు చెప్పారు. సూపర్ 6 హామీలలో భాగంగా... తల్లికి వందనం 67.27 లక్షల విద్యార్థులకు నగదు జమ చేయడం జరిగిందని, దీపం-2: ఏడాదికి 3 ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ, ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, డీఎస్సీ ద్వారా 16,347 ఉపాధ్యాయ పోస్టుల భర్తీ, అన్నదాత సుఖీభవ, మత్స్యకార భరోసా (రూ.250 కోట్లు), 204 అన్నా క్యాంటీన్లు - రూ.5కే నాణ్యమైన భోజనం, అర్చకులకు, నాయీ బ్రాహ్మణులకు, పాస్టర్లకు, ఇమామ్ మౌజన్లకు గౌరవ వేతనాలు అందిస్తున్నట్లు వెల్లడించారు. ప్రతిపక్ష హోదా లేని పార్టీలు రాష్ట్రంపై విష ప్రచారం చేస్తూ, కుల, మతాల పేరిట రెచ్చగొడుతున్నాయని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# పెన్షన్లు పంపిణీ చేసిన మంత్రి కొండపల్లి



విజయనగరం (చైతన్యరథం): బొండపల్లి మండలం అంబటివలసలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లను మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పంపిణీ చేశారు. రాష్ట్రంలో 62.82 లక్షల మంది పింఛన్దారులకు ప్రతి నెలా రూ. 2,712 కోట్లు ఇస్తున్నామని చెప్పారు. పేద పిల్లల చదువుల కోసం కుటుంబంలో చదువుకుంటున్న పిల్లలందరికీ తల్లికి వందనం ఇస్తున్నామని ప్రకటించారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తున్నామని చెప్పారు.

# ప్రభుత్వ ఏడాది పాలన అన్ని వర్గాల ప్రజలు మెచ్చుకుంటున్నారు

● సూపర్ సిక్స్ పథకాల అమలు గడపగడపకు తీసుకువెళ్లాలి : మంత్రి రామానాయుడు పిలుపు



పాలకొల్లు (చైతన్యరథం): రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ఏడాది జరిగిన అభివృద్ధి, సంక్షేమాన్ని, విజయాలను, సూపర్ సిక్స్ పథకాల అమలును గడపగడపకు ప్రజల్లోకి తీసుకువెళ్లాలని రాష్ట్ర జలవనరుల అభివృద్ధి శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు పిలుపునిచ్చారు. 2వ తేది నుంచి నెలరోజుల పాటు జరిగే ఈ కార్యక్రమంలో టీడీపీ శ్రేణులంతా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. నాడు జగన్ ఐదేళ్ల పాలనలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నం చేస్తే నేడు పరిపాలన దక్షత గల ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆర్థిక వ్యవస్థను చక్కబెడుతూ మంచి పాలన అందిస్తున్నారన్నారు. పాలకొల్లులో లైన్స్ కమ్యూనిటీ హాల్‌లో జరిగిన సుపరిపాలన తొలిఅడుగు ఇంటింటికి టీడీపీ విస్తృతస్థాయి సమావేశంలో మంత్రి రామానాయుడు పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రతి ఇంటికి ప్రగతిని, సంక్షేమాన్ని అందించాలనే లక్ష్యంతోనే పనిచేస్తుందన్నారు. గత వైసీపీ ఐదేళ్ల విధ్వంస పాలన నుంచి ప్రజా తిరుగుబాటుతో ప్రజా కూటమి ప్రభుత్వం ఏర్పాటయిందన్నారు. అరాచక పాలనకు బ్రాండ్ అంబాసిడర్ జగన్ అని తెలిపారు. దేశంలో మరే రాష్ట్రం కూడా ఇవ్వనంత మొత్తాన్ని పెన్షన్‌గా కూటమి ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. ఎన్టీఆర్ భరోసా పథకం కోసం 62 లక్షల 95 వేల మందికి, 32,520 కోట్ల రూపాయల మొత్తాన్ని కూటమి ప్రభుత్వం ఖర్చు చేస్తుందన్నారు. తల్లికి వందనం కింద ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉన్నా రూ 15 వేలు అందజేస్తూ తల్లిదండ్రులపై భారం తగ్గిస్తున్నామని, రాష్ట్రంలో 67 లక్షల 27వేల మందికి 15 వేల చొప్పున, 10,091 కోట్లు వెచ్చిస్తున్నట్లు చెప్పారు. కట్టెల పొయ్యిల కష్టాల నుండి ఆడపడుచులను ఆదుకోవాలనే సదుద్దేశ్యంతో దీపం పథకం ద్వారా ఏటా మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నామని తెలిపారు. మహిళలకు వచ్చే ఆగష్టు 15 నుండి ఉచిత ఆర్టీసి బస్సు ప్రయాణ పథకాన్ని అమలు చేస్తామన్నారు. రైతులకు అండగా ఉండేందుకు, అన్నదాత సుఖీభవ పథకం ద్వారా కేంద్రం ఇచ్చే 6వేలకు అదనంగా 14వేలు కలిపి, మొత్తం 20వేల చొప్పున ఆర్థిక సాయం అందజేయనున్నట్లు తెలిపారు.

# సంక్షేమంలోనూ... అభివృద్ధిలోనూ మనమే ముందున్నాం

●సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే సత్యానందరావు



కొత్తపేట (చైతన్యరథం): ఏడాదికాలంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పిలుపునిచ్చారు. కొత్తపేట కాపు కళ్యాణమండపంలో మంగళవారం జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఏడాది కాలంగా ప్రభుత్వం ఎన్నో మంచి పనులు చేసిందన్నారు. సదరు మంచి పనులను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, ప్రత్యర్థులు రాష్ట్రాన్ని ఇబ్బంది పెట్టేలా అమలు చేస్తున్న కుట్రలను కూడా వారికి వివరించాలని తెలిపారు. కొత్తపేట నియోజకవర్గంలో కోనసీమ డెల్టా రైతాంగానికి ఉపయోగపడేలా లొల్ల లాకులు అభివృద్ధి, పర్యాటకంగా పిచ్చుకలంక అభివృద్ధి తదితర కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. నాయకులు, కార్యకర్తలు నామోషీ లేకుండా ప్రజల్లోకి వెళ్లి చేసిన పనులు చెప్పడంతో పాటు, అమలు కాని పనులు ఎందుకు అవ్వలేదో చెప్పాల్సిన బాధ్యత కూడా ఉందన్నారు. 2014-19లో అభివృద్ధి, సంక్షేమ రెండు అమలు చేసినా చేసింది చెప్పుకోలేక 2019లో నష్టపోయామన్నారు. దీన్ని దృష్టిలో దృష్టిలో పెట్టుకునే ఎప్పటికప్పుడు చేసిన పనిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. గత వైసీపీ హయాంలో రాష్ట్ర బ్రాండ్ ఇమేజ్ దెబ్బతిందని, కూటమి ప్రభుత్వంపై ఉన్న నమ్మకంతోనే పారిశ్రామికవేత్తలు ఈ ఏడాదిలో రూ.9.34 వేలకోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు చేసుకోవడం జరిగిందన్నారు. దీని ద్వారా 8.50 లక్షల ఉద్యోగాలు వస్తాయని, టీసీఎస్, గూగుల్, కాగ్నిజెంట్ వంటి కంపెనీలు రాష్ట్రానికి తరలివచ్చాయని తెలిపారు. సంక్షేమంలో సైతం దేశంలో ఏ రాష్ట్రం ఇవ్వని విధంగా 64 లక్షల మందికి పింఛన్లు ఇస్తున్నామని ఇందుకు ఏడాదికి 34వేల కోట్లు అవుతుందన్నారు. మత్స్యకారభరోసా కింద రూ.250కోట్లు, తల్లికివందనం కింద 67.27 లక్షల మంది విద్యార్థులకు ఇప్పటికే నగదు జమచేశామని తెలిపారు. దీపం-2 పథకం కింద ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నామని, 16,347 ఉపాధ్యాయ పోస్టుల భర్తీ ప్రక్రియ తుది అంకానికి చేరిందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 204 అన్నా క్యాంటీన్లు ఏర్పాటు చేసి రూ.5లకే పేదవాడి ఆకలి తీరుస్తున్నామని, త్వరలోనే అన్నదాత సుఖీభవ పథకం డబ్బులు కూడా రైతులకు అందజేస్తామని తెలిపారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పిస్తున్నామన్నారు. అర్చకులకు రూ.15 వేలు, నాయీ బ్రాహ్మణులకు రూ.15వేలు, పాస్టర్లకు రూ.5వేలు, ఇమామ్ మౌజన్లకు రూ.5 వేలు, రూ.10 వేల చొప్పున గౌరవ వేతనం ఇస్తున్నామని తెలిపారు. అమరావతి నిర్మాణం పరుగులు పెడుతుందని, ఏడాదిన్నరలో పోలవరం పూర్తవుతుందని తెలిపారు. వాట్సాప్ గవర్నెన్స్ సేవలను ఆగస్టు నెలకు 703కు పెంచడం, క్వాంటమ్ కంప్యూటింగ్‌ను ప్రమోట్ చేయడం ద్వారా టెక్నాలజీ వాడకంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నెంబర్ వన్‌గా ఉండేలా ముందడుగు వేస్తున్నామన్నారు.

# నిరుపేదల జీవితాల్లో గణనీయమైన మార్పులు తీసుకురావడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం : వనమాడి కొండబాబు



కాకినాడ (చైతన్యరథం): ప్రజా సంక్షేమ నిర్ణయాలతో నిరుపేదల జీవితాల్లో గణనీయమైన మార్పులు తీసుకురావడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు. స్థానిక 34వ డివిజన్ బ్యాంక్‌పేట నందు నిర్వహించిన కార్యక్రమంలో శాసనసభ్యులు వనమాడి కొండబాబు పాల్గొని లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్లను అందజేశారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ... వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడే నిరుపేద కుటుంబాలకు కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం నేడు పెన్షన్ సొమ్మును పెంచి లబ్ధిదారులకు అందజేయడం జరుగుతుందని, కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న ప్రజాసంక్షేమ నిర్ణయాలు నిరుపేద కుటుంబాల జీవితాల్లో గణనీయమైన మార్పులు తీసుకువస్తున్నాయని అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తొలిరోజు నుండే సామాజిక న్యాయం, ఆర్థిక సమానత్వం, ప్రజల జీవితాల్లో గౌరవం తీసుకురావడం లక్ష్యంగా పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని, వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, కిడ్నీ, కాలేయం, తలసీమియా వంటి దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడే లబ్ధిదారులకు ప్రతినెలా సకాలంలో పెన్షన్లు అందించి, వారికి ఆర్థిక భరోసా కల్పిస్తోందని, కూటమి ప్రభుత్వం కేవలం ఆర్థిక సహాయం చేయడం మాత్రమే కాకుండా వారికి గౌరవప్రదమైన జీవితం ఇచ్చే ప్రయత్నం చేస్తుందని కొండబాబు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మల్లిపూడి వీరు, గదుల సాయిబాబా, డివిజన్ నాయకులు పొంగా సత్య , బచ్చు కృష్ణ, కటౌట్ శ్రీను, నక్క సూరిబాబు, సత్తిబాబు, పొంగ సత్య, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో మారుతున్న పేద, బలహీనవర్గాల జీవితాలు: చీఫ్ విప్ జీవీ

**●ఏడాది కూటమి పాలనలో ప్రతి ఇంటికీ పథకాల ఫలాలు**

**●వినుకొండలో పింఛన్ల పంపిణీలో పాల్గొన్న చీఫ్ విప్ జీవీ, డీసీసీబీ ఛైర్మన్ మక్కెన**



వినుకొండ (చైతన్యరథం): రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చినదగ్గర్నుంచి పేద, బలహీనవర్గాల జీవితాల్లో కొత్తవెలుగులు వస్తున్నాయని, ప్రతి ఇంటికీ ప్రభుత్వ పథకాల ఫలాలు అందుతున్నాయని అన్నారు చీఫ్‌విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. గడిచిన ఏడాదిలో ఒక్క పింఛన్లకే రూ.34వేల కోట్లు వ్యయం చేశారని, అన్నిరకాల సంక్షేమపథకాలకు రూ.లక్ష కోట్లకు పైగా వెచ్చించిన ఘనత కూట మి ప్రభుత్వం, ముఖ్యమంత్రి చంద్రబాబుది అన్నారు. ఫలితంగానే ప్రభుత్వం,.. పథకాల సాయంతో ప్రజల జీవితాల్లో కొత్త మార్పును చూస్తున్నామన్నారు. వినుకొండ 3వ వార్డు ఇందిరా నగర్‌లో మంగళవారం నిర్వహించిన సామాజిక భద్రతా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ప్రభుత్వ చీఫ్ విప్‌జీవీ ఆంజనేయులు, డీసీసీబీ ఛైర్మన్ మక్కెన మల్లికార్జునరావు పాల్గొన్నారు. లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛన్ మొత్తాన్ని అందించారు. అదేవిధంగా వారి సంక్షేమాన్ని అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడిన చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు ప్రతినెల 1వ తేదీ... సెలవు వస్తే ముందు రోజు ఇంటింటికీ ఠంఛనుగా పింఛను ఇవ్వడం కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. సామాజిక భద్రతా పింఛన్ ద్వారా వృద్ధులు, వితంతువులు, వికలాంగులు, ఆర్థికంగా వెనుకబడిన వారికి అందుతున్న ఆర్థిక సహాయం వారి జీవన నాణ్యతను మెరుగుపరచడానికి ఉపయోగపడుతోందన్నారు. అందుక్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా చూడటం తమ బాధ్యత అని ఉద్ఘాటించారు. ఇందులో భాగంగా ప్రతినెల లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి, వారి సమస్యలను తెలుసుకుని, వారికి అండగా నిలబడటం ద్వారా ఇది అందరి ప్రభుత్వం అనే సందేశాన్ని కూడా బలంగా ఇస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, కౌన్సిలర్లు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ ప్రజలకు సుపరిపాలన అందిస్తున్న కూటమి ప్రభుత్వం

**● గుంటూరులో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేసిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి**



గుంటూరు (చైతన్యరథం): ఏపీ ప్రజలకు కూటమి ప్రభుత్వం సుపరిపాలన అందిస్తుందని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి స్పష్టం చేశారు. మంగళవారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 18వ డివిజన్ రామనామ క్షేత్రం 5వ లైన్ నందు రూ.93 లక్షలతో సీసీ రోడ్డు, సీసీ డ్రెన్లు మరియు 24వ డివిజన్‌లోని పీకల వాగుపై రూ.28 లక్షల వ్యయంతో కల్వర్టు నిర్మాణం మొత్తం రూ.1.21 కోట్ల అంచనాల వ్యయంతో నిర్వహించ తలపెట్టిన వివిధ అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే గళ్ళా మాధవి, నగర మేయర్ కోవెలమూడి రవీంద్రలు శంకుస్థాపన చేశారు. అనంతరం లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేశారు. డాక్టర్స్ డేని పురస్కరించుకుని చిన్నపిల్లల వైద్య నిపుణురాలు డాక్టర్ సుస్మితను ఎమ్మెల్యే, మేయర్ సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్ ప్రజలు విధ్వంసం నుండి వికాసం వైపు నడిచి ఏడాది పూర్తయిందని, అభివృద్ధి, సంక్షేమం అమలు చేస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ముందుకు సాగుతున్నారని, గడిచిన వైసీపీ పాలనలో మంత్రులు, ఎమ్మెల్యేలు 4 సంవత్సరాల తరువాత కూడా ప్రజల్లోకి వెళ్లటానికి భయపడ్డారని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది సందర్భంగా ప్రజలు సంబరాలు చేసుకుంటున్నారని, ఇచ్చిన హామీలు తూచా తప్పకుండా అమలు చేస్తూ, తాము "సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమం ద్వారా ప్రజల్లోకి గర్వంగా వెళ్తున్నామని ప్రజలచేత "ఇది మంచి ప్రభుత్వం" అనిపించేలా ముందుకు వెళ్తున్నామని, ప్రజలందరి మద్దతు తమ ప్రభుత్వానికే ఉంటుందని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు.

# ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న దమ్మున్న నాయకుడు చంద్రబాబు



విజయవాడ (చైతన్యరథం): సామాజిక పింఛన్ల పంపిణీ పండుగ వాతావరణంలో కొనసాగింది. స్థానిక 42వ డివిజన్ కమిటీ నాయకులతో కలిసి క్లస్టర్ ఇన్‌ఛార్జ్ యేదుపాటి రామయ్య, డివిజన్ అధ్యక్షులు పత్తి నాగేశ్వరరావు లబ్ధిదారులకు అందజేశారు. డివిజన్ పరిధిలోని 300 మరియు 450 ఎస్ఎఫ్టీ కాలనీలో, లలితా నగర్, ఇందిరా ప్రియదర్శిని కాలనీలో బూత్ ఇన్‌ఛార్జులు, యూనిట్ ఇన్‌ఛార్జ్ కమిటీ సభ్యులు కలిసి పెన్షన్లు పంపిణీ చేశారు. ఇచ్చిన మాటను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నిలబెట్టుకున్నారని నేతలు కొనియాడారు.

# ప్రాణం పోసే వైద్యుడు దైవంతో సమానం : దేగల ప్రభాకర్




గుంటూరు (చైతన్యరథం): ప్రాణం పోసే వైద్యుడు దైవంతో సమానమని అందుకే వైద్యో నారాయణో హరి అన్నారని ఆంధ్ర ప్రైమ్ హాస్పటల్ చైర్మన్ దేగల ప్రభాకర్ అన్నారు. వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం నాజ్ సెంటర్లోని ఆంధ్ర ప్రైమ్ హాస్పిటల్‌లో ప్రపంచ వైద్యుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. హాస్పిటల్ చైర్మన్ దేగల ప్రభాకర్ వైద్యులతో కలిసి కేకును కట్ చేసి వైద్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా హాస్పిటల్ చైర్మన్ దేగల ప్రభాకర్ మాట్లాడుతూ... వైద్యులను ప్రజలు ప్రత్యక్ష దైవాలుగా భావిస్తారని, వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా వైద్య వృత్తిని అంకితభావంతో నిర్వహించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. సమాజంలో వైద్యులు అందిస్తున్న సేవలకు గుర్తింపుగా, ప్రపంచంలోనే అత్యంత గొప్ప వైద్యులు, బెంగాల్ రెండవ ముఖ్యమంత్రిగా పనిచేసిన డాక్టర్ బీదన్ చంద్రరాయ్ జ్ఞాపకార్థం వారు అందించిన సేవలకు గుర్తుగా వారి జయంతి మరియు వర్ధంతి రోజు అయిన జులై 1న ప్రతి సంవత్సరం దేశంలో జాతీయ వైద్యుల దినోత్సవం జరుపుకుంటున్నట్లు వివరించారు. కనిపించని దేవుడు మనకు జన్మనిస్తే, మన కళ్ళ ముందు కనిపించే వైద్యుడు అనుక్షణం మన ఆరోగ్యాలు కాపాడుతూ ఎన్నో పునర్జన్మలు ప్రసాదిస్తున్నాడని అన్నారు. హాస్పిటల్లోని వైద్యులు అందిస్తున్న సేవలను ఈ సందర్భంగా కొనియాడారు. పేషంట్ల సేవ కోసం, వారి వ్యాధి బాధలను తగ్గించడం కోసం, రోగుల ప్రాణాలను కాపాడి వారి జీవితాలు నిలబెట్టడం కోసం వైద్యులు తమ జీవితాలను అంకితం చేస్తారని అన్నారు. వైద్య వృత్తి నిర్వహణలో భాగంగా ఎంతోమంది వైద్యులు ప్రాణాలను సైతం కోల్పోతున్నా లెక్క చేయరని, అటువంటి వైద్య వృత్తి ఎంతో ఉన్నతమైనదని అన్నారు. వైద్య రంగంలో గొప్ప సేవలు అందించిన అటువంటి వైద్యులను స్మరించుకోవడమే నిజమైన వైద్యుల దినోత్సవం అని అన్నారు.

# అర్హులందరికీ పింఛన్లు ఇస్తాం : యార్లగడ్డ

**●పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నాం**



గన్నవరం (చైతన్యరథం): కుల, మత, రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఎన్టీఆర్ భరోసా పింఛన్లు అందజేస్తామని ప్రభుత్వ విప్ గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు హామీ ఇచ్చారు. గన్నవరం మండలం జక్కులనెక్కలం గ్రామంలో మంగళవారం ఉదయం ఎన్టీఆర్ సామాజిక భరోసా పింఛన్లను పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న యార్లగడ్డ లబ్ధిదారుల ఇళ్ల వద్దకు వెళ్లి వారికి పింఛన్లు అందించారు. ఈ సందర్భంగా వెంకట్రావు మాట్లాడుతూ... తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పింఛన్ మొత్తాన్ని పెంచడంతోపాటు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అంతకు ముందు రెండు నెలల పింఛన్ బ్యాలెన్సు కూడా కలిపి ఇచ్చిన సంగతిని గుర్తు చేశారు. పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా తమ ప్రభుత్వం పాలన సాగిస్తుందన్నారు. గన్నవరం నియోజకవర్గంలోని బాపులపాడు మండలంలో 163, గన్నవరం మండలంలో 132, ఉంగుటూరు మండలంలో 113 మందికి స్పౌజ్ పింఛన్లు మంజూరయ్యాయని వివరించారు. కొత్తగా దరఖాస్తు చేసుకున్న వారికి త్వరలోనే పింఛన్లు మంజూరు చేస్తామని భరోసా ఇచ్చారు. గత పాలకుల అనాలోచిత చర్యల ఫలితంగా అస్తవ్యస్తమైన రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గాడిలో పెడుతున్నారని ఇప్పుడిప్పుడే రాష్ట్రానికి పరిశ్రమలు రావడం ప్రారంభిందని వివరించారు. పరిశ్రమలు ఏర్పాటుతో నిరుద్యోగ సమస్యను పరిష్కరించవచ్చన్న ఆయన గన్నవరం నియోజకవర్గంలో పరిశ్రమలు ఏర్పాటు ఉపందుకున్నట్లు చెప్పారు. నియోజకవర్గంలోని 15 వేల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తానని తాను ఎన్నికల్లో ఇచ్చిన హామీ త్వరలో నెరవేరనుందని యార్లగడ్డ తెలిపారు. రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వానికి ప్రజలందరూ అండగా ఉండి రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములు కావాలని యార్లగడ్డ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా స్థానికుల సమస్యలు అడిగి తెలుసుకున్న యార్లగడ్డ వాటిని పరిష్కరించాలని అధికారులు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో స్వర్ణలత, గన్నవరం మండల టీడీపీ అధ్యక్షులు గూడపాటి తులసి మోహన్, గ్రామ టీడీపీ ప్రెసిడెంట్ బెనర్జీ పార్టీ నాయకులు పిన్నిబోయిన వెంకటేశ్వరరావు తొలిమెల్లి సుబ్రహ్మణ్యం కాటూరి అప్పారావు వీర్ల రాంబాబు నియోజకవర్గ తెలుగుయువత అధ్యక్షుడు పరుచూరి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# నీటి ప్రాజెక్టులను అడ్డుకునే ప్రయత్నం అవివేకం

**● లుక్కా సాయిరాం ప్రసాద్‌గౌడ్ ఆగ్రహం**




విజయవాడ (చైతన్యరథం): పోలవరం - బనకచర్ల ప్రాజెక్టులను అడ్డుకునే ప్రయత్నం చేయడం అవివేకమని రాష్ట్ర పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి లుక్కా సాయిరాం ప్రసాద్ గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం విజయవాడలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఈ ప్రాజెక్టు గోదావరి నదిలో వరదల సమయంలో గానీ, మామూలు సమయాల్లో కూడా దాదాపు 3వేల టీఎంసీల నీరు వృధాగా సముద్రంలో కలిసిపోతున్న విషయం యావత్తు ప్రపంచానికి తెలిసిన విషయమన్నారు. కృష్ణా నదిలో మనకు సరిపోను నీరు అందడం లేదు కాబట్టి, రాయలసీమ ప్రాంతాల్లో కరువు నివారణ కోసం, గోదావరి నదిలో వృధాగా పోతున్న ఇన్ని వేల టీఎంసీలలో కేవలం 200 టీఎంసీలు శ్రీశైలం దిగువన ఉన్న బనకచర్లకు తరలిస్తే ఆ నీటి ద్వారా రాయలసీమ ప్రాంతం మరియు పోలవరం నుండి, బనకచర్ల వరకు నీరు పయనించే మార్గంలో కూడా దుర్భిక్షాన్ని ఎదుర్కొంటున్న ప్రాంతాలు సస్యశ్యామలవుతాయని, దూరదృష్టితో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తన ఆలోచనలతో తన మానస పుత్రికగా భావించి ఈ ప్రాజెక్టుకి అంకురార్పణ చేయడం జరిగిందన్నారు. ఈ ప్రాజెక్ట్ వల్ల దాదాపు 80 లక్షల మందికి తాగునీరు, మూడు లక్షల హెక్టార్ల ఆయకట్టు సాగు అవుతుందన్నారు.

# పెన్షన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే నరేంద్రవర్మ



బాపట్ల మండలం పూండ్ల గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు పెన్షన్ పంపిణీ చేశారు బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ. ఈ కార్యక్రమంలో బావుడా చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు, మార్కెట్ యార్డ్ చైర్మన్ కావూరి శ్రీనివాసరెడ్డి, బాపట్ల నియోజకవర్గం పరిశీలకులు బొంతు శివసామిరెడ్డి, ఎం.ఆర్.ఓ. సలీమా, బాపట్ల మండల పార్టీ అధ్యక్షులు ముక్కామల సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

# తొలిఅడుగు విజయవంతం కావాలి

## మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డిపిలుపు

మార్కాపురం, చైతన్యరథం): ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి మార్కాపురం పట్టణంలోని క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గంలోని క్లస్టర్ ఇంచార్జిలు, యూనిట్లు ఇన్చార్జిలతో సమావేశమయ్యారు. గత వైసీపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని ఆర్థికంగా దివాళా తీయించిందని అయినా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తొలి ఏడాదిలోనే హామీలకు కట్టుబడి కుటుంబంలో ఎంతమంది ఉన్నా అంతమంది విద్యార్థులకు తల్లికి వందనం పథకాన్ని అమలు చేశారన్నారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్లతో వృద్ధులు వితంతువులకు నెలకు 4000 రూపాయలు, దివ్యాంగులకు 6000 రూపాయలు, కిడ్నీ కాలేయం తలసేమియా వ్యాధిగ్రస్తులకు నెలకు పదివేల రూపాయలు, పూర్తి వైకల్యం ఉన్నవారికి 15వేల రూపాయలు మొత్తం రాష్ట్రంలో 65 లక్షల మంది లబ్ధిదారులకు పెన్షన్లు ఇస్తున్నారని అన్నారు. ఎలక్షన్ల హామీ మేరకు అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్‌లు ఇస్తున్నారని అన్నారు. యువతకు 16,347 పోస్టులతో డీఎస్సీ నియామకాలు త్వరలోనే చేపట్టబోతున్నారని, పోలీస్ శాఖలు నియామకాలు జరిపారని, పారిశ్రామిక రంగంలో 8.5 లక్షల మంది ఉద్యోగాల కల్పనకు ఒప్పందాలు జరిగాయని అన్నారు. ఆగస్టు 15 నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సదుపాయం కల్పించబోతున్నారని అన్నారు. రైతు సంక్షేమం కోసం కేంద్రంతోపాటు రాష్ట్ర నిధులు జోడించి అన్నదాత సుఖీభవ పథకం త్వరలోనే ప్రారంభం అవుతుందని అన్నారు. అన్నా క్యాంటీన్లను పునరుద్ధరించి కేవలం ఐదు రూపాయలకే న్యాయమైన భోజనం అందిస్తున్నారని అన్నారు. ఒక్క సంవత్సరంలోనే రాష్ట్రానికి పలు బహుళ జాతి కంపెనీలను తీసుకువచ్చి వేల సంఖ్యలో ఉద్యోగ కల్పన చేశారని అన్నారు. రేపటినుండి నియోజకవర్గం లోని ప్రతి గ్రామ, వార్డ్ అధ్యక్షులు బూత్ కన్వీనర్లు తమ తమ పరిధిలోని బూత్‌లకు వెళ్లి కరపత్రాలు ప్రతి కుటుంబానికి ఇచ్చి తొలి ఏడాది ప్రభుత్వం ఇచ్చిన సంక్షేమ పథకాలు అభివృద్ధి పనుల గురించి వివరించాలని సూచించారు. వీటిని ఆయా యూనిట్, క్లస్టర్ ఇన్చార్జులు పర్యవేక్షించి కార్యక్రమం ప్రతిష్టాత్మకంగా తీసుకొని ప్రతి గ్రామ వార్డుల్లో సంపూర్ణంగా జరిగేటట్లు చూడాలని ఆదేశించారు. సంబంధిత వార్డు గ్రామాలలో ప్రతి కుటుంబానికి దగ్గరకు వెళ్లాలన్నారు.







# ది బెస్ట్‌గా చిల్డ్రన్స్ పార్కును తీర్చిదిద్దుతాం

## పురపాలక మంత్రి నారాయణ వెల్లడి

నెల్లూరు, (చైతన్యరథం): చిల్డ్రన్స్ పార్కును ది బెస్ట్‌గా తీర్చిదిద్దుతామని మంత్రి నారాయణ వెల్లడించారు మంగళవారం ఆయన పార్కును పరిశీలించారు. పార్కులో సమస్యలను మంత్రికి కమిటీ సభ్యులు వివరించారు. పార్కు అభివృద్ధికి చేపట్టాల్సిన పనులపై కమిషనర్ నందన్‌కు పలు సూచనలు చేశారు. స్కేటింగ్ శిక్షణ పొందుతున్న చిన్నారులతో ముచ్చటించారు. స్కేటింగ్ ట్రాక్‌ను కూడా ఆధునీకరిస్తానని హామీ ఇచ్చారు. పార్కు ఆధునీకరణ బాధ్యతను కన్సల్టెన్స్ కి అప్ప చెబుతామన్నారు. కన్సల్టెన్సీ, పార్కు కమిటీ, కార్పొరేషన్ అధికారుల ఏకాభిప్రాయంతో పనులు ప్రారంభిస్తామన్నారు. పార్క్ అభివృద్ధికి కొంత నిధులు ఇచ్చేందుకు ముందుకొచ్చిన రియల్టర్ వెంకటేశ్వర్లుకి అభినందనలు తెలిపారు. కార్పొరేషన్ కూడా కొంత నిధులు కేటాయిస్తుందన్నారు. నెల్లూరులోనే బెస్ట్ పార్కుగా తీర్చిదిద్దుతామన్నారు.

# రాష్ట్రంలోనే మొట్టమొదటిగా పెన్షన్ పంపిణీ

## టీడీడీ నేత డాక్టర్ గణేష్ కుమార్ వెల్లడి

నెల్లూరు, (చైతన్యరథం): మంత్రి పొంగూరు నారాయణ ఆదేశాల మేరకు టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధర్మవరం సుబ్బారావు ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం 6.30 గంటలకే రాష్ట్రంలోనే మొట్టమొదట ఎన్టీఆర్ భరోసా పెన్షన్ లబ్ధిదారులకు అందజేశామని 47 డివిజన్ ఇంచార్జ్ డాక్టర్ గణేష్ కుమార్ వెల్లడించారు. ఆయన వెంట సచివాలయ సెక్రటరీ గుడిపల్లి రమేష్ , బూత్ కన్వీనర్లు నీలకంఠం మునికృష్ణ, కంచి కృష్ణ ఉన్నారు. 47వ డివిజన్ మహాలక్ష్మి గుడి సెంటర్ నుంచి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ ప్రారంభించారు. వృద్ధులకు, వితంతువులకు, వికలాంగులకు, డయాలసిస్ పేషెంట్లకు ధర్మవరం సుబ్బారావ వారివారి ఇళ్లకు వెళ్లి అందజేశారు. ధర్మవరం సుబ్బారావు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పింఛన్లు పంపిణీ ప్రారంభమై ఉదయం 11 గంటలకే 84 శాతం పూర్తియిందన్నారు. ఉదయం నుంచి ఒక పండుగ వాతావరణంలో ఎక్కడ చూసినా అవ్వా తాతల చిరునవ్వులు, పెన్షన్ లబ్ధిదారుల ఆనందంతో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ జరిగిందన్నారు. ఈ వాతావరణంలో వైసీపీ భూస్థాపితం కావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు, కలవకుంట భాస్కర్, సచివాలయ సిబ్బంది మోసెస్, మౌనిక, షేక్ ఫిరోజ్, సునీల్ సింగ్ గౌడ్, సిద్ధ కళాచారి, మా భాష, వీరమల్లు చంద్ర, చిలకపాటి మధు, కంచి రాధాకృష్ణ, మధనం బేటి మునిశేఖర్ , ముని కుమార్, కొత్తూరు శ్వేత, బెల్లంకొండ తులసి సుహాసిని, వందన, చైతన్య, సునీత గణేశన్, లాలాపేట నాగమణి తదితరులు పాల్గొన్నారు.



# రొట్టెల పండుగ దర్గా కమిటీ చైర్మన్‌గా ఖాదర్ బాషా

## కమిటీ సభ్యులతో ప్రమాణం చేయించిన మంత్రి నారాయణ

నెల్లూరు, (చైతన్యరథం): బారాషాహీద్ దర్గా రొట్టెలపండుగ దర్గా కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం మంగళవారం జరిగింది. కార్యక్రమంలో మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ, నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మెన్ అబ్దుల్ అజీజ్, నుడా చైర్మెన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, డిప్యూటీ




మేయర్ రూప్ కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగూరు నారాయణ మాట్లాడుతూ బారాషాహీద్ దర్గా రొట్టెలపండుగకు వచ్చే లక్షలాది మంది భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. బారాషాహీద్ దర్గా ఫెస్టివల్ కమిటీ సభ్యులందరూ ఏ చిన్న పొరపాటు జరగకుండా రొట్టెలపండుగను విజయవంతం చేసి, అందరికీ మంచిపేరు తీసుకురావాలని నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. బారాషాహీదుల ఆశీస్సులు ఉంటేనే దర్గా కమిటీలో చోటు దక్కుతుందని ఫెస్టివల్ కమిటీ ఛైర్మెన్, సభ్యులందరూ అంకితభావంతో, చిత్తశుద్ధితో పనిచేయాలని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి కోరారు. బారాషాహీద్ దర్గా అభివృద్ధికి గత పదేళ్ల నుంచి రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఎనలేని కృషి చేస్తున్నారని నుడా ఛైర్మెన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి పేర్కొన్నారు. గతంలోకంటే మిన్నగా భక్తులు ఎటువంటి ఇబ్బందులు పడకుండా అన్ని ఏర్పాట్లు చేసాంమని రాష్ట్ర వక్ఫ్ బోర్డు ఛైర్మెన్ అబ్దుల్ అజీజ్ వెల్లడించారు.

# వీపీఆర్‌ఎఫ్ ద్వారా నిన్ను ఆదుకుంటాం తల్లీ

## గిరిజన బాలికకు వేమిరెడ్డి దంపతుల పరామర్శ

ఇందుకూరుపేట, (చైతన్యరథం): మండలంలోని కుడితిపాలెం గ్రామం కాకర్లదిబ్బలో చిత్రహింసలకు గురైన బాలికను చెంచమ్మను వీపీఆర్ ఫౌండేషన్ ద్వారా ఆదుకుంటామని వేమిరెడ్డి దంపతులు హామీ ఇచ్చారు. నెల్లూరులోని అపోలో హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న చిన్నారిని ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పరామర్శించారు. చేయని నేరానికి చిన్నారి చెంచమ్మను దారుణంగా హింసించడం అమానుషమన్నారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. అపోలో హాస్పిటల్లో చికిత్స పొందుతున్న చిన్నారిని పరామర్శించి వైద్య ఖర్చులను తామే భరిస్తామన్నారు. చిన్నారి చెంచమ్మ కోలుకున్నాక స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పాఠశాలలో చేర్పించి చిన్నారి బాగోగులు చూస్తామన్నారు. వారివెంట సందర్భంగా దువ్వూరు కళ్యాణ్ రెడ్డి, కోడూరు కమలాకర్ రెడ్డి, ఇందుకూరు పేట టీడీపీ మండల అధ్యక్షుడు ఏకోళ్ళు పవన్ కుమార్ రెడ్డి ఉన్నారు.



# తొలి అడుగులో అంతా ముందడుగేయాలి

## టీడీపీ నేత చేజెర్ల, ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి పిలుపు

కోవూరు, (చైతన్యరథం): నెల్లూరు లోని గొలగమూడి రోడ్డులోని వీపీఆర్ కన్వెన్షన్ సెంటర్లో, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు సన్నాహక సమావేశానికి తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి చేజర్ల వేంకటేశ్వర రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి అయిదు సంవత్సరాల పాలనలో రాష్ట్రం అన్నివిధాలుగా నష్ట పోయిందన్నారు.రాష్ట్రాన్ని అప్పులు మయంచేసి, అన్ని వ్యవస్థలను నిర్వీర్యం చేసారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత, ఈ ఏడాది కాలంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తన అపారమైన అనుభవంతో, కేంద్ర ప్రభుత్వం




సహకారంతో రాష్ట్రంలో నిర్వీర్యం అయిన వ్యవస్థలను గాడిలో పెట్టీ రాష్ట్రాన్ని ప్రగతిపథంలో నడిపుతున్నారన్నారు. ఒకవైపు అబివృద్ధి కార్యక్రమాలను చేపడుతూ, మరో వైపు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నారన్నారు. రాజధాని అమరావతిని పునః నిర్మాణం చేయడంతో పాటు,రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు తీసుకొస్తున్నారన్నారు. రేపటి నుండి రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభం కానున్న సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమములో కోవూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ శ్రేణులు అందరూ భాగస్వామ్యులు అయ్యి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమములో భాగంగా ఇంటింటికీ వెళ్లి, గత ఏడాదిగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను వివరించడంతో పాటు, వారి సమస్యలను తెలుసుకొని, వాటిని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేయాలన్నారు. అదేవిధంగా గత ఏడాదిగా కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి సేవా కార్యక్రమాలను కూడా ఇంటింటికీ వెళ్లినప్పుడు వారికి వివరించాలని కోరారు. ఈ సమావేశంలో నియోజకవర్గ నలుమూలల నుండి పెద్ద తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# చంద్రబాబు చొరవతోనే సాధ్యమవుతున్న అభివృద్ధి

### ఇంటింటికీ సుపరిపాలన ఘనత వివరిద్దాం, మాజీ మంత్రి డాక్టర్ పల్లె, ఎమ్మెల్యే సింధూర రెడ్డి

పుట్టపర్తి, (చైతన్యరథం): ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేక చొరవతో ఆంధ్ర ప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం సుపరిపాలన సాగిస్తోందని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా పుట్టపర్తి నియోజకవర్గంలో బుధవారం నుంచి నిర్వహించే సుపరిపాలన తొలి అడుగు ఇంటింటికీ కూటమి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గ కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడారు. రాష్ట్రంలో అమలు జరుగుతున్న అమరావతి రాజధాని పోలవరం నిర్మాణంతో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాలు సంక్షేమ పథకాలు దేశానికి ఆంధ్రప్రదేశ్ రోల్ మోడల్ గా నిలుస్తుందని పేర్కొన్నారు. గత ఐదేళ్ల వైసిపి పాలనలో టిడిపి కార్యకర్తలు ఎన్నో ఇబ్బందులు, కష్టాలను ఎదుర్కొన్నారని అలాంటి పరిస్థితులు మళ్లీ రాష్ట్రంలో రాకూడదన్నారు. కూటమి ప్రభుత్వంలో ఈ ఏడాదిలో అమలు చేసిన అనేక సంక్షేమ పథకాలు, అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత



కార్యకర్తలతో పాటు టీడీపీ బూత్ కమిటీ , గ్రామ కమిటీ, సాధికార కమిటీ సభ్యులపై ఉందన్నారు. ప్రజలకు ఈ ప్రభుత్వం చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ఇంటింటికీ వెళ్లి చేసిన పనులను వివరిద్దామని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పిలుపునిచ్చారు. నియోజకవర్గంలో సుమారు 18 కోట్లతో గుంతలు లేని రోడ్లను చేపట్టామని తెలిపారు. ఇంకా అనేక కార్యక్రమాలు చేపట్టామని చేసిన అభివృద్ధి పనులను కార్యకర్తలకు వెల్లడించారు. అయితే అందరం కలిసికట్టుగా ఐక్యమత్యంతో గ్రామాలను అభివృద్ధి చేస్తున్నామని పిలుపునిచ్చారు. భవిష్యత్తులో జరిగే అభివృద్ధి పనులను ఆయా గ్రామాల్లో కార్యకర్తలతో చర్చించి వారికి ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చి ఆదుకుంటామని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఆగస్టు రెండు వరకు వారి గ్రామాల్లో ప్రభుత్వం చేసిన సుపరిపాలన లో తొలి అడుగు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో చేపట్టిన అభివృద్ధిని ఇంటింటికి తీసుకెళదామని డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పిలుపునిచ్చారు. అనంతరం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా పుట్టపర్తి నియోజకవర్గానికి చెందిన ఆంజనేయులు కు 93 వేలు , మీర్జాపురానికి చెందిన ఆదినారాయణ రెడ్డి కి 1,54,017 కొత్తచెరువు చెందిన అజయ్ కి 85000 ముఖ్యమంత్రి ఆర్థిక సహాయ నిధి నుంచి చెక్కులను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి పట్టణ కన్వీనర్ బోయ రామాంజనేయులు బుక్కపట్నం కన్వీనర్ మల్రెడ్డి కొత్తచెరువు కన్వీనర్ రామకృష్ణ ,విజయకుమార్, టీడీపీ సీనియర్ నాయకులు సాలక్క గారి శ్రీనివాసులు, మాజీ జడ్పిటిసి చెన్నకేశవులు, గంగాధర్, పుల్లప్ప శ్రీరామ్ రెడ్డి, బెస్త చలపతి కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి సుపరిపాలనలో తొలిఅడుగు

### జిల్లా టీడీపీ అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్




అనంతపురము, (చైతన్యరథం): ఏడాది కాలంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను అనంతపురము జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలో ఎమ్మెల్యేలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకువెళ్లాలని అనంతపురము జిల్లా పార్టీ అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్ పిలుపునిచ్చారు. సీఎం నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ఏడాది కాలంగా ప్రభుత్వం ఎన్నో మంచి పనులు జరిగాయన్నారు. వాటిని ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, ప్రత్యర్థులు రాష్ట్రాన్ని ఇబ్బంది పెట్టేలా చేస్తున్న కుట్రలను కూడా వారికి వివరించాలన్నారు. గతంలో అభివృద్ధి, సంక్షేమ రెండు అమలు చేసినా చెప్పుకోలేక 2019 ఎన్నికల్లో లో నష్టపోయామన్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకునే ఎప్పటికప్పుడు చేసిన పనిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని అధిష్టానం నిర్ణయించిందన్నారు. గత వైసీపీ హయంలో రాష్ట్ర బ్రాండ్ ఇమేజ్ దెబ్బతిందని, కూటమి ప్రభుత్వంపై ఉన్న నమ్మకంతోనే పారిశ్రామిక వేత్తలు ఈ ఏడాదిలో రూ.9.34 వేల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు చేసుకున్నారని వెల్లడించారు. దీని ద్వారా 8.50 లక్షల ఉద్యోగాలు వస్తాయని, టీసీఎస్, గూగుల్, కాగ్నిజెంట్ తదితర కంపెనీలు రాష్ట్రానికి తరలివచ్చాయని తెలిపారు.

# చేసిందే చెబుదాం రండి

### మడకశిల ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు పిలుపు

మడకశిర, (చైతన్యరథం): 164 స్థానాల్లో విజయ దుందుభి మోగించి, రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కూటమి పాలనతో ప్రజలకు సుపరిపాలన, స్వేచ్ఛ రెండూ లభిస్తున్నాయని మడకశిర ఎమ్మెల్యే టీటీడీ పాలకమండలి సభ్యులు ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు పేర్కొన్నారు సుపరిపాలనలో తొలి అడుగు శిక్షణ కార్యక్రమాన్ని మడకశిరలోని ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, పార్టీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాసమూర్తిలతో కలిసి తమ క్యాంపు కార్యాలయంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలతో ఎమ్మెల్యే మాట్లాడుతూ.... వైసీపీ పాలనలో రాష్ట్ర ప్రజలు వాక్కు స్వాతంత్ర్యం, స్వేచ్ఛగా బ్రతికే హక్కును కోల్పోయారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో ప్రజలు భయం గుప్పిట్లో బిక్కు బిక్కుమంటూ జీవనం కొనసాగించాల్సి వచ్చిం అరాచక పాలనను నిలదీసిన వారిపై అక్రమ కేసులు, నిర్బంధాలు, కక్షసాధింపులు, వేధింపులు, హత్యలు, ఆస్తుల విధ్వంసం వంటి దుర్మార్గాలకు వైసీపీ పాలకులు పాల్పడ్డారు. రాష్ట్ర మహిళల మాన, ప్రాణాలకు రక్షణ లేకుండా పోయింది. రైతులు ఆత్మహత్యల బాట పట్టినా కనీసం నాటి పాలకులు పట్టించుకోలేదు. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక అల్లాడిపోయారు. ఇలాంటి క్లిష్టతరమైన పరిస్థితుల్లో రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో ముందుకు నడుపుతోందన్నారు. వైసీపీ పాలకుల చేతిలో దోపిడీకి గురైన రాష్ట్ర ఖజానాను తిరిగి నింపేందుకు పెట్టుబడులను సాధించేందుకు కూటమి ప్రభుత్వం అహర్నిశలు శ్రమిస్తోంది. కేవలం 365రోజుల కూటమి ప్రభుత్వ పాలనలో 95 దిగ్గజ కంపెనీలను తీసుకొచ్చి రూ.5.34లక్షల కోట్ల పెట్టుబడులు సాధించాం. రాష్ట్ర యువతకు ఐదేళ్లలో 20లక్షల ఉద్యోగాలు ఇస్తామన్న హామీని నెరవేర్చే దిశగా ఇప్పటి వరకు తెచ్చిన పెట్టుబడుల ద్వారా 4,73,000 ఉద్యోగాలను సాధించాం. వీటిలో మూడొంతులు రూ.3,19,217కోట్ల పెట్టుబడులు, 3,50,573 ఉద్యోగాలు రాయలసీమ యువతకు కేటాయించిందన్నారు.కూటమి సంక్షేమం, అభివృద్ధిని చూసి ఓర్వలేని వైసీపీ పాలకులు ప్రభుత్వంపై విషప్రచారం చేస్తున్నారన్నారు.



### నెల రోజులపాటు ప్రజల్లోకి ప్రజా ప్రతినిధులు

పుట్టపర్తి, (చైతన్యరథం): తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం 30 రోజుల పాటు రాష్ట్ర వ్యాప్తంగా సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమం జరుగుతుందని శ్రీ సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు వడ్డే అంజనప్ప వెల్లడించారు. నియోజకవర్గంలోని ప్రతి ఇంటికీ బూత్‌కమిటీ సభ్యులు వెళ్లి టీడీపీ ఈ ఏడాదిలో అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తూ కరపత్రాన్ని పంపిణీ చేస్తారన్నారు.



## మౌలిక సదుపాయాలకు ప్రత్యేక ప్రాధాన్యత

### అంగన్వాడీ కేంద్రాలకు ఎలక్ట్రిక్‌కుక్కర్లు, స్టౌలు పంపిణీ చేసిన మంత్రి సవిత

పెనుకొండ, (చైతన్యరథం): నియోజకవర్గం క్యాంపు కార్యాలయంలో అంగన్వాడీ కేంద్రాలకు మంజూరైన ఎలక్ట్రికల్ కుక్కర్లు, స్టవ్‌లు మంత్రి సవిత పంపిణీ చేశారు. దీనితో పాటు ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రానికి కావాల్సిన అనేక మౌలిక సదుపాయాలు తాగునీరు, టాయిలెట్స్ కరెంట్ పెద్ద ఎత్తున అంగన్వాడీ కేంద్రాలకు సమకూర్చిందన్నారు. ఈ కార్యక్రమంలో సీడీపీఓ ఐసీడీస్ కాశీబుగ్గ, సూపర్ వైజర్లు, అంగన్వాడీ కార్యకర్తలు, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కార్యకర్తలకు అండగా టీడీపీ

### ఎమ్మెల్యే పరిటాల సునీత వెల్లడి

రాప్తాడు, (చైతన్యరథం): నియోజకవర్గం, ఆత్మకూరు మండలం, సింగంపల్లి తండాకు చెందిన ఆదినారాయణ భార్య అరుణమ్మ, కూడేరు - సింగంపల్లి గ్రామాల మధ్య జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించగా తెదేపా సభ్యత్వం కలిగిన ఆమె కుటుంబానికి చంద్రన్న ప్రమాద బీమారూ. 5లక్షలు మంజూరు కాగా, అనంతపురం క్యాంప్ కార్యాలయంలో రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ కలసి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు.



## నేటి నుంచి సుపరిపాలనలో తొలిఅడుగు

### శ్రేణులకు దిశానిర్దేశం చేసిన ఎమ్మెల్యే బుడ్డా

శ్రీశైలం, (చైతన్యరథం): వేల్పనూరులో నియోజకవర్గ ముఖ్య నాయకులు, మండల పార్టీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు క్లస్టర్, యూనిట్ బూత్ కన్వీనర్లతో సమావేశం నిర్వహించి, నేటి నుంచి ప్రారంభమయ్యే సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంపై శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి దిశానిర్దేశం చేశారు.



## ఇంటింటికీ సుపరిపాలనలో తొలిఅడుగు

### పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి పిలుపు

పాణ్యం, (చైతన్యరథం): సుపరిపాలనలో తొలి అడుగు, ఇంటింటికీ కార్యక్రమంలో భాగంగా కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు తెలియజేయడం పై పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి మంగళవారం మాధవీ నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఓర్వకల్లు, కల్లూరు మండలాలు, కల్లూరు అర్బన్ ఇన్చార్జిలు, యూనిట్ ఇంచార్జి లు, క్లస్టర్ ఇంచార్జిలు, మండల కన్వీనర్లు, ముఖ్య నాయకులతో నిర్వహించారు. సుపరి పాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ తిరిగి ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు, టీడీడీ బోర్డు మెంబర్ మల్లెల రాజశేఖర్ పాణ్యం నియోజకవర్గం పరిశీలకులు అదేన్న, రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్, కల్లూరు మండల అధ్యక్షుడు రామాంజనేయులు, ఓర్వకల్లు మండలం అధ్యక్షుడు గోవింద్ రెడ్డి, కల్లూరు, ఓర్వకల్లు మండలాలు, కల్లూరు అర్బన్ వార్డ్ ఇంచార్జిలు, యూనిట్ ఇంచార్జిలు, క్లస్టర్ ఇంచార్జిలు, ముఖ్య నాయకులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.



# కొత్త ఆవిష్కరణలకు కేంద్రం గ్రీన్ సిగ్నల్

*- వివరాలు వెల్లడించిన అశ్వనీ వైష్ణవ్*



కేంద్ర క్యాబినెట్ పలు కీలక నిర్ణయాలకు ఆమోదం తెలిపింది. పరిశోధనాభి వృద్ధి, ఆవిష్కరణల రంగంలో ప్రైవేటు రంగాన్ని ప్రోత్సహించడమే లక్ష్యంగా పరిశోధన-అభివృద్ధి- ఆవిష్కరణ పథకానికి ఆమోదం తెలిపింది. ఈ స్కీమ్‌కు రూ. లక్ష కోట్లు కేటాయింపునకు పచ్చజెండా ఊపింది. ఆర్డీఐలో ప్రైవేటు రంగ పెట్టుబడులను ప్రోత్సహించేందుకు తక్కువ వడ్డీ రేటు లేదా వడ్డీ రహిత దీర్ఘకాలిక ఫైనాన్సింగ్ లేదా రీఫైనాన్సింగ్ అందించడమే ఈ పథకం లక్ష్యమని కేంద్రం పేర్కొంది. ప్రైవేట్ రంగం నిధుల విషయంలో ఎదుర్కొనే అడ్డంకులు, సవాళ్లను అధిగమించేందుకు దీన్ని రూపొందించినట్లు తెలిపింది. ప్రధానమంత్రి అధ్యక్షతన ఉన్న అనుసంధన్ జాతీయ పరిశోధనా ఫౌండేషన్ పాలక మండలి ఆర్డీఐ పథకానికి దిశానిర్దేశం చేస్తుందని పేర్కొంది. కేంద్ర క్యాబినెట్ నిర్ణయాలను కేంద్ర సమాచార ప్రసార శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ మీడియాకు వెల్లడించారు. దేశంలో క్రీడా మౌలిక సదుపాయాలు పెంచడం, క్రీడాకారుల సమగ్రాభివృద్ధే లక్ష్యంగా జాతీయ క్రీడా విధానం -2025కు కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. దీంతో పాటు ఉపాధి ఆధారిత ప్రోత్సాహకాల పథకాన్ని ఆమోదించింది. తద్వారా తయారీ రంగంలో ఉపాధి కల్పించే పరిశ్రమలకు ప్రోత్సాహం ఇవ్వనుంది. రెండేళ్ల కాలపరిమితిలో ఎంప్లాయిమెంట్ లింక్డ్ ఇన్సెంటివ్ స్కీము ప్రకటించిన కేంద్రం, ఈ పథకానికి 99,446 కోట్లు కేటాయిస్తున్నట్లు తెలిపింది. అలాగే, తమిళనాడులోని పరమకుడి-రామనాథపురం హైవే విస్తరణకు కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ఈ ప్రాజెక్టు కింద 46.7 కి.మీల పొడవైన రహదారి నిర్మాణానికి రూ.1853 కోట్ల వ్యయం చేయనుంది.

# అంతా ఉత్తిదే.. ఆవేళలో నేనక్కడే ఉన్నా : జైశంకర్

## భారత్, పాక్ యుద్ధాన్ని ఆపానని ట్రంప్ డాంబికాలకు చెక్



వాణిజ్య ఒప్పందాన్ని చూపి.. భారత్-పాక్ మధ్య యుద్ధాన్ని అపానని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ చేసుకుంటున్న ప్రచారాన్ని భారత విదేశాంగ మంత్రి జైశంకర్ కొట్టి పడేశారు. ఐరాసలో జరిగిన ఓ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ... ట్రంప్ చెప్తున్న మాటలన్నీ ఉత్తివే అని అమెరికా ఉపాధ్యక్షుడు వాన్స్, ప్రధాని మోదీతో చర్చలు జరిపేటప్పుడు తాను మోదీ పక్కనే ఉన్నానని తెలిపారు. కాల్లోవాన్స్ పాక్. భారత్‌పై పెద్ద ఎత్తున దాడి చేసే అవకాశం ఉందని చెప్పారని... కానీ మోదీ ఆయన మాటలను పట్టించుకోలేదని పేర్కొన్నారు. పాక్, భారత్‌పై దాడి చేస్తే.. దానికి దీటుగా ఎదురు దాడులు చేస్తామని వాన్స్‌తో మోదీ చెప్పారని అన్నారు. అనంతరం పాక్ చేసిన దాడులను భారత సైన్యం ఎంతో అవలీలగా తిప్పికొట్టిందని తెలిపారు. అమెరికా, భారత్ మధ్య జరుగుతున్న వాణిజ్య చర్చలపై పాక్‌తో నెలకొన్న ఉద్రిక్తతల ప్రభావం ఏమాత్రం లేదని స్పష్టం చేశారు. భారత్ ఎప్పటికీ అణ్వస్త్ర బెదిరింపులకు లొంగదని జైశంకర్ పేర్కొన్నారు. పాక్ అణ్వాయుధ బ్లాక్ మెయిల్స్‌కు లొంగకుండా భారత సైన్యం ఆపరేషన్ సిందూర్‌తో ఉగ్రవాదులకు తగిన బుద్ధి చెప్పిందని అన్నారు. పాక్ కారణంగా దేశం ఇటీవల వరుసగా.. ఉగ్రదాడులను ఎదుర్కోవాల్సి వచ్చిందని విమర్శించారు. పహల్గాం ఉగ్రదాడిని ఆర్థిక యుద్ధ చర్యగా అభివర్ణించారు. జమ్మూకశ్మీర్ అభివృద్ధి చెందడాన్ని చూడలేకే అక్కడ పర్యాటకాన్ని దెబ్బతీయాలనే కుట్రతో ఉగ్రవాదులు పహల్గాం దాడికి పాల్పడ్డారని అన్నారు. అటువంటి ఉగ్రవాదులను పాక్ పోషిస్తూ వారికి ఆర్థిక సహాయం అందిస్తోందని మండిపడ్డారు. ఐక్యరాజ్య సమితి ఆంక్షల జాబితాలోని కరడుగట్టిన ఉగ్రవాదులంతా పాకిస్థాన్లోనే ఉన్నారన్నారు. పట్టపగలే ఆ దేశంలోని పెద్దపెద్ద నగరాల నుంచే కార్యకలాపాలు నిర్వహిస్తున్నారని జైశంకర్ అన్నారు. ఉగ్రవాదులు ఎక్కడ ఉంటారో.. ఏ చర్యలకు ఒడిగడుతున్నారో తెలుసని పేర్కొన్నారు. పాక్ ఆర్మీ సరిహద్దుఉగ్రవాదంలో పీకల్లోతు కూరుకుపోయిందని వెల్లడించారు. ఉగ్రవాదులు, వారికి సహకరించే ప్రభుత్వాలకు భారత్ తగిన శిక్ష విధిస్తుందని స్పష్టం చేశారు. భారత్- పాక్ మధ్య ఉద్రిక్తతల విషయంలో ప్రపంచ దేశాలు ఆందోళన వ్యక్తం చేసినప్పటికీ దాయాది దేశం భారత్‌కు వ్యతిరేకంగా చర్యలు తీసుకుంటుంటే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. దేశ ప్రజలను రక్షించుకోవడానికి మోదీ ప్రభుత్వం ఎంత దూరమైనా వెళ్లేందుకు సిద్ధంగా ఉందన్నారు.

# కాదేదీ అక్రమానికి అనర్హం

### భారత వాయుసేన రన్వేను అమ్మేసిన తల్లీ తనయులు

### తాజాగా వెలుగులోకి వచ్చిన వ్యవహారం

స్వాతంత్ర్యం అనంతరం జరిగిన మూడు యుద్ధాల్లో భారత వాయుసేనకు సేవలు అందించిన ఓ కీలక రన్వేను నకిలీ పత్రాలతో అక్రమార్కులు విక్రయించారు. ఈ ఘటన పాక్ సరిహద్దు పంచుకొనే పంజాబ్‌లోని ఫిరోజ్‌పూర్‌లో చోటుచేసుకొంది. 1997లో జరిగిన ఈ అక్రమాలు తాజాగా వెలుగు చూశాయి. పాకిస్థాన్‌కు అత్యంత సమీపంలోని పట్టూవాలా అనే గ్రామంలో భారత వాయుసేనకు ఓ రన్‌వే ఉంది. ఇది 1962లో భారత్-చైనా యుద్ధం, 1965,1971లో పాక్‌తో జరిగిన యుద్ధాల్లో చాలా కీలక పాత్ర పోషించింది. దుమిని వాలా గ్రామానికి చెందిన ఉషా అన్సాల్, ఆమె కుమారుడు నవీన్ చందు స్థానిక అధికారులతో కుమ్మక్కై ఈ రన్‌వే ఉన్న భూమి పేరిట తప్పుడు పత్రాలు సృష్టించారు. 1997లో వేరే వ్యక్తులకు దీనిని విక్రయించారు. నిషాన్ సింగ్ అనే విశ్రాంత రెవెన్యూ ఉద్యోగి ఈ వ్యహారంపై అధికారులను అప్రమత్తం చేశారు. అయినా ఏళ్ల పాటు చర్యలు తీసుకోకుండా జాప్యం చేశారు. కానీ, 2021లో హల్వార ఎయిర్‌ఫోర్సు స్టేషన్ కమాండెంట్, ఫిరోజ్‌పూర్‌లో కమిషనర్ దీనిపై లేఖ రాశారు. అయినా చర్యలు శూన్యం. దీంతో నిషాన్సింగ్ ఏకంగా దర్యాప్తునకు ఆదేశాలు కోరుతూ హైకోర్టును ఆశ్రయించారు. ఆ తర్వాత దర్యాప్తులో 1997లో ఈ భూమిపై పలువురికి అమ్మకాలు జరిగినట్లు డీడ్లు తెరపైకి వచ్చాయి. కానీ, ఎక్కడా వాయుసేన పేరు మాత్రం లేదు. దీంతో కోర్టు 2025 మే నెలలో ఈ భూమిని తిరిగి రక్షణశాఖకు అప్పగించింది. దీనిపై విజిలెన్స్ అధికారులు దర్యాప్తు చేపట్టాలని న్యాయస్థానం ఆదేశించింది. ఈ భూమిని రెండో ప్రపంచ యుద్ధం కోసం బ్రిటిష్ ప్రభుత్వం 1945 మార్చి 12న తీసుకొన్నట్లు విజిలెన్స్ బ్యూరో దర్యాప్తులో తేలింది. నాటినుంచి వాయుసేన అధీనంలోనే ఉన్నట్లు వెల్లడించింది.

# నిండు నూరేళ్లు కాదు రెండు నూర్ల పంట

*- యోగా గురువు బాబా రాందేవ్ విశ్లేషణ*



మనిషి ఆయుర్దాయం అందరూ అనుకుంటున్నట్లు వందేళ్లు కాదని యోగా గురు బాబా రాందేవ్ పేర్కొన్నారు. నటి షఫాలీ జరివాలా అకస్మిక మరణం తర్వాత.. ఆమె వినియోగించిన యాంటీ ఏజింగ్ ట్యాబెట్లపై తీవ్రస్థాయిలో చర్చ మొదలైంది. ఈ క్రమంలో రాందేవ్ మీడియాతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు.

మానవుడి సహజ జీవితకాలం 100 ఏళ్లు కాదు. కనీసం 150-200 ఏళ్ల వరకు ఉంటుంది. ఇటీవల కాలంలో మనం మెదడు, గుండె, కళ్లు, కాలేయంపై ఎక్కువ ఒత్తిడి పెడుతున్నాం. ప్రజలు ఇప్పుడు 100 ఏళ్లు తినాల్సిన ఆహారాన్ని కేవలం 25 ఏళ్లలోనే తీసుకుంటున్నారు' అని రాందేవ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా అందరికీ ఆహార క్రమశిక్షణ, మంచి జీవనశైలి ముఖ్యమని నొక్కి చెప్పారు. తనకు ఇప్పుడు 60 ఏళ్ళు దాటాయని, అయినా నిత్యం యోగా చేయడం, మంచి ఆహారం, జీవనశైలి. కారణంగా ఆరోగ్యంగా ఉన్నానని తెలిపారు. 2021లో గుండెపోటుతో మృతిచెందిన నటుడు. సిద్దార్థ్ శుక్లా, ఇటీవల మరణించిన నటి షఫాలీ గురించి మాట్లాడుతూ.. మానవ శరీరం లోపలి నుంచి బలంగా ఉండాలన్నారు. మన శరీరంలో ప్రతీ కణానికి సహజమైన జీవితకాలం ఉంటుందని తెలిపారు. దానిపై ప్రభావం పడేలా ఏదైనా చేసినప్పుడు అది అంతర్గతంగా ఇబ్బందులు తలెత్తేలా చేస్తుందన్నారు. ఫలితంగా గుండెపోటు వంటి పరిస్థితులు వస్తాయన్నారు. షఫాలీ గత శుక్రవారం రాత్రి అస్వస్థతకు గురవడంతో ఆమె భర్త పరాగ్ ఆస్పత్రికి తీసుకెళ్లారు. కార్డియాక్ అరెస్టుతో ఆమె మృతి చెందినట్లు తొలుత వార్తలు (వచ్చినప్పటికీ.. కుటుంబసభ్యులు దాన్ని ధ్రువీకరించలేదు. ఈ క్రమంలో ఆమె యాంటీ ఏజింగ్ ట్యాబ్లెట్లు సహా పలు రకాల మందులను తీసుకున్నట్లు పోలీసులు దర్యాప్తులో గుర్తించారు. ఆస్పత్రికి తరలించే ముందు ఖాళీ కడుపుతో ట్యాబ్లెట్లను తీసుకోవడం వల్లే షఫాలీకి రక్తపోటు తగ్గిపోయి ఉండొచ్చని వెల్లడించారు.

# డీకే సంయమనం... సిద్ధూ స్థానం సుస్థిరం!

### కర్ణాటక సీఎం సీటు మార్పు వ్యవహారం



కర్ణాటకలో ముఖ్యమంత్రి మార్పు అంశం చర్చనీయాంశంగా మారింది. రెండుమూడు నెలల్లో ఉప ముఖ్యమంత్రిగా ఉన్న డీకే శివకుమార్ సీఎంగా బాధ్యతలు స్వీకరిస్తారని వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. మద్దతుగా 100 మంది ఎమ్మెల్యేలు ఉన్నారని ఎమ్మెల్యే ఇక్బాల్ హుస్సేన్ పేర్కొన్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో డీకే జాతీయ మీడియా సంస్థతో మాట్లాడారు. "నా తరపున ఎమ్మెల్యేలు మాట్లాడాలని కోరుకోవడం లేదు. 2028లో రాష్ట్రంలో జరిగే ఎన్నికలపైనే నేతల దృష్టి ఉండాలి. నేను తొలుత పార్టీ కార్యకర్తను. అన్నింటి కంటే పార్టీనే ముఖ్యం. అధిష్టానం ఆదేశాలు, పార్టీ మ్యానిఫెస్టో ఆధారంగా కాంగ్రెస్ ఎమ్మెల్యేలంతా తమ నియోజకవర్గాల్లో పనిచేయాలి. పార్టీలో ఎలాంటి వర్గాలు లేవు. మల్లికార్జున ఖర్గే నేతృత్వంలోని ఒక కాంగ్రెస్ మాత్రమే ఉంది" అని అన్నారు. ఆయన వ్యాఖ్యలను బట్టి సీఎం కలను మరొకసారి వెనక్కి తీసుకున్నారని తెలుస్తోంది. రాష్ట్రంలో నాయకత్వ మార్పులేదని కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ రణదీప్ సూర్జేవాలా కూడా వెల్లడించారు. ఈ ఊహాగానాల వెనక భాజపా కుట్ర ఉందని విమర్శించారు. తమ ప్రభుత్వం ఇచ్చిన గ్యారంటీలు నిలిచిపోవాలని ఆ పార్టీ కోరుకుంటోందన్నారు. కర్ణాటక కాంగ్రెస్‌లో వినిపిస్తోన్న అసమ్మతి స్వరాల వేళ అధిష్టానం ఆయనను రాష్ట్రానికి పంపింది. ఈ నేపథ్యంలో మీడియాతో మాట్లాడుతూ నాయకత్వ మార్పు ఉండదని స్పష్టం చేశారు.

***సిద్ధూకు లాటరీ తగిలింది....!***

రాష్ట్ర కాంగ్రెస్‌లో అంతా ఓకే అని సూరేవాలా, డీకే ప్రకటించిన తరుణంలో ఓ వీడియో వెలుగులోకి వచ్చింది. అందులో సీనియర్ నేత బీఆర్ పాటిల్ ఎవరితోనో ఫోన్లో మాట్లాడటం కనిపించింది. "సిద్ధరామయ్యకు లాటరీ తగిలింది. ఆయన్ను సోనియాగాంధీకి పరిచయం చేసింది నేను. ఆయన అదృష్టం బాగుండి సీఎం అయ్యారు. నాకు ఏ గాడ్ ఫాదర్ లేరు. నేను సూర్జేవాలను కలిశాను. చెప్పాల్సిందంతా చెప్పాను. ఏం జరుగుతుందో చూద్దాం" అని ఫోన్ మాట్లాడారు. ఇప్పుడు ఇది రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

## పోలీసులు దేవుళ్లు కారు

# తప్పంతా ఆర్సీబీదే

### బెంగళూరు రద్దీ సంఘటన కోర్టు సంచనలన వ్యాఖ్యలు - ఐపీఎస్ సస్పెన్షన్ రద్దు

బెంగళూరులో ఇటీవల చోటుచేసుకున్న తొక్కిసలాట ఘటనకు సంబంధించి సెంట్రల్ అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్ కీలక వ్యాఖ్యలు చేసింది. అక్కడ లక్షల సంఖ్యలో అభిమానులు గుమిగూడటానికి రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరునే కారణమని ప్రాథమికంగా తెలుస్తోందని పేర్కొంది. ఈ క్రమంలో అవసరమైన భద్రతా ఏర్పాట్లు చేసేందుకు పోలీసులకు తగిన సమయం లభించలేదని అభిప్రాయపడింది. ఈ సందర్భంగా ఓ ఐపీఎస్ అధికారి సస్పెన్షన్‌ను రద్దు చేసింది. మూడు నుంచి ఐదు లక్షల మంది ప్రజలు గుమిగూడటానికి ఆర్సీబీనే కారణమని ప్రాథమికంగా తెలుస్తోంది. పోలీసుల నుంచి అవసరమైన అనుమతులు వాళ్ళు తీసుకోకుండా గందరగోళం సృష్టించారు. అకస్మాత్తుగా సోషల్ మీడియాలో పోస్టు చేయడంతో భారీ సంఖ్యలో అభిమానులు అక్కడికి తరలివచ్చారు. అంత తక్కువ సమయంలో భద్రతా ఏర్పాట్లు చేస్తారని పోలీసుల నుంచి ఆశించలేం" అని ట్రిబ్యునల్ పేర్కొంది. బెంగళూరు తొక్కిసలాట అనంతరం సస్పెన్షన్‌కు గురైన ఐపీఎస్ అధికారి వికాస్ కుమార్, తనపై చర్యలను సవాలు చేస్తూ క్యాట్‌ను ఆశ్రయించారు. దీనిని విచారించిన క్యాట్ (బెంగళూరు బెంచ్) పోలీసులు కూడా మానవులేనని, భగవంతులు కారని పేర్కొంది. వాళ్ల దగ్గర మంత్రదండాలేమీ లేవని వ్యాఖ్యానించింది. భారీ సంఖ్యలో తరలివచ్చే వారిని నియంత్రించేందుకు ఏర్పాట్లు కూడా అదే స్థాయిలో అవసరమని, ఈ కేసులో పోలీసులకు సరైన సమయం ఇవ్వలేదనే విషయం స్పష్టమవుతోందని పేర్కొంటూ ఐపీఎస్ సస్పెన్షన్‌ను రద్దు చేసింది.

# మళ్లీ.. తలెత్తిన వివాదం!





- బిగ్ బ్యూటిఫుల్ బిల్లుపై మస్క్ వరుస పోస్టులు
- కొత్త పార్టీ పెట్టి సమయమంటూ హెచ్చరికలు
- ఎలాన్ పోస్టులపై శ్వేతసౌధం తీవ్ర ఆగ్రహం
- లెక్కలేనన్ని రాయితీలు పొందావంటూ ట్రంప్ పోస్టు
- లేదంటే, దుకాణం సర్దేసేవాడివంటూ ఎద్దేవా
- రాయితీలు కత్తిరించుకోమంటూ ఎలాన్ మళ్లీ పోస్టు

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, బిలియనీర్ ఎలాన్ మస్క్ మధ్య వివాదం ముదురుతోంది. టెస్లా అధినేత హెచ్చరికలకు శ్వేతసౌధం నుంచి తీవ్రస్థాయిలో ప్రతిస్పందన వచ్చింది. ట్రంప్ మాట్లాడుతూ "మానవ చరిత్రలో ఎవరూ పొందనంత రాయితీలను ఎలాన్ మస్క్ తీసుకొంటున్నారు" అని ఆరోపించారు. ఒకవేళ అవి లేకపోతే అతడు దుకాణం మూసుకొని వెళ్లాల్సిందేనని చెప్పారు. తాజాగా ఆయన మస్క్ ఆరోపణలపై స్పందిస్తూ ట్రూత్‌లో పోస్టు పెట్టారు. "కొన్నాళ్ల క్రితం వరకు అధ్యక్షుడిగా నాకు అతడు బలమైన మద్దతిచ్చారు. అప్పటికే నేను విద్యుత్తు వాహనాలను తప్పనిసరి చేయడాన్ని వ్యతిరేకిస్తున్న విషయం ఎలాన్‌కు బాగా తెలుసు. ఎలక్ట్రిక్ కార్లు మంచివే కానీ, ప్రతిఒక్కరూ వాటినే కొనాలని బలవంతం చేయలేము. ఇప్పటివరకు మానవ చరిత్రలో ఎవరూ పొందనంత సబ్సిడీని ఎలాన్ అందుకొన్నారు. ఆ రాయితీలే లేకపోతే ఆయన దుకాణం సర్దుకొని దక్షిణాఫ్రికాలోని ఇంటికి పోవాల్సి వచ్చేదేమో. ఇకపై రాకెట్, ఉపగ్రహ ప్రయోగాలు.. ఎలక్ట్రిక్ కార్ల ఉత్పత్తులు ఉండవు. మన దేశం మరింత సొమ్మును ఆదా చేసుకొంటుంది. ఈ అంశాన్ని డోజ్ పరిశీలించాలి. చాలా పెద్ద మొత్తం ఆదా అవుతుంది" అని ట్రూత్‌లో పేర్కొన్నారు. అమెరికా చట్ట సభల్లో 'వన్ బిగ్ బ్యూటిఫుల్' బిల్లును ఆమోదిస్తే.. తానే కొత్త రాజకీయ పార్టీని ఏర్పాటుచేస్తానని మస్క్ ప్రకటించారు. బిగ్ బ్యూటిఫుల్ బిల్లుపై మస్క్ మొదటి నుంచీ వ్యతిరేకంగా ఉన్న సంగతి తెలిసిందే. ఇది అమెరికా అప్పును ఐదు ట్రిలియన్ డాలర్లకు చేరుస్తుందని ఆందోళన వ్యక్తంచేశారు. ఈ వ్యతిరేకత నేపథ్యంలో అధ్యక్షుడికి, టెస్లా అధినేతకు మధ్య విభేదాలు కూడా తలెత్తాయి. ఇటీవల ఈ బిల్లుకు సెనెట్లో ఆమోదం లభించిన సంగతి తెలిసిందే. తాజాగా ఈ బిల్లుపై విరుచుకుపడుతూ మస్క్ ఎక్స్ వేదికగా వరుస పోస్టులు పెట్టారు. తొలుత 'బిల్లుకు ఆమోదం లభిస్తే మరుసటి రోజే కొత్త పార్టీ ఏర్పాటు చేస్తానంటూ' హెచ్చరికలూ చేశారు. సామాజిక సంక్షేమ కార్యక్రమాలని తగ్గించి.. అమెరికన్ల రుణాన్ని పెంచే ఈ ప్రజాదరణలేని బిల్లుకు మద్దతిచ్చే చట్టసభ సభ్యులను పదవీచ్యుతుల్ని చేస్తానని బెదిరింపులకు దిగారు. ఈ బిల్లు పిచ్చిదని స్పష్టంగా కన్పిస్తుందన్నారు. ఇది రుణపరిమితిని భారీగా 5 ట్రిలియన్ డాలర్లకు పెంచుతుందని పునరుద్ఘాటించారు. ఇప్పుడు ప్రజల గురించి శ్రద్ధ వహించే కొత్త రాజకీయ పార్టీకి సమయం ఆసన్నమైందని పేర్కొన్నారు. ఈసందర్భంగా ఆయన చట్టసభ సభ్యులపైనా పలు విమర్శలు చేశారు. ప్రభుత్వ వ్యయాన్ని తగ్గిస్తామని వారు తొలుత ప్రచారం చేశారన్నారు. ఇప్పుడు రుణభారాన్ని పెంచే బిల్లుపై ఓటు వేస్తే సిగ్గుతో తలదించుకోవాల్సి వస్తోందని విమర్శించారు. ఈ ఖర్చును పెంచే బిల్లు ఆమోదం పొందితే.. మరుసటిరోజే 'ది అమెరికా పార్టీ' ఏర్పడుతుందని హెచ్చరించారు. అమెరికాకు డెమోక్రటిక్– రిపబ్లికన్ యూనియన్ పార్టీకి ప్రత్యామ్నాయం కావాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పారు. అది ప్రజల గొంతుకగా ఉంటుందన్నారు. తాజాగా ట్రంప్ సోషల్ మీడియా పోస్టుకు ఎలాన్ మస్క్ కూడా దూకుడుగానే స్పందించారు. 'ఇప్పుడే ఆ రాయితీలను కత్తిరించండి' అని ట్రంప్‌నకు సవాల్ విసిరారు. ఈమేరకు ఆయన ఎక్స్‌లో పోస్టు కూడా పెట్టారు.

## ఎగిరే రోబోను తెచ్చిన ఇటలీ సైంటిస్టులు



కొత్తపుంతలు తొక్కుతోన్న టెక్నాలజీని అందిపుచ్చుకుంటూ శాస్త్రవేత్తలు వినూత్న ఆవిష్కరణలు చేస్తున్నారు. ఇదే తరహాలో ఇటలీకి చెందిన పరిశోధకులు ప్రపంచంలోనే తొలిసారి ఎగిరే రోబోను అభివృద్ధి చేశారు. రాన్‌కబ్ ఎంకె 3పేరిట ఇటాలియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ మనిషి ఆకృతిలో ఉన్న రోబోను రూపొందించింది. దానికి సంబంధించిన వివరాలన్నింటినీ యూట్యూబ్ వేదికగా పంచుకుంది. మూడు అడుగుల ఎత్తు, 22 కేజీల బరువున్న ఈ హ్యూమనాయిడ్.. జెట్ థ్రస్టర్ల సాయంతో నేలపైనుంచి 20 అంగుళాల మేర ఎగరగలదు. దానికి బేబీఫేస్ అమర్చడంతో ఒక చిన్నారిలా కనిపిస్తోంది.

ఆ ముఖాకృతి, సైజుపై నెటిజన్లు భిన్నాభిప్రాయాలు వ్యక్తంచేస్తున్నారు. ఇది వింతగా కనిపిస్తోందని నెటిజన్లు ట్రోల్ చేయడం ప్రారంభించారు. దాని వెనకనున్న టెక్నాలజీని వదిలేసి, రూపం గురించి మాట్లాడుతున్నారు. ఇటాలియన్ ఇనిస్టి ట్యూట్ ఆఫ్ టెక్నాలజీ పరిశోధకుల మాత్రం.. ఇది తొలి ఎగిరే రోబో. దీనిని ప్రదర్శన కోసం తయారు చేయలేదని, ప్రకృతి విపత్తులు, అత్యవసర పరిస్థితుల్లో వినియోగించు కునేలా తీర్చిదిద్దామని చెబుతున్నార. దానికున్న ఎగిరే లక్షణం కారణంగా.. మనుషులు వెళ్లడానికి వీలులేని అత్యంత క్లిష్టమైన ప్రదేశాల్లోకి అది చేరుకుంటుందన్నారు. శిథిలాల కింద చిక్కుకుపోయిన వారిని గుర్తించేందుకు, అలాగే వాటిని తొలగించడంలోనూ ఉపకరిస్తుందన్నారు. ఇప్పటివరకు జరిపిన పరీక్షల్లో సానుకూల ఫలితాలు ఇచ్చిందని సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## వ్యూహం మార్చుకుంటోన్న యుద్ధం!

### ఒక్క నెలలోనే ఉక్రెయిన్‌పై 5438 రష్యా డ్రోన్లు

రష్యా–ఉక్రెయిన్ మధ్య గడిచిన మూడేళ్లుగా కొనసాగుతున్న యుద్ధం ఇటీవల తన రూపాన్ని మార్చుకుంటున్నట్టు తెలుస్తోంది. అధునాతన, తీవ్ర నష్టాన్ని కలిగించే డ్రోన్లను రంగంలోకి దించుతున్న ఇరు దేశాలు.. యుద్ధక్షేత్రాన్ని ఈ సరికొత్త ఆయుధాలకు ప్రయోగ కేంద్రంగా మార్చుకుంటున్నాయి. ఈ క్రమంలో ఉక్రెయిన్‌పై ఒక్క జూన్‌లోనే రికార్డు స్థాయిలో 5438 డ్రోన్లను రష్యా ప్రయోగించింది. దీంతో మానవరహిత వైమానిక వాహనాల తయారీపై దృష్టిపెట్టిన కీవ్ వీటి ఉత్పత్తిని పెంచేందుకు ప్రయత్నాలు చేస్తోంది. దీర్ఘకాలంగా యుద్ధం కొనసాగుతున్న నేపథ్యంలో వ్యూహాలు మారుస్తున్న ఇరుదేశాలు.. డ్రోన్ సాంకేతికతను మెరుగుపరచు కోవడంతోపాటు యుద్ధభూమిలో వాటి వినియోగంపై దృష్టిపెట్టాయి.

ఈ క్రమంలో రష్యా విస్తృతంగా డ్రోన్లను ఉపయోగిస్తూ ఉక్రెయిన్ నగరాలపై భీకర దాడులకు పాల్పడుతోంది. ఇలా ఒక్క జూన్‌లోనే రికార్డు స్థాయిలో 5438 డ్రోన్లను ప్రయోగించింది. వీటిని జెలెన్‌స్కీ సైన్యం దీటుగా తిప్పికొడుతోంది. ఇందులో భాగంగా మాస్కోకు తూర్పున వెయ్యి కిలోమీటర్ల దూరంలో ఉన్న ఇజెవ్స్క్‌లోని ఓ పారిశ్రామిక కర్మాగారంపై డ్రోన్ దాడి చేసింది. దీర్ఘశ్రేణి ఘటనలో అనేకమంది గాయపడినట్లు సమాచారం.

ఇలా దీర్ఘశ్రేణి డ్రోన్లతో దాడులు చేస్తున్న ఉక్రెయిన్.. రష్యాలో పరిశ్రమలు, నిల్వ కేంద్రాలు, లాజిస్టిక్ హబ్‌ను లక్ష్యంగా చేసుకుంటోంది. డ్రోన్, గగనతల రక్షణ వ్యవస్థల తయారీ ప్లాంటుపై దాడి చేసింది. ఇలాంటి దాడులను ముమ్మరంగా కొనసాగించేందుకు వీలుగా వీటి ఉత్పత్తిని మరింత వేగవంతం చేయనున్నట్టు అధ్యక్షుడు జెలెన్ స్కీ పేర్కొన్నారు. డ్రోన్లు, ఇంటర్సెప్టర్ డ్రోన్లు, దీర్ఘశ్రేణి దాడులు చేసే డ్రోన్లే తొలి ప్రాధాన్యమన్నారు. వీటిపైనే రష్యా ఎక్కువగా పెట్టుబడులు పెడుతోందని.. తాము కూడా దీటుగా ప్రతిస్పందించేందుకు సిద్ధమవుతున్నామని జెలెన్ స్కీ అంటున్నారు.

## బాబోయ్... అబ్దుల్ రౌఫ్!?



- బెదిరిపోతున్న పీవోకేలోని ఆడపిల్లల తల్లిదండ్రులు
- దేశ బహిష్కరణకు ప్రయత్నిస్తోన్న ఇంగ్లాండ్
- శరణార్థిగానూ తీసుకోవడానికి ఇష్టపడని పాక్

యూకేలో ఆడపిల్లల తండ్రులను వణికించిన నేరగాళ్ల ముఠా రోచ్‌డేల్ గ్రూమింగ్ గ్యాంగ్. 1970నుంచి 2013 వరకు ఈ ముఠా 1,400 మంది బాలికలను లైంగికంగా బానిసలుగా మార్చుకొని వేధించింది. ఈ ముఠా నాయకుడు పాకిస్థానీ మూలాలున్న అబ్దుల్ రౌఫ్‌ను ఇప్పుడు పాకిస్థాన్‌కు తిప్పి పంపేందుకు ఇంగ్లాండ్ ప్రయత్నాలను తీవ్రం చేసింది. ఇతడిని 2012లో అరెస్టు చేసి జైలుకు పంపినా.. ఆ తర్వాత తొందరగానే బయటకు వచ్చేశాడు. ఇప్పటికీ రోచ్‌డేల్ స్వేచ్ఛగా తిరుగుతున్నాడు. పాక్ ఆక్రమిత కశ్మీర్లోని చార్హోయ్ ఇతడి స్వగ్రామం. ప్రస్తుతం అక్కడ ఓ కొత్త ఇల్లు నిర్మిస్తున్నాడు. మరోవైపు రౌఫ్‌పై ఉన్న తీవ్రమైన నేరాల దృష్ట్యా అతడిని దేశంనుంచి బహిష్కరించేందుకు యూకే యత్నిస్తోంది. కానీ, అతడు మాత్రం తనకు మరే దేశంలేదని తప్పించుకొనేందుకు యత్నిస్తున్నాడు. ప్రస్తుతం అతడు యూకేలో ఉంటున్న ప్రాంతంలోని ఆడపిల్లల తల్లిదండ్రులు, ఇటు యూకే నుంచి ఊడిపడతాడోనని పాక్ ఆక్రమిత కశ్మీర్లోని చార్హోయ్ గ్రామస్థులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ప్రస్తుతం 55 ఏళ్ల వయస్సున్న రౌఫ్.. 12 ఏళ్ల వయస్సున్న కనీసం 47మంది బాలికలను అత్యాచారం చేసినట్టు ఆరోపణలున్నాయి. వీరందరికి మద్యం, డ్రగ్స్ అలవాటు చేసి.. తన తొమ్మిదిమంది సభ్యుల బృందంతో కలిసి వారిపై దారుణాలకు పాల్పడేవాడు. ఈ నేరాలకు సంబంధించి గతంలో ఆరేళ్ల జైలు శిక్ష పడింది. దీంతో రెండున్నరేళ్లు జైల్లో గడిపాడు. తర్వాత బయటకు వచ్చాడు.

రౌఫ్ పాక్ ఆక్రమిత కశ్మీర్లోని కోటీ జిల్లానుంచి యూకేకు వెళ్లాడు. ఆ తర్వాత పాకిస్థాన్ పౌరసత్వం వదులుకున్నానని.. దీంతో యూకే, అంతర్జాతీయ చట్టాల ప్రకారం తనను వెనక్కి పంపడం సాధ్యం కాదని అతడు వాదిస్తున్నాడు. తనపై ఉన్న నేరారోపణల కారణంగా స్వగ్రామంలో జీవించడం కష్టం అవుతుందంటూ చెబుతున్నాడు. కానీ, కొన్నాళ్ల క్రితం డెయిలీ మెయిల్ పత్రిక అతడిపై సంచలన కథనం ప్రచురించింది. ఇప్పటికీ అతడు స్వగ్రామం చార్హోయ్‌లోని వారి సంబంధాలు కొనసాగిస్తుండటమే కాదు.. భారీ పెట్టుబడులు పెడుతున్నాడని వెల్లడించింది. యూకేనుంచి బహిష్కరించాక అక్కడకు వెళ్లి ఉండేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొంది. ఆ గ్రామంలో రౌఫ్ కుటుంబం ఆర్థికంగా, రాజకీయంగా బలంగా ఉండటంతో అతడికి వచ్చిన ఇబ్బందేమీ లేదని గ్రామస్థులు చెబుతున్నారు. రౌఫ్ నేర చరిత్రను చూసి శరణార్థిగా స్వీకరించడానికి కూడా పాక్ ఆసక్తి చూపడంలేదు. ఏమైనా పనికొచ్చే ట్రావెల్ పత్రాలుంటేనే వెనక్కి తీసుకొంటామని భీష్మించుకొంది. అందుకే పౌరసత్వం రద్దు, బహిష్కరణ విషయంలో అతడికి వ్యతిరేకంగా తీర్పులు వచ్చినా ఇంకా యూకేలోనే ఉండిపోయాడు. అతడి బహిష్కరణ నిర్ణయంపై న్యాయపోరాటం చేసేందుకు 2,85,000 పౌండ్ల బ్రిటన్ ప్రజాధనం అతడికి సాయంగా అందడం గమనార్హం.

## థాయ్ ప్రధానిపై సస్పెన్షన్ వేటు

### కొంపముంచిన ఫోన్ కాల్ లీక్ వ్యవహారం



థాయిలాండ్ యువ ప్రధాని పేటోంగ్టార్న్ పొరుగుదేశం నేతకు చేసిన ఓ ఫోన్ కాల్ లీక్ అవడం ఆమె పదవికి ఎసరు పెట్టింది. ప్రధాని.. కంబోడియా నేతతో దేశానికి సంబంధించిన విషయాలు చర్చించి, మంత్రివర్గ నీతిని ఉల్లంఘించారని అక్కడి కన్జర్వేటివ్ సెనేటర్ల బృందం ఆరోపించింది. దేశంలోని రాజ్యాంగ నిబంధనలను పేటోంగ్టార్న్ ఉల్లంఘించారని పేర్కొంటూ ఇటీవల ఆమెపై కేసు దాఖలు చేసింది. దానిపై విచారణ జరిపిన ఆ దేశ న్యాయస్థానం ప్రధానిపై సస్పెన్షన్ వేటు వేసింది. తుది తీర్పు వెలువడే వరకు ఈ సస్పెన్షన్ కొనసాగుతుందని స్పష్టం చేసింది. ఆ తీర్పు ఆమెకు వ్యతిరేకంగా ఉంటే పేటోంగ్టార్న్ ప్రధాని పదవిని కోల్పోయే ప్రమాదం ఉంది.

**అసలేమయ్యిందంటే?**

థాయిలాండ్‌కు పొరుగున ఉన్న కంబోడియా మాజీ ప్రధాని హున్సేన్ 2023 వరకు అధికారంలో ఉన్నారు. ఆ తర్వాత పదవి నుంచి దిగిపోగా.. ఆయన కుమారుడు హున్ మానెట్ అధికార పగ్గాలు చేపట్టారు. అయితే, పదవిలో లేకపోయినా కంబోడియా రాజకీయాలను ప్రభావితం చేయగల వ్యక్తి హున్సేన్. ఇటీవల ఆయనకు థాయ్ ప్రధాని షినవత్రా ఫోన్ చేశారు. అంకుల్ అంటూ ఆయనను సంబోధించిన ఆమె.. తన దేశంలోని పరిస్థితులను వివరించారు. ఈ సందర్భంగా థాయ్ ఆర్మీ కమాండర్ తనకు వ్యతిరేకంగా ఉన్నాడని పేర్కొన్నారు.

# నేటి నుంచి భారత్-ఇంగ్లాండ్ రెండో టెస్ట్

## బుమ్రా స్థానంలో ఆకాశ్‌దీప్? - టీమిండియాను కలవరపెడుతున్న ఎడ్జ్‌బాస్టన్ సెంటిమెంట్



బర్మింగ్‌హామ్: భారత్, ఇంగ్లాండ్ జట్ల మధ్య జరుగుతున్న ఐదు టెస్ట్‌ల టెండూల్కర్-అండర్సన్ ట్రోఫీలో భాగంగా రెండో టెస్ట్ బర్మింగ్‌హామ్‌లోని ఎడ్జ్‌బాస్టన్ వేదికగా బుధవారం ప్రారంభం కానుంది. స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా స్థానంలో ఆకాశ్‌దీప్‌ను భారత మేనేజ్‌మెంట్ తుది జట్టులోకి తీసుకునే అవకాశం ఉంది. వర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్‌లో భాగంగా బుమ్రాను మూడు టెస్ట్‌ల్లో మాత్రమే ఆడించాలని టీమిండియా మేనేజ్‌మెంట్ నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. దీంతో అతడు రెండో టెస్ట్‌లో ఆడకపోవచ్చని సమాచారం. ఆకాశ్‌దీప్ ఇప్పటి వరకూ టీమిండియా తరఫున 7 టెస్టులు ఆడి 15 వికెట్లు పడగొట్టాడు. చివరిసారిగి గత ఏడాది డిసెంబర్‌లో ఆస్ట్రేలియాపై బాక్సింగ్ డే టెస్ట్‌లో ఆకాశ్‌దీప్ ఆడాడు.

ఎడ్జ్‌బాస్టన్ టెస్ట్‌లో ఇద్దరు ప్రధాన స్పిన్నర్లు ఆడతారని భారత జట్టు సహాయ కోచ్ టెన్ డస్కాటే వెల్లడించాడు. ఇప్పటికే రవీంద్ర జడేజా తుది జట్టులో ఉండగా.. అతడికి కుల్‌దీప్ యాదవ్ తోడయ్యే అవకాశముంది. వాషింగ్టన్ సుందర్ కూడా అందుబాటులో ఉన్నప్పటికీ, బంతిని బాగా తిప్పగల కుల్‌దీప్ వైపే మేనేజ్‌మెంట్ మొగ్గు చూపొచ్చు. ఒక వేళ బుమ్రా ఈ మ్యాచ్‌లో ఆడేట్లయితే.. శార్దూల్ ఠాకూర్ స్థానంలో కుల్‌దీప్‌ను ఆడించే అవకాశముంది.

**టెయిలెండర్ల ముమ్మర ప్రాక్టీస్**

తొలి టెస్ట్‌లో లోయర్ ఆర్డర్ బ్యాటర్ల ఘోర వైఫల్యం భారత్‌ను ముంచేసింది. దీంతో రెండో టెస్ట్‌కు ముందు దిగువ వరుస బ్యాటర్లతో కోచ్ గంభీర్ ముమ్మరంగా ప్రాక్టీస్ చేయించారు. జస్‌ప్రీత్ బుమ్రా, మహ్మద్ సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణ, ఆకాశ్‌దీప్, అర్ష్‌దీప్ సింగ్, కుల్దీప్ యాదవ్‌తో నెట్ సెషన్‌లో ప్రత్యేకంగా చాలా సేపు బ్యాటింగ్ సాధన చేయించాడు. దీనికి సంబంధించిన స్పెషల్ వీడియోను అభిమానులతో పంచుకుంది బీసీసీఐ. ఇందులో భారత బౌలింగ్ దళం మొత్తం బ్యాటింగ్ చేస్తూ కనిపించారు. నేను ఏ స్థానంలో బ్యాటింగ్‌కు దిగుతానో అక్కడ కొన్ని పరుగులు చేయాల్సిన అవసరం ఉంది. మ్యాచ్ పరిస్థితులు, అవతలి వైపు క్రీజులో ఉన్న బ్యాటర్‌ను దృష్టిలో పెట్టుకొని ఆడాలని అనుకుంటున్నా. కనీసం 20 నుంచి 40 పరుగులు చేస్తే జట్టుకు చాలా ప్లస్ అవుతుందని భావిస్తున్నా.. అని ఆకాశ్‌దీప్ చెప్పుకొచ్చాడు. స్కోరు బోర్డుపై సాధ్యమైనంత ఎక్కువ పరుగుల్ని జత చేయాలని కోరుకుంటున్నానని సిరాజ్ తెలిపాడు. బ్యాటింగ్‌లో తన వంతు కృషి చేస్తానని మరో పేసర్ ప్రసిద్ధ్ కృష్ణ అన్నాడు.

**కలవరపెడుతున్న ఎడ్జ్‌బాస్టన్ సెంటిమెంట్**

ఇంగ్లాండ్ లీడ్స్‌లో జరిగిన తొలి టెస్టులో భారత్ గెలిచేందుకు మంచి అవకాశాలు వచ్చినా ఉపయోగించుకోలేకపోయింది. తొలి నాలుగు రోజుల్లో చాలా వరకు ఆధిపత్యం చలాయించినా... ఇంగ్లాండ్ ముందు పెద్ద లక్ష్యాన్నే నిర్దేశించినా.. చివరికి ఓటమే మూటగట్టుకుంది. లీడ్స్ పిచ్ బ్యాటింగ్‌కు అనుకూలించడంతో ప్రధాన బ్యాటర్లు అదరగొట్టారు. కానీ కింది వరుస బ్యాటర్లు, బౌలర్ల వైఫల్యంతో భారత్‌కు ఓటమి తప్పలేదు. అయితే పరిస్థితులు అనుకూలంగా ఉన్నా విజయం సాధించలేకపోయిన టీమ్ ఇండియా.. తనకు ఏమాత్రం అచ్చిరాని, పేసర్లకు సహకరించే ఎడ్జ్‌బాస్టన్ వేదికలో జరగబోయే రెండో టెస్టులో ఏ మాత్రం రాణిస్తుందో అన్న సందేహాలు కలుగుతున్నాయి.. రెండో టెస్టుకు వేదికైన ఎడ్జ్‌బాస్టన్‌లో భారత్ రికార్డు అత్యంత పేలవంగా ఉంది. ఇక్కడ ఎనిమిది టెస్టులు ఆడిన భారత్.. ఒక్కసారీ గెలవలేదు. ఏడు టెస్టులు ఓడి.. ఒక మ్యాచును డ్రా చేసుకుంది. చివరగా 2022లో ఇక్కడ ఆడిన టెస్టులో భారత్ 7 వికెట్ల తేడాతో ఓడింది. ప్రస్తుత జట్టులోని శుబ్‌మన్‌గిల్, రిషబ్ పంత్, రవీంద్ర జడేజా, శార్దూల్ ఠాకూర్, బుమ్రా, సిరాజ్ ఆ మ్యాచ్‌లో ఆడారు. తొలి ఇన్నింగ్స్‌లో పంత్ (146), జడేజా (104)ల శతకాలతో 416 పరుగులు చేసిన భారత్.. ఇంగ్లాండు 284 పరుగులకే ఆలౌట్ చేసి 132 పరుగుల ఆధిక్యం సంపాదించినప్పటికీ అనూహ్యంగా ఓటమి పాలైంది. రెండో ఇన్నింగ్స్‌లో భారత్‌ను 245 పరుగులకే పరిమితం చేసిన ఇంగ్లాండ్ జట్టు.. 378 పరుగుల భారీ లక్ష్యాన్ని 3 వికెట్లు మాత్రమే కోల్పోయి ఛేదించింది. రూట్ (142), బెయిర్ స్టో (114) అజేయ శతకాలతో జట్టును గెలిపించారు. మరి కలిసి రాని వేదికలో, సిరీస్‌లో 0-1తో వెనుకబడ్డ స్థితిలో భారత్.. రెండో టెస్టులో ఎలా రాణిస్తుందో చూడాలి. ఇక్కడి పరిస్థితులు పేసర్లకు అనుకూలం. అయితే బ్యాటింగ్ మరీ కష్టమేమీ కాదు. కాకపోతే లీడ్స్‌లో ఉన్నంత అనుకూల పరిస్థితులు ఉండకపోవచ్చు.

టాప్ ఆర్డర్ మరింత బాధ్యతగా ఆడాలి: గిల్

ఇంగ్లాండ్‌తో రెండో టెస్టు ముంగిట భారత టాప్ ఆర్డర్ బ్యాటర్లకు కెప్టెన్ శుభ్‌మన్ గిల్ ఓ విజ్ఞప్తి చేశాడు. లోయర్ ఆర్డర్ పరుగులు చేయలేక వికెట్లు సమర్పించుకుంటున్నందున స్పెషలిస్ట్ బ్యాటర్లు మరింత బాధ్యత తీసుకుని ఆడాలని కోరాడు. తొలి టెస్టులో రెండు ఇన్నింగ్స్ ల్లో కలిపి భారత టాప్ ఆర్డర్ బ్యాటర్లు ఐదు సెంచరీలు చేశారు. కానీ, లోయర్ ఆర్డర్ ఆటగాళ్లు కనీస పోరాటం చేయకుండా చేతులెత్తేశారు. దీంతో టీమ్ ఇండియా ఊహించిన దానికంటే తక్కువ స్కోరుకే పరిమితమైంది. ఈ నేపథ్యంలోనే టాప్ ఆర్డర్ బ్యాటర్లు మరింత ఎక్కువసేపు క్రీజులో నిలవాలని కోరాడు. బుధవారం నుంచి ఎడ్జ్‌బాస్టన్ మైదానం వేదికగా ఇంగ్లాండ్ రెండో టెస్టు ప్రారంభంకానుంది. ఈ సందర్భంగా గిల్ మీడియాతో మాట్లాడాడు. ఇతర జట్ల మాదిరిగా కొన్నిసార్లు మా లోయర్ ఆర్డర్ ఎక్కువ సహకారం అందించలేకపోతోంది. ఇక్కడ మరో విషయం గమనించాలి. నేను 147 పరుగుల వద్ద బ్యాటింగ్ చేస్తూ వికెట్ సమర్పించుకున్నా. ఇంకాస్త జాగ్రత్తగా ఆడితే నేను రిషబ్ పంత్‌తో భాగస్వామ్యంలో 50 పరుగులు ఎక్కువగా చేయగలిగేవాడిని. మంచి బంతికి ఔటైతే ఫర్వాలేదు. కానీ, ఒకసారి క్రీజులో కుదురుకున్నాక బ్యాటింగ్ ఆర్డర్‌లో అంత లోతు లేకపోతే టాప్ ఆర్డర్ కొంచెం ఎక్కువ బాధ్యత తీసుకుని ఆడాలి. మ్యాచ్‌పై పట్టుబిగించే వరకు క్రీజులో ఉండాలని బ్యాటర్లకు గిల్ సూచించాడు.

**బుమ్రాపై మ్యాచ్‌కు ముందు నిర్ణయం**

రెండో టెస్టులో పేసర్ జస్ప్రీత్ బుమ్రా ఆడతాడా? లేదా అనే దానిపై ఇంకా సస్పెన్స్ కొనసాగుతూనే ఉంది. మ్యాచ్‌కు బుమ్రా అందుబాటులో ఉన్నాడని, అతడి వ ర్క్ లోడ్ మేనేజ్మెంట్ గురించి ఆలోచిస్తున్నామని తెలిపాడు. మ్యాచ్ ప్రారంభానికి ముందు పిచ్‌ను పరిశీలించిన అనంతరం బుమ్రా విషయంలో నిర్ణయం తీసుకుంటామని గిల్ పేర్కొన్నాడు. 20 వికెట్లు పడగొట్టడంతోపాటు భారీగా పరుగులు రాబట్టగలిగే జట్టు కూర్పు కోసం ప్రయత్నిస్తున్నామని తెలిపాడు.

**అదే జట్టుతో ఇంగ్లాండ్**

తొలి టెస్టులో ఆడిన జట్టునే ఎడ్జ్‌బాస్టన్ టెస్ట్‌కూ యథావిధిగా కొనసాగించింది ఇంగ్లండ్. ఓపెనర్లుగా జాక్ క్రాలే, బెన్ డకెట్ బరిలోకి దిగుతారు. ఆ తర్వాత ఓలీ పోప్, జో రూట్ ఆడతారు. హ్యారీ బ్రూక్, బెన్ స్టోక్స్, జేమీ స్మిత్ మిడిలార్డర్ బాధ్యతలు పంచుకుంటారు. క్రిస్ వోక్స్, బ్రైడన్ కార్స్, జోష్ టంగ్ పేస్ బాధ్యతలు తీసుకుంటారు. స్పెషలిస్ట్ స్పిన్నర్‌గా షోయబ్ బషీర్ బరిలోకి దిగుతాడు. అయితే అంతా బాగానే ఉన్నా పేస్ సెన్సేషన్ జోఫ్రా ఆర్చర్‌ను తుది జట్టులోకి తీసుకోకపోవడం చర్చనీయాంశంగా మారింది. కౌంటీల్లో అదరగొట్టిన ఆర్చర్.. ఫామ్, ఫిట్‌నెస్ రెండూ నిరూపించుకున్నాడు. దీంతో అతడ్ని స్క్వాడ్‌లోకి తీసుకున్నారు. కానీ ఈ మ్యాచ్ ప్లేయింగ్ ఎలెవన్‌లో మాత్రం అవకాశం కల్పించలేదు. ఆర్చర్ విషయంలో మరికొంత కాలం వేచి ఉండాలని, పూర్తి ఫిట్‌నెస్ సాధించాకే ఆడించాలనే ఆలోచనల్లో ఇంగ్లండ్ టీమ్ మేనేజ్‌మెంట్ ఉన్నట్లు తెలుస్తోంది.

**పంత్ ప్రమాదకరం: స్టోక్స్**

రెండో టెస్ట్‌కు ముందు టీమ్ ఇండియా వికెట్‌కీపర్ బ్యాటర్ రిషబ్ పంత్ పై ఇంగ్లాండ్ కెప్టెన్‌బెన్ స్టోక్స్ ప్రశంసలు కురిపించాడు. ప్రపంచంలోని మోస్ట్ డేంజరస్ బ్యాటర్లలో పంత్ ఒకడని పేర్కొన్నాడు. రిషభ్ పంత్ నా అపోజిషన్ అయినప్పటికీ అతను క్రికెట్ ఆడుతుంటే ఆస్వాదిస్తాను. అన్ని ఫార్మాట్లలో అతను ఆడే విధానం నాకు చాలా ఇష్టం. పంత్లో ఎంతో టాలెంట్ ఉంది. అతడికి స్వేచ్ఛనిస్తే ఎలా చెలరేగుతాడో గత వారం చూశాం. ఒకే మ్యాచ్లో రెండు శతకాలు చేశాడు. పంత్ చాలా ప్రమాదకరమైన ఆటగాడు అని స్టోక్స్ ప్రశంసించాడు.

# డీపీఎల్ వేలంలో పంత్

న్యూఢిల్లీ: గతేడాది జరిగిన ఐపీఎల్ మెగా వేలంలో రిషబ్ పంత్‌ని లక్నో సూపర్ జెయింట్స్ భారీ ధరకు దక్కించుకున్న సంగతి తెలిసిందే. ఈ వికెట్‌కీపర్ బ్యాటర్‌ని రూ.27 కోట్లు వెచ్చించి సొంతం చేసుకుంది. టోర్నీ చరిత్రలోనే ఇదే అత్యధికం. తాజాగా రిషబ్ పంత్ మరో టీ20 లీగ్ వేలంలోకి వచ్చాడు. ఢిల్లీ ప్రీమియర్ లీగ్ (డీపీఎల్) రెండో ఎడిషన్ కోసం జులై 6,7 తేదీల్లో వేలం నిర్వహించనున్నారు. డీపీఎల్ ఆక్షన్లో రిషబ్ పంత్ తన పేరును నమోదు చేసుకున్నాడు. ఈ సారి డీపీఎల్‌లో న్యూ ఔటర్ ఢిల్లీ, న్యూ ఢిల్లీ పేరిట రెండు కొత్త ఫ్రాంచైజీలు చేరాయి. దీంతో ఫ్రాంఛైజీల సంఖ్య ఎనిమిదికి చేరింది.

2024లో జరిగిన డీపీఎల్ తొలి ఎడిషన్ ద్వారా దిగ్వేశ్ రాఠీ, ప్రియాంశ్ ఆర్య వంటి ప్రతిభావంతులు వెలుగులోకి వచ్చారు. అనంతరం ఐపీఎల్ ఫ్రాంచైజీల దృష్టిని ఆకర్షించారు. ఐపీఎల్ 2025 సీజన్లో అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకున్నారు. ఈ సారి దిగ్వేశ్, ప్రియాంశ్‌తోపాటు ఐపీఎల్ స్టార్లు ఇషాంత్ శర్మ, ఆయుష్ బదోని, హర్షిత్ రాణా, హిమ్మత్ సింగ్, సుయాశ్ శర్మ, మయాంక్ యాదవ్, అనూజ్ రావత్ కూడా డీపీఎల్ వేలం బరిలో నిలిచారు.

**సెహ్వాగ్ తనయులు కూడా!**

మాజీ క్రికెటర్ వీరేంద్ర సెహ్వాగ్ ఇద్దరు కుమారులు ఆర్యవీర్ సెహ్వాగ్, వేదాంత్ సెహ్వాగ్ కూడా డీపీఎల్ వేలంలో పాల్గొననున్నట్లు తెలుస్తోంది. వీరిద్దరూ వేలంలో 'బి' కేటగిరీలో ఉన్నట్లు సమాచారం. స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లి అన్న కుమారుడు ఆర్యవీర్ కోహ్లి కూడా ఢిల్లీ ప్రీమియర్ లీగ్ వేలంలో ఉంటాడని సమాచారం. విరాట్ చిన్ననాటి కోచ్ రాజ్‌కుమార్ శర్మ దగ్గర ఆర్యవీర్ కోహ్లి మెళకువలు నేర్చుకుంటున్నాడు.

# మహిళల టీ 20 క్రికెట్‌లో అగ్రస్థానానికి చేరువలో స్మృతి




దుబాయ్: మహిళల టీ 20 క్రికెట్ బ్యాటర్లలతో అగ్రస్థానానికి టీమిండియా స్టార్ ప్లేయర్ స్మృతి మంధాన అత్యంత చేరువలోకి వచ్చింది. టీమ్ ఇండియా మహిళల క్రికెట్ జట్టు వైస్ కెప్టెన్ స్మృతి మంధాన ఇటీవల ఇంగ్లాండ్‌తో జరిగిన తొలి టీ20లో శతకం (112) బాదింది. దీంతో టీ20 కెరీర్లో అత్యుత్తమ రేటింగ్ పాయింట్ల (771)ను సాధించి అగ్రస్థానానికి చేరువైంది. మందాన ఒక స్థానం మెరుగై మూడో ప్లేస్లో నిలవగా.. ఆస్ట్రేలియా బ్యాటర్ బెత్ మూనీ (794), విండీస్ క్రికెటర్ హేలీ మాథ్యూస్ (774) తొలి రెండు స్థానాల్లో కొనసాగుతున్నారు. షెఫాలీ వర్మ ఒక స్థానం మెరుగై 13వ స్థానంలో నిలవగా.. కెప్టెన్ హర్మన్ ప్రీత్ కౌర్ 12వ స్థానంలో కొనసాగుతోంది. బౌలింగ్ ర్యాంకింగ్స్ విషయానికొస్తే దీప్తి శర్మ, రేణుకా సింగ్ ఒక్కో స్థానం దిగజారి వరుసగా మూడు, ఆరు స్థానాల్లో నిలిచారు. రాధా యాదవ్ 16వ స్థానంలో కొనసాగుతోంది.

ఇంగ్లాండ్‌తో మిగిలిన నాలుగు టీ20ల్లో రాణిస్తే మంధాన అగ్రస్థానానికి దూసుకెళ్లడం ఖాయం. ఇప్పటికే స్మృతి వన్డేల్లో నంబర్ వన్ బ్యాటర్‌గా ఉన్న సంగతి తెలిసిందే. ఇక, నాటింగ్హామ్‌లో ఇంగ్లాండ్‌తో జరిగిన తొలి టీ20లో స్మృతి మంధాన శతకంతో చెలరేగింది. దీంతో భారత్ 210 పరుగుల భారీ స్కోరు చేయగా.. ఇంగ్లాండ్ 113 పరుగులకే కుప్పకూలింది. ఈ సెంచరీతో మూడు ఫార్మాట్లలో శతకాలు చేసిన తొలి భారత మహిళా బ్యాటర్గా మంధాన రికార్డు సృష్టించింది.

# నా పాత్రే.. ఫన్ క్రియేట్ చేస్తుంది



నితిన్ ప్రధానపాత్రలో శ్రీరామ్ వేణు దర్శకత్వంలో తెరకెక్కిన 'తమ్ముడు' జులై 4న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇందులో సప్తమి గౌడ కీలకపాత్రలో కనిపించనున్నారు. సినిమా ప్రచారంలో పాల్గొన్న సప్తమి ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. 'కాంతార' తర్వాత దర్శకుడు శ్రీరామ్ వేణు నుంచి "తమ్ముడు" కోసం కాల్ వచ్చిందని, హైదరాబాద్‌లో లుక్ టెస్ట్ ఓకే అయ్యాక.. హార్స్ రైడింగ్ నేర్చుకోమన్నారన్నారు. 'కొండలు, గుట్టల్లో హార్స్‌రైడింగ్ చేయాల్సి వచ్చింది. రోజూ మూడు, నాలుగు గంటలు హార్స్ రైడింగ్ చేయడంతో ఇబ్బందిపడ్డాను. కానీ ఆ సన్నివేశాలన్నీ బాగా వచ్చాయనే సంతృప్తి ఎంతో ఆనందాన్నిచ్చింది' అని పేర్కొన్నారు. 'అంబరగొడుగు అనే ఊళ్లోని రత్న అనే అమ్మాయి పాత్రనాది. తను పవన్ కల్యాణ్ ఫ్యాన్. నా క్యారెక్టర్‌కు భిన్నమైన లవ్ స్టోరీ కూడా ఉంది. 'కాంతార' లుక్‌వున్నా.. క్యారెక్టర్ మాత్రం డిఫరెంట్‌గా ఉంటుంది అన్నారు. "తమ్ముడు" సీరియస్ సబ్జెక్ట్ అని.. ఇందులో తన పాత్ర ద్వారానే ఫన్ క్రియేట్ అవుతుందన్నారు. 'లయ. నితిన్ అంబరగొడుగు వచ్చినపుడు వారి జర్నీలో రత్న ఎలా భాగమైంది అనేది ఆసక్తికరం' అంటోంది సప్తమి గౌడ. "తమ్ముడు" సినిమా నటిగా నాకు మంచి పేరు తెస్తుందని ఆశిస్తున్నా. ఈ చిత్రంలో నాది నిడివి ఎక్కువ ఉన్న పాత్ర కాదు. కానీ ప్రభావవంతమైన పాత్ర. దాన్ని రాసేటప్పుడు బాగా ఎంజాయ్ చేసినట్టు డైరెక్టర్ చెప్పారు. ఈ సినిమాకు ఫస్ట్ సెలెక్ట్ అయిన ఆర్టిస్ట్ నేనే -అన్నారు సప్తమి.



# వాసుకికి పవన్ సాయం

ఒకప్పుడు తెలుగులో వైవిధ్యమైన పాత్రలతో అలరించిన హాస్యనటి వాసుకి ప్రస్తుతం ఆర్థిక కష్టాలు ఎదుర్కొంటున్నారు. 'పాకీజా'గా తెలుగు ప్రేక్షకులకు నవ్వులు పంచిననటి వాసు పరిస్థితి తెలుసుకున్న ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ స్పందించారు. మంగళగిరిలోని జనసేన కేంద్ర కార్యాలయానికి పిలిపించి రూ.2లక్షలు తక్షణ ఆర్థిక సాయం అందించారు. తన దుస్థితి తెలిసి ఆర్థికసాయం చేసిన పవన్‌కల్యాణ్‌కు ఆమె కృతజ్ఞత చెబుతూ, భావోద్వేగానికి గురయ్యారు. పూట గడవని దీనస్థితిలోతనకు పెన్షన్ మంజూరయ్యేలా చూడాలని సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్‌ను కోరుతూకొద్దిరోజుల క్రితం వాసుకి వీడియో విడుదల చేశారు. "నేను హాస్య నటి పాకీజా. ఏపీ సీఎం, డిప్యూటీ సీఎంలకు నమస్కారాలు. నేను కష్టాల్లో ఉన్నా.

మూడేళ్లగా షూటింగులు లేక ఇబ్బంది పడుతున్నా. ఇండస్ట్రీలో అవకాశాలు లేకపోవడంతో సొంత ఊరు కారైకుడికి వచ్చేశా. ఏదైనా సాయం చేస్తారేమోనని మిమ్ములను కలవాలని ప్రయత్నించి విఫలయ్యా' అంటూ ఆమె వీడియోలో పేర్కొన్నారు. "తమిళనాడులో నాకు ఆధార్ ఉంది. దీని ఆధారంగా ఏపీలో నెల నెలా పెన్షన్ వచ్చేట్లు ఏదైనా సాయం చేయండి. మీ కాళ్లు పట్టుకుని వేడుకుంటాను. భర్త, పిల్లలు ఎవరూ లేరు. అనాథగా ఉంటున్నా' అంటూ ఆమె వేడుకున్నారు. తమ్ముడు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్‌కు నా స్థితి గురించి చెప్పగానే రూ.2లక్షలు ఆర్థిక సాయం చేశారు. ఆయనది గొప్ప మనసు. చాలా సంతోషంగా ఉంది" అని వాసుకి పేర్కొన్నారు.

# 'విశ్వంభర' ప్రపంచానికి తీసుకెళ్తా..

చిరంజీవి కథానాయకుడిగా మల్లిడి వశిష్ఠ దర్శకత్వంలో రూపొందుతున్న సోషియో ఫాంటసీ 'విశ్వంభర.. జనవరిలోనే విడుదల కావాల్సివున్నా వివిధ కారణాలతో వాయిదా పడింది. అనిల్ రావిపూడి ప్రాజెక్టులోకి చిరంజీవి వెళ్లిపోవడంతో.. 'విశ్వంభర' ఎక్కడ ఆగిపోనున్న ఆత్రుత ఫ్యాన్స్‌లో కనిపించింది. తాజాగా దీనిపై దర్శకుడు వశిష్ఠ స్పష్టతనిచ్చారు. ఒక్క పాట వినా షూటింగ్ పూర్తయినట్టు ఆంగ్ల మీడియాతో మాట్లాడారు. తామంతా వీఎఫ్‌ఎక్స్ పనుల్లో బిజీగా ఉన్నామని, సినిమాలో 4676 వీఎఫ్‌ఎక్స్ షాట్స్ ఉన్నాయన్నారు. "ప్రేక్షకులకు అద్భుతమైన అనుభూతిని అందించేందుకు ప్రయత్నిస్తున్నాం. వీఎఫ్‌ఎక్స్ ద్వారా సృష్టించే అంశాలతో ప్రేక్షకుడు 'విశ్వంభర ప్రపంచంలో విహరిస్తాడు. ప్రపంచంలోనే టాప్ వీఎఫ్‌ఎక్స్ కంపెనీలు దీని కోసం పనిచేస్తున్నాయి" అని అన్నారు. "సీజీ సన్నివేశాలను మెరుగు పరిస్తే, వీఎఫ్‌ఎక్స్ సాయంతో సరికొత్త ప్రపంచాన్ని వెండితెరపై ఆవిష్కరించడం సాధ్యమవుతుంది. దీంతో అనుకున్నదానికంటే ఎక్కువ సమయం పడుతోంది. ఈ విషయంలో ఎక్కడా రాజీపడకూడదని మేము భావిస్తున్నాం. వీఎఫ్‌ఎక్స్ జోడించడం ద్వారా ప్రేక్షకుడికి బలంగా కథ చెప్పడం సాధ్యమవుతుంది. మా హీరో ఇప్పటికే చేసిన వీఎఫ్‌ఎక్స్ షాట్స్ చూసి థ్రిల్ అయ్యారు" అని వశిష్ఠ చెప్పుకొచ్చారు. యూవీ క్రియేషన్స్ బ్యానర్‌పై రూపొందుతున్న చిత్రంలో త్రిష కథానాయిక. ఆషికా రంగనాథన్, సురభి, ఇషా చావ్లా తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు.



# జైదీప్‌ను ఎదుర్కోనున్న మనోజ్



టాప్ వెబ్ సిరీస్సుల్లో 'ఫ్యామిలీ మ్యాన్'ది ప్రత్యేకమైన స్థానం. ఫ్రాంచైజ్‌లో భాగంగా ఫ్యామిలీ మ్యాన్ 3 ఆడియన్స్‌లో అదే ఆసక్తి కనిపిస్తోంది. రాజ్ అండ్ డీకే దర్శకత్వంలో రూపొం దిన ఈ సిరీస్ త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇటీవల అమెజాన్ ప్రైమ్ వీడియో కూడా ఈ విషయాన్ని తెలియజేస్తూ 'సీజన్'ను త్వరలోనే స్ట్రీమింగుకు తీసుకురానున్నట్టు తెలిపింది. థ్రెట్ అనాలసిస్ అండ్ సర్వైవలెన్స్ సెల్ (టాస్క్) సీనియర్ ఆఫీసర్ శ్రీకాంత్ తివారీగా మరోసారి అలరించడానికి మనోజ్ బాజ్‌పాయ్ రెడీ అయ్యాడు. "సీజన్3' మీ ఊహలకు ఏమాత్రం తగ్గదు. మొదటి రెండు సీజన్లలో ఉన్న సమగ్రత, ఉద్వేగం ఇందులోనూ కొనసాగుతాయి. సిరీస్ చూసిన తర్వాత ఆ విషయాన్ని మీరే చెబుతారు" అని పేర్కొన్నారు బాజ్‌పాయ్. 'ప్రతి సీజన్‌కు సిరీస్‌పై అంచనాలు పెరిగిపోతున్నాయి. కథను మరింత ఆసక్తికరంగా, భారీస్థాయిలో తీర్చిదిద్దడం మాకో సవాల్‌గా మారింది. అయినా కూడా ప్రేక్షకులను అలరించడమే మా అంతిమ లక్ష్యం. సీజన్ కోసం వేచిచూస్తున్న ప్రేక్షకుల సహనానికి కృతజ్ఞతలు చెబుతున్నాం. ఇందులో శ్రీకాంత్, అతడి టీమ్ ఎదుర్కొనే ప్రపంచం, వ్యక్తులు మరింత ప్రమాదకరంగా ఉంటారు. అదే సమయంలో శ్రీకాంత్ ఫ్యామిలీ డ్రామా కూడా సరికొత్తగా ఉంటుంది. కొత్తవాళ్లనుంచి అతడి కుటుంబానికి సవాళ్లు ఎదురవుతాయి" అని ఈ సిరీస్ దర్శకులు రాజ్ అండ్ డీకే అన్నారు.

## సీజన్3 విలన్స్?

'పాతాళ్‌లోక్' సిరీస్‌లో దేశవ్యాప్తంగా మంచి గుర్తింపు తెచ్చుకున్న నటుడు జైదీప్.. 'ది ఫ్యామిలీమ్యాన్ 3'లో ప్రతినాయకుడిగా కనిపించనున్నాడు. మరోవైపు నిమ్రత్ కౌర్ అటు వెండితెరపైనా, ఇటు ఓటీటీలోనూ కీలక పాత్రలు పోషిస్తూ అలరిస్తున్నారు. మరి జైదీప్‌తో మనోజ్ ఎలా పోరాటం చేస్తారన్నది ఇప్పుడు ఆసక్తికరం. ఫస్ట్ సీజన్ ముంబయి, ఢిల్లీ నేపథ్యంలో సాగగా, సీజన్–2ను చెన్నై, శ్రీలంక ఇతివృత్తంగా తీశారు. 'సీజన్–3' పూర్తిగా చైనా సరిహద్దుల్లో పొంచివున్న శత్రుమూకలతో జరిగే పోరాటాన్ని చూపించనున్నారు.

## ముద్దుకు నో చెప్పానని

# స్క్రిప్ట్‌నే మార్చేశారు..

ఇటీవలే ఆడియన్స్ ముందుకొచ్చిన 'పంచాయత్ సీజన్ 4' -విపరీతమైన నవ్వులు పంచింది. ఇందులో రింకి పాత్రతూ ఆకట్టుకుంటున్నారు నటి శాన్వికా. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆమె ఈ సిరీస్‌కు సంబంధించిన ఆసక్తికర విషయాన్ని పంచుకున్నారు. తాను ముద్దు సన్నివేశానికి నో చెప్పడంతో ఆ నిర్ణయాన్ని గౌరవించిన మేకర్స్ స్క్రిప్ట్‌లో మార్పులు చేశారని వెల్లడించారు. ఎలాంటి సినీ నేపథ్యం లేకుండా ఇండస్ట్రీకి వచ్చి గుర్తింపు తెచ్చుకున్నట్టు శాన్విక తెలిపారు. పంచాయత్ 4 గురించి మాట్లాడుతూ.. "ముందు నాకు కథ గురించి చెప్పినప్పుడు అందులో ఈ సన్నివేశాలు లేవు. తర్వాత కథలో మార్పులు చేశారు. నాకు ఆ విషయాన్ని చెప్పడంతో రెండు రోజుల సమయం అడిగాను. ఈ సిరీస్ అన్నివర్గాల ప్రేక్షకులు చూస్తారు. ఎక్కువమంది కుటుంబంతో కలిసి వీక్షిస్తారు. అందుకే ఇలాంటి వాటికి నేను అంగీకరించకూడదని నిర్ణయించుకున్నా. ఇదే విషయం దర్శకుడికి చెబితే ఎలా స్పందిస్తారోనని ఆందోళనకు గురయ్యాను. కానీ టీమ్ నన్ను అర్థం చేసుకుంది. ఆ సన్నివేశాన్ని తొలగించి మరో దాన్ని చిత్రీకరించారు. ఇంత గొప్ప టీమ్‌తో వర్క్ చేసినందుకు ఆనందంగా ఉంది" అని చెప్పారు.

# రామాయణ.. గ్లింప్స్‌కి రెడీ

నితేశ్ తివారీ దర్శకత్వంలో బాలీవుడ్ అగ్ర నిర్మాతలతో కలిసి అల్లు అరవింద్ ప్రతిష్ఠాత్మకంగా రామాయణాన్ని తెరకెక్కిస్తున్న సంగతి తెలిసిందే. 'రామాయణ' సినిమా షూటింగ్ పూర్తయినట్టు వీడియోలు నెట్టింట షేర్ అవుతున్నాయి. అలాగే దీని గ్లింప్స్ ఈవెంట్‌కు సంబంధించిన అప్డేట్‌ను కూడా అభిమానులు పంచుకుంటున్నారు. ఈ భారీ ప్రాజెక్టు అధికారికంగా ప్రకటించిన నాటినుంచి దీనికి సంబంధించి ఏ అప్డేట్ వచ్చినా అది క్షణాల్లో వైరల్ అవుతోంది. తాజాగా ఈ సినిమాకు సంబంధించిన ఓ భారీ ఈవెంట్‌ను జులై 3న ఏర్పాటు చేసినట్టు వార్తలు వస్తున్నాయి. అందులో టైటిల్ గ్లింప్సును విడుదల చేయ నున్నట్లు తెలుస్తోంది ఈ ఈవెంట్‌కు టీమ్ మొత్తం హాజరు కానున్నారు. బెంగళూరులో



జరగనున్న కార్యక్రమం కోసం తారలంతా అక్కడికి బయల్దేరుతున్న వీడియోలు ఎక్స్‌లో వైరల్‌గా మారాయి. మరోవైపు రెండు భాగాలుగా రానున్న ఈ సినిమా మొదటి పార్ట్ షూటింగ్ కంప్లీట్ అయినట్లు తెలుస్తోంది. ఈమేరకు చిత్రబృందం సంబరాలు చేసుకుంటోన్న వీడియోలు ఎక్స్‌లో కనిపిస్తు న్నాయి. వాటిలో టీమ్ అందరికీ రణ్‌బీర్ కపూర్, నితేశ్ తివారీలు ధన్యవాదాలు చెబుతూ కనిపిస్తున్నారు. 2026 దీపావళికి మొదటి భాగం, 2027 దీపావళికి రెండో భాగం ప్రేక్షకుల ముందుకురానున్నాయి. రాముడి పాత్రలో రణ్ బీర్ కపూర్, సీతగా సాయి పల్లవి, రావణుడిగా యశ్, హనుమంతుడి పాత్రలో సన్నీదేవోల్ కనిపిస్తారు.